

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల
తెలంగాణ ప్రజల చప్పుడు
తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 291 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, జనవరి,25, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




### భారత గణతంత్ర దినోత్సవ వేడుకకు

## అతిపెద్ద ముస్లిం దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో...

**న్యూఢిల్లీ,,జనవరి,24:** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రపంచంలోనే అత్యధిక ముస్లిం జనాభా కలిగిన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో భారత్‌కు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. భారత్ ప్రతిపాదన కారణంగానే సుబియాంటో పాకిస్థాన్ పర్యటనను రద్దు చేసుకున్నారు. తొలిసారిగా ఇండోనేషియాఆర్మీకి చెందిన బృందం కూడా ఈ వేడుకలో కవాతు చేయనుంది. గణతంత్ర దినోత్సవానికి ఇప్పటి వరకుముగ్గురు రాష్ట్రపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇంధన భద్రత, ఆరోగ్య భద్రత, రక్షణ రంగంతో సహా పలు అంశాలపై ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నందున ఆయన భారత పర్యటన కూడా ప్రత్యేకంగా మారనున్నారు. భారతదేశం – ఇండోనేషియా మధ్య వ్యూహాత్మక సంబంధాలు ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా బలపడ్డాయి. జీ20, ఇండియా–ఆస్ట్రేలియా–ఇండోనేషియా గ్రూప్ ద్వారా రెండు దేశాల మధ్య సహకారం కూడా పెరిగింది. రాష్ట్రపతి హోదాలో ప్రబోవో సుబియాంటో భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఇంతకుముందు.. 2011లో సుసిలో బాంబాంగ్ యుధోయినా, 2018లో జోకో విడోడో కూడా రిపబ్లిక్ డేకి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. సుబియాంటో భారతదేశ పర్యటన చాలా ముఖ్యమైనది.ఆహార భద్రత,ఇంధన భద్రత,ఆరోగ్య భద్రత, రక్షణ సహకారానికి సంబంధించి రెండు దేశాల మధ్య అనేక ఒప్పందాలు ఉండవచ్చు. రిపబ్లిక్ డే వేడుకలకు హాజరయ్యే ముందు సుబ్యాంతో, ప్రధాని మోడీ శనివారం నాడు భేటీ కానున్నారు.



### దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై..

# తెలంగాణ మరో... కొత్త రికార్డు

### - ఒకే రోజు మూడు కంపెనీల ద్వారా రాష్ట్రానికి

## రూ.56,300 కోట్ల పెట్టుబడులు

### - కంపెనీల ఏర్పాటుతో దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు



**హైదరాబాద్, జనవరి,24, తెలంగాణ పత్రిక :**

**గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజు భారీ పెట్టుబడులను సమీకరించింది. ముఖ్యంగా 3 కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబం ధించి ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 10,800 ఉద్యోగావకాశా లు లభించనున్నాయి. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ 'సన్ పెట్రో కెమికల్స్' రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది.**

నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్లపంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే.సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీపెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్కఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్‌కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలోయువతకు పెద్దఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల,ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతా యని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణలో మరో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ అందుబాటు లోకి రానుంది. రూ.10 వేలకోట్లతో దీనిని నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ దావోస్‌లో రాష్ట్రప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కంపెనీ400మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

### 26న నాలుగు కొత్త

# పథకాల ప్రారంభం

## రేవంత్ రెడ్డి హై లెవల్ మీటింగ్..!



**హైదరాబాద్, జనవరి,24,తెలంగాణ పత్రిక :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనుంది.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు జిల్లాల్లో పర్యటించి రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల ప్రయోజనాలను లబ్ధిదారులకు స్వయంగా అందజేయనున్నారు. సింగపూర్, దావోస్ లలో తొమ్మిది రోజుల అంతర్జాతీయ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు.దీంతో ప్రారంభానికి సంబంధించిన షెడ్యూల్ ఖరారు చేయడానికి మంత్రులతో రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈపథకాలను స్వయంగా ప్రారంభించేందుకు ఆయన హైదరాబాద్ సమీపంలోని గ్రామం లేదాతన స్వస్థలమైన మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్లే అవకాశం ఉంది. ప్రజల మద్దతును పెంచే ప్రయత్నంలో, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, క్యాడర్ కు అన్ని జిల్లాల్లో ఉత్సాహ భరితమైన, వేడుకల వాతావరణం ఉండేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు మద్దతు తెలిపేందుకు పార్టీ కార్యకర్తలు ర్యాలీలు, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆయా జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు స్థానికం గానే కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తారు. రైతు భరోసా కింద, వ్యవసాయ భూములను కలిగి ఉన్న రైతులకు ఏటా ఎకరాకు రూ. 12,000 అందజేస్తారు.
ఖరీఫ్, రబీ సీజన్లలో రెండు విడతలుగా రూ. 6,000 పంపిణీ చేస్తారు. బీఆర్ఎస్ పాలనలో ఎకరానికి రూ. 10,000 అందించిన మునుపటి రైతు బంధు పథకం కంటే ఇది రూ. 2,000 పెరుగు దలనుసూచిస్తుంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద మొదటి సారిగా,
భూమి లేని వ్యవసాయ కూలీలు రాష్ట్ర సంక్షేమ వలయంలో చేర్చ బడతారు. ప్రతి సంవత్సరం రూ. 12,000 అందుకుంటారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారులు తమసొంత ప్లాట్లలోగృహాలు నిర్మించుకునేందుకు రూ. 5లక్షల ఆర్థిక సహాయం అందజేస్తారు.

# కేజ్రీవాల్‌ను చంపేందుకు కుట్ర..



## కేంద్రం,పోలీసులపై ఆప్ తీవ్ర ఆరోపణలు

**న్యూఢిల్లీ,,జనవరి,24: ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేజ్రీవాల్‌పై జరిగిన దాడులపై ఆమ్ ఆద్మీ పార్టీ ఫిర్యాదు చేసింది. తమ నాయకుడికి భద్రతను పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. ప్రస్తుతం కేజ్రీవాల్‌కు పంజాబ్ పోలీసుల భద్రత కల్పిస్తున్నారు. అయితే ఢిల్లీ పోలీసులు, భారత ఎన్నికల సంఘం జోక్యంతో పంజాబ్ పోలీసులు భద్రతను ఉపసంహరిం చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆప్ తీవ్ర ఆరోపణలు చేసింది. అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఢిల్లీ పోలీసులు.. దాడులు, బెదిరింపులకు పాల్పడుతున్నా కళ్లు మూసుకున్నారని ఆరోపించారు. కేజ్రీవాల్‌కు భద్రత కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి పార్టీ లేఖ రాసిందని అతిషి తెలిపారు.** అయినా అమిత్ షా ఆధీనంలో ఉన్న ఢిల్లీ పోలీసులపై తమకు నమ్మకం లేదని అతిషి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేజ్రీవాల్ ర్యాలీలను బీజేపీ కార్యకర్తలు అడ్డుకుంటున్నారు. ఇలా పలుమార్లు చోటుచేసుకు న్నాయి. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్‌కు భద్రత పెంచాలని ఈసీకి ఆప్ లేఖలు రాసింది. ఇంతలోనే పంజాబ్ పోలీసులు.. కేజ్రీవాల్‌కు భద్రత కల్పించారు. అయితే ఈసీ ఆదేశాలతో భద్రతను ఉపసంహరించుకున్నట్లు పంజాబ్ డీజీపీ తెలిపారు.

### దావోస్ పెట్టుబడులపై

# చర్చకు సిద్ధమా..?

## బీఆర్ఎస్‌కు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్


**హైదరాబాద్, జనవరి,24,తెలంగాణ పత్రిక :** పెట్టుబడులు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని దావోస్ వేదికగా మరోసారి రుజువైందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వచ్చిన పెట్టుబడులు.. ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన పెట్టుబడులపై చర్చకు బీఆర్ఎస్ సిద్ధమా? అని సవాల్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంచుకున్నా " తెలంగాణ రైజింగ్ 2025 విజన్" రాష్ట్రానికి గేమ్ చేంజర్‌గా మారిందన్నారు.



### మహారాష్ట్రలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో

# భారీ పేలుడు..

## – ఎనిమిది మంది దుర్మరణం



**ముంబయి,,జనవరి,24: మహారాష్ట్ర నాగ్ పూర్ లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం జరిగింది. భండారా జిల్లాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో శుక్రవారం భారీ పేలుడు జరగడంతో.. ఎనిమిది మంది చనిపోయారు ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ధ్రువీకరించారు. జిల్లా యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టాయి. కూలిన పైకప్పు శిథిలాల కింద పలువురు చిక్కుకుని ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. వారి కోసం గాలింపు చేపట్టారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.** మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు."భండారాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో భారీ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పిస్తూ మౌనం పాటిద్దాం" అని నాగ్ పూర్ లో జరిగిన కార్యక్రమంలో నితిన్ గడ్కరీ చెప్పుకొచ్చారు.

## బాలికలు ధైర్యంతో ముందడుగు వేయాలి...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24:బాలికలు ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చర్చించుకొని ధైర్యంతో ముందడుగు వేయాలని జిల్లా జడ్జి కుంచాల సునీత సూచించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాలికలకు అవగాహన లేక నెలసరి విషయంలో చర్చించుకోవడానికి సిగ్గు పడుతుంటారని, అలాంటి వారి కోసం ప్యాడ్స్, ప్యాడ్స్ వెండింగ్ మిషన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. గుండారం, అర్సపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్యాడ్స్? వెండింగ్ మిషన్లను అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జడ్జి పద్మావతి, జిల్లా అదనపు పోలీస్ అధికారి (అడ్మిన్ ) బసవ రెడ్డి, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, బీసీటీయూ అధ్యక్షుడు వినోద్ పాల్గొన్నారు.

## ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24:ఆర్టీసీ బస్సు ప్రయాణికులను డ్రైవర్లు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. గురవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంవీఐ పండరి, డిపో మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి... నిరుపేదల సంక్షేమనిధి



**- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 24 (తెలంగాణ పత్రిక):ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు సంక్షేమ నిధి అని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జీ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు అనారోగ్యంతో బాధపడుతున్న సిద్దిపేట పట్టణం 29 వ వార్డుకు చెందిన పురుషోత్తంకు వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.60వేల చెక్కును సిద్దిపేట కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పూజల గోపికృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని.. తమ దృష్టికి వచ్చిన ప్రతి సీఎంఆర్ఎఫ్ చెక్కుగాని, ఎల్ఓసీ గాని తక్షణమే జిల్లా ఇంచార్జీ మంత్రి కొండా సురేఖ సహాయంతో సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జీ పూజల హరి కృష్ణ చొరవతో అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందపాడు, బస్సాపూర్ మాజీ సర్పంచ్ సదశివా రెడ్డి, ఎన్ఎస్యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ ఎర్రబోలు రాజిరెడ్డి, బుగ్గ రాజేశ్వర దేవాలయ చైర్మన్ కరుణాకర్, కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లా జనార్ధన్ రెడ్డి, గోపులాపూర్ గ్రామ అధ్యక్షుడు దేవయ్య, సాయి ప్రతాప్ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద వనజ, పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రతినిధి ఉప్పెరెట్ల సంతోషి, నారాయణ రావు పేట కాంగ్రెస్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనికరం లేని ప్రభుత్వ సిబ్బంది...

- అయ్యా ఎమ్మెల్యే గారు మా వంక చూడరు ?
- అడవి బిడ్డలని కరుణించని ఇందిరమ్మ ఇల్లు !
- ఏళ్ల తరబడి ఎదురుచూసిన ఫలించని నిరీక్షణ ?
- ప్రభుత్వాలు మారిన మా బతుకులు మారలే ! అడవి బిడ్డలు
- గుట్ట గూడెం గ్రామపంచాయతీలో వింత సర్వేలు
- భూమి పట్టాలు లేవని చిన్న చూపు చూస్తున్న అధికారి యంత్రం
- పంపు బిల్లు ఇంటి పనులు ఉన్న దయలేని ప్రజాప్రతినిధులు
- అయ్యా కలెక్టర్ గారు మా ఊరిని దత్తత తీసుకోండి.




అశ్వారావుపేట జనవరి 24 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి జరుగుతుందని కోట్ల రూపాయలను వినియోగించి ప్రతి గ్రామాలలోని ఎలాంటి ఇబ్బందులు లేకుండా గిరిపుత్రులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని చెపుతున్న మాటలకు నియోజకవర్గం పలు గ్రామాలలో కంటితో చూస్తేనే అర్ధమవుతుంది కోట్ల రూపాయల అభివృద్ధి పనులు కేవలం వారి కాంట్రాక్టర్ల పొట్ట నింపుకొనుటకు మరియు కమిషన్ కొరకు తప్ప మనుషుల్లో అభివృద్ధి జరగలేదని తేటతెల్లమవుతుంది తరతరాలుగా ఒకే ప్రదేశంలో నివసిస్తూ మూడు తరాలుగా ఉంటున్నప్పటికీ భూమి పై ఎలాంటి సర్వహక్కులు సంపాదించుకోకపోవడంతో గత బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధికి వీరు నోచుకోలేదని తెలిసింది ప్రభుత్వాలు మారి ప్రజాప్రతినిధులు మారిన తమ బతుకులు మారలేదని ఏజెన్సీలోని గూడాలు లో నివసిస్తున్న గిరిజనల మనో వేదన. ఓట్లు కోసమే వీరి అవసరం తప్ప వారి అవసరాలు సైతం పట్టించుకోని ప్రజా ప్రతినిధులు ఉన్నారని మా ఊరిని దత్తత తీసుకొని అభివృద్ధి జరిపితే ఎంతో కొంత మేలు ఉంటుందని వాళ్ళ మాటల్లో ఆవేదన కనీసం ప్రభుత్వం మారి కాంగ్రెస్ ఇందిరమ్మ ఇల్లు సైతం వరించలేదని కంటతడి పెట్టిస్తున్నారు భూమి పట్టాలు ఇవ్వని అధికార యంత్రాంగం సైతం చిన్న చూపులు చూస్తున్నారని ఎమ్మెల్యే గారు మా ఊరిని మీరన్న ఒక్కసారి వచ్చిపోండి అయ్యా కలెక్టర్ గారు మా ఊరిని దత్తత తీసుకోండి అంటూ చేతులెత్తి దండం పెట్టే పరిస్థితి నియోజకవర్గంలో కనిపిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని మొలకలంపల్లి మండల పరిధిలోని చాపరాల పల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న గుట్టగూడెం గ్రామపంచాయతీలో సుమారు 150 మంది సుమారు మూడు తరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వీరికి భూమిపై నేటికీ ఎలాంటి హక్కులు కల్పించకపోవడం గమనరహం.

### కటిక నిరాశలను వరించని ఇందిరమ్మ ఇల్లు...

మండల పరిధిలోని గుట్ట గూడెం గ్రామంలో సుమారు మూడు తరాలుగా నివాసాలు ఉంటున్న నేటికీ భూమి హక్కు పత్రాలను ఇవ్వని ప్రస్తుత సర్వే లోని ఇందిరమ్మ ఇల్లును కోల్పోయామని అడవి బిడ్డల ఆవేదన నిజానికి ప్రభుత్వం నిబంధన ప్రకారం నిరుపేదలకు స్థలం ఉంటేనే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అధికార యంత్రాంగం చెబుతున్నప్పటికీ భూమికి హక్కు పత్రాలు లేకపోవడంతో నిరాకరించినట్లు విశ్వసనీయ సమాచారం

### గిరిజన బిడ్డలను వేరుగా చూస్తున్న అధికార యంత్రం...

అడవికి దగ్గరగా నివసించే గిరి పుత్రులకు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ అధికారులు కలిస్తే ఎలా ప్రయోజనం ఉంటుందో నేటికీ తెలియని పరిస్థితి మనకు స్పష్టంగా కనిపిస్తుంది అభివృద్ధి చెందిన పట్టణాలకు పదుల కిలోమీటర్ల దూరం నుండి 100 కిలోమీటర్ల దూరం వరకు అడవి బిడ్డలు ఆవాసాలుగా ఏర్పాటు చేసుకొని నివసిస్తూ ఉంటారు ఇటువంటి ఆవాసాలు ఏర్పాటు చేసుకున్న సమయంలో కొందరు ఫారెస్ట్ అధికారులు సైతం వారికి వసతులు కల్పించే సందర్భంలో అన్ని ఇబ్బందులను కల్పిస్తున్న ఎదిరించే సత్తా లేక కార్యాలయాలు చుట్టూ తిరగలేక మౌనం వహిస్తూ వారు పెడుతున్న చిత్రహింసలకు గురై చివరికి అనేకమంది ప్రాణాలను వదిలేసిన సందర్భాలు లేకపోలేదు ఇటువంటి సందర్భంలో అధికార యంత్రాంగం ఆయా గ్రామాలను సందర్శించే పరిస్థితి కూడా లేకుండా పోయింది నిజానికి



గిరిజన అభివృద్ధి కోసం అనేక సంస్థలు ముందుకు వచ్చినప్పటికీ నేటికీ వారికి అరకొరి వసతిలోనే ఉన్నాయని తేటతెలమవుతుంది.

### ప్రభుత్వ జీవో నెంబర్ 58, 59. తెలియక పోవటం దురదృష్టకరం..

ములకలపల్లి పట్టణానికి పదుల సంఖ్య కిలోమీటర్ల దూరంలో ఉన్న గుట్టగూడెం గ్రామంలోని అక్షర అభ్యసించిన వ్యక్తులు చాలా అరుదుగా ఉండటం గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 58 59 జీవో ప్రవేశపెట్టిన సంగతి ఆయా గ్రామం ప్రజల్లోని అవగాహన లోపించటం దీనికి ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని స్పష్టంగా కనిపిస్తుంది నిజానికి రాష్ట్రంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అయినా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రభుత్వ స్థలములో ఏళ్ల తరబడి నివాసం ఉంటూ ఇంటి పన్ను పంపు బిల్లు విద్యుత్తు వంటి సౌకర్యాలు లేకుండా ఎదురుచూస్తున్న వారికి ఓ చక్కటి అవకాశాన్ని కల్పించినప్పటికీ అధికార యంత్రాంగం మాత్రం వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో పూర్తిగా విఫ్లమయ్యారు ఎందరో మహానుభావులు 58 59 జీవో తో కోట్ల రూపాయల భూములను కబ్జాలు చేసి దర్జాగా యదేచ్ఛగా అనుభవిస్తుంటే అమాయక అడవి బిడ్డలు అయిన గిరిజనులు మాత్రం 58 59 జీవో పై అవగాహన లేక నేటికీ గుట్ట గూడెం గ్రామం విలవిలాడుతూనే ఉంది.


### పంచాయతీ వారికి ఆదాయం కొరకు ఇంటి పనులు వసూళ్లు...

గ్రామపంచాయతీలోని పంచాయితీ సిబ్బంది మాత్రం తమ ఆదాయాన్ని పెంచుకునే విధంగా కేవలం ఇంటి పనులు కట్టించుకొని వదిలేయడం గమనారహం వీరికి పంచాయతీలోని ప్రభుత్వ పరంగా రావలసిన వసతులు గాని రాయితీల పైగాని ప్రచారించాటానికి ఇటువంటి గ్రామాలపై చిన్న చూపు చూస్తుంటారు నిజానికి ప్రభుత్వ అధికార యంత్రాంగం గ్రామాల్లో ఉన్న నిరుపేదల స్వగృహాల వద్దకే సంక్షేమ పథకాలను తీసుకువెళ్లాలని ప్రజాప్రతినిధులు కోట్ల రూపాయల ఖర్చుతో ప్రచారాలు జరిపించినప్పటికీ అటువంటి ప్రచారాలు ఇటువంటి గ్రామాలలోకి వెళ్లే పరిస్థితి కనిపించదు కనీసం గ్రామ ప్రచారం కూడా నిర్వహించరు ఎవరో ప్రజాప్రతినిధి తో కబురు పెట్టడంతో ఆ ప్రజా ప్రతినిధి పూర్తిస్థాయిలో ప్రచారానికి అసలు పాటు కల్పించకపోవడం వీరు శాపంగా మారుతుంది

### అయ్యా ఎమ్మెల్యే గారు మీరు చొరవ తీసుకోవాలి... గిరిజనలు



ఎన్నికల సమయంలో తప్ప మా ఊరి గ్రామానికి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి వచ్చి మా సమస్యలను పట్టించుకునే పాపాన ఉండదని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన పలు ప్రజాప్రతినిధులు అనేక హామీలు ఇచ్చారే తప్ప నేటికీ ఏవి కూడా అమలు కాలేదు గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం అయినా మాజీ ఎమ్మెల్యే స్వర్గీయులు మిత్ర సేన గుట్ట గూడెం గ్రామం లో ఉన్న 150 మంది నివాసాలకు భూమి హక్కు పత్రాలు అయినా (పొజిషన్ సర్టిఫికేట్) ఇచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని హామీలు ఇచ్చారే తప్ప తదుపరివారు ఎలాంటి పనులు జరపలేదని తెలిసింది తదుపరి మాజీ ఎమ్మెల్యే అయిన తాటి వెంకటేశ్వర్లు పలుమార్లు గ్రామాన్ని సందర్శించిన సందర్భంలో ఎలాంటి సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని చెప్పినప్పటికీ పలుమార్లు తమ పార్టీ కార్యాలయానికి భూ సమస్యలపై వెళ్లిన సందర్భంలో చూస్తాములే ! చేస్తాంలే ! అన్నట్లుగే చూశారా తప్ప చేసింది లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తమ గ్రామాన్ని దత్తత తీసుకొని ముందుగా భూమి యాజమాన్య పత్రాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటే ప్రస్తుత ప్రభుత్వంలోనైనా ఇందిరమ్మ ఇల్లు వరిస్తుందని అడవి బిడ్డల ఆవేదన.



**ఇట్టి విషయంపై ములకలపల్లి మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో జి పుల్లారావుని చరవాణి ద్వారా వివరణ కోరగా మండల పరిధిలోని చాపరాల పల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న గుట్ట గూడెం గ్రామం గత మూడు తరాలుగా నివసించడం నిజమేనని వారి నివసిస్తున్న భూమి ఏ సర్వే నెంబర్లు ఉందో తెలియని పరిస్థితి ఉందని వారికి ఎలాంటి హక్కు పత్రాలు లేవని ఈ మధ్యనే తెలిసిందని భూమి సర్వే నెంబరు స్థానిక సర్వేయర్ ఉంటే చెప్పగలుగుతామని సర్వేయర్ కొత్తగూడెం విమానాశ్రయం స్థలం సర్వే కొరకు కొనసాగుతున్న సందర్భంలో వారిని నియమించడం జరిగిందని తెలిపారు**

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- కె.సత్యనారాయణ జిల్లా విద్యాశాఖ అధికారి**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 24ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం,నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ కోరారు.శుక్రవారం భువనగిరి లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల (నెంబర్ 2 )లో జరిగిన "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా విద్యార్థులకు,దాతలు,ఉపాధ్యాయులు సమకూర్చిన (1) స్కూల్ బ్యాగ్ (2) వైట్ డ్రెస్ (3) టై (4) బెల్ట్ మరియు (5) షూలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని , ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు.సమాజంలోని "చెడును వినం,



చెడును చూడం, మరియు చెడును మాట్లాడం" అని,మంచిగా చదువుకుంటాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మండల విద్యాధికారి పి. నాగవర్ధన్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మేడి భాస్కర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చిన్నగారి స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్,



ఉపాధ్యాయులు శోభారాణి, రామకృష్ణారెడ్డి, భాను, మురళి,సామాజిక కార్యకర్తలు అంజయ్య ,వినోద్,వెంకటేష్, బాలేశ్వర్,నాయకులు వడిచెర్ల కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు అనిత,వనిత,మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణి...

జగిత్యాల జనవరి 24(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండల మైతాపూర్ గ్రామానికి చెందిన బొర్రగల్ల గంగు ఇటీవల శస్త్ర చికిత్స చేపించుకుని ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్సీ పెద్దలు జీవన్ రెడ్డి చొరవ తో 27,000/- (ఇరువై ఏడు వేలు) రూపాయలు మంజూరు కాగా గ్రామ నాయకులు చెక్కును లబ్ధిదారుకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపీ రాజరెడ్డి, తలారి రాజేష్, గరిపెల్లి శ్రీనివాస్, బూస గంగమల్లయ్య, నెమిళ్ళ స్వామి రెడ్డి, కొల్ల వేణుగోపాల్ రెడ్డి, బొమ్మెన బాబు, చిన్న గంగారాం,రాయమల్లు,లచ్చున్,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## భౌతికవాద పునరుజ్జీవం నేటి కర్తవ్యం

భారతదేశంలోని విశ్వవిద్యాలయాల్లో భారతీయ భౌతిక తత్వ శాస్త్రాన్ని బోధించకపోవడం వలన భారతీయ తాత్విక మూలాలు విద్యార్థులకు, ఆధునిక మేధావులకు అందడంలేదు. అసలు నిజానికి భారతీయ మొదటి తత్వశాస్త్ర భాగాలుగా చార్వాకం, జైనం, బౌద్ధం, సాంఖ్యం ప్రసిద్ధమైనవిగా చెప్పబడినవి. సర్వదర్శన సంగ్రహంలో వీటినే తత్వశాస్త్ర మొదటి దర్శనాలుగా ప్రకటించారు. ఈనాడు అన్ని కేంద్ర విశ్వవిద్యాలయాల్లోను, రాష్ట్రాల్లోని విశ్వవి ద్యాలయాల్లోను తత్వశాస్త్ర విభాగాల్లో చార్వాకాన్ని చెప్పకపోవడం వలన వేదాలే మొదటివి అనుకునే పరిస్థితి వచ్చింది. కాని నిజానికి వేదాలు భారతీయ భౌతికవాదాన్ని పూర్వపక్షంగా వచ్చి నవే. భారతదేశం ప్రధానంగా నదీ నాగరికతతో పాటు మాతృ స్వామికమైన దేశం.నిప్పు, నీరు, గాలి, నేలను జీవన విధానంగా మలుచుకోన్న దేశం. ఈ మూలాలు విశ్వవిద్యాల యాలలో విద్యార్థులకు తెలియకపోతే వారికి ప్రాకృతిక భౌతిక జ్ఞానం తగ్గుతుంది. ఇప్పుడు ప్రయాగలో జరుగుతున్న కుంభమేళా నదీ నాగరికతను ఎలా విధ్వంసం చేస్తుందో తెలుసుకోలేరు. భారతదే శంలో తత్వ శాస్త్రమంటే ఆధ్యాత్మిక వాదంగా ప్రచారం చేశారు. తత్వశాస్త్రమనగానే ఆత్మ గురించో, పరలోకం గురించో చెప్పేదనే భావన ఏర్పడింది. నిజానికి భౌతికాంశాల నుండి రూపొందిన దాన్నే తత్వ శాస్త్రం అంటారు. భారతదేశంలో అతి ప్రాచీన జాతులు ఈ తాత్వికాంశాల మీద సుదీర్ఘమైన చర్చ చేశారు. శరీరానికి, చైతన్యానికి ఉన్న సంబంధాన్నీ మానవునికీ ప్రకృతికి ఉన్న సంబంధాన్నీ విశ్వ పరిణామాన్ని, మానవ పరిణామాన్నీ భౌతిక దృక్పథంతో వారు వివేచించారు. మానవునికి తన చుట్టూ వున్న ప్రకృతి, సమాజం పట్ల ఉదయించిన అనేక ప్రశ్నలకు వారు భౌతిక దృక్పథంతో సమాధానం వెతికారు. మానవుడు భౌతిక ప్రపంచం నుండి ప్రభవించడం వల్ల అతని ఆలోచనలు, భావాలు, ఊహలు భౌతిక వాస్తవికత వైపే మొదట్లో పయనించా యి. నిప్పునీ, నీరునీ, గాలినీ, భూమినీ వాటి భౌతిక రూపాలను తెలుసుకోవడమే మానవుని అభివృద్ధి సోపానం. నిప్పుని, నీరునీ, గాలినీ, భూమినీ వాటి భౌతిక రూపాలను తెలుసుకోవడానికి ముందు, దాని భౌతిక శక్తిని అర్థం చేసుకోక ముందు వడివడిగా ముందుకు నడవలేకపోయాడు. నిప్పు మానవ సామాజిక పరిణామంలో కీలక పాత్ర వహించింది. నిప్పుని ఆరాధించిన జాతుల కంటే, నిప్పుని భౌతిక శక్తిగా గుర్తించిన జాతులు శక్తివంత ంగా ముందుకు నడిచాయి. నిప్పు మానవ జీవితాన్ని ఒక భౌతిక శక్తిగా ప్రభావితం చేసింది. భారతదేశంలో చార్వాకులు నిప్పుకి 'భౌతిక శాస్త్రతత్వాన్ని' రూపొందించారు. నిప్పునారాధించే జాతు లకీ, నిప్పుని అధీనం చేసుకొన్న జాతులకీ భారతదేశంలో సమరం జరిగింది. తన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచాన్ని సమన్వయిం చుకోవడంలో విఫలమైనవారు భావవాదులుగా రూపొందారు. వీరు భౌతిక సామాజిక వాస్తవికతకు భిన్నమైన భావవాదంతో భౌతికవాదులకెదురు నిలుస్తూ వచ్చారు. నిప్పుని పదార్థంగా కనుగొన్న చార్వాకుల వారసులు భారతీయ ఆదిమ జాతుల వారే. అడవులు తగులబెట్టి పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజను ల పరిణామం నుండి వ్యవసాయ సంస్కృతిని రూపొందించి నిప్పుని భౌతిక శక్తిగా వాడుకున్నారు.వేదాలు భారత దేశానికి వలస వచ్చిన రాజకీయ తెగలైన ఆర్యులు రూపొందించుకున్న భావజాలం. ఈ వేదాలు క్రీఎపూఎ 2000-750 సంవత్స రాల మధ్యలో రచించబడినాయని వింటర్‌నిట్జ్ పేర్కొన్నాడు. కీత్ 1200-350 సంవత్సరాల మధ్యలోవని తెలిపాడు. సాధార ణంగా వేద రచన క్రీ.పూ 1400 ప్రాంతంలో ప్రారంభమై క్రీఎపూ 600 వరకు జరిగిందని చరిత్రకారులు భావిస్తున్నారు. వేద శబ్దమునకు "జ్ఞానమ"ని అర్థం ఇవ్వబడింది. జైమిని అభిప్రాయం ప్రకారం వేదాలు రెండు భాగాలు. 1. మంత్రాలు 2. బ్రాహ్మణాలు. మంత్రాల సంకలనాన్ని సంహితలని అంటారు. ఋగ్వేదానికీ, యజుర్వేదానికీ, సామ వేదానికీ, అధర్వణ వేదానికీ, సంహితలున్నాయి. ఇవి ఒకరి నోటి నుండి ఒకరు కంఠస్థం చేశారు. అందుకే వీటిని శృతులు అన్నారు. వేదాలను సంహితు లుగానే కాక బ్రాహ్మణాలుగా, అరణ్యకాలుగా కూడా విభజించారు. నాలుగు వేదాల్లో అతి పురాతనమైంది ఋగ్వేదం. ఋగ్వేద మంత్ర కర్తలలో విశ్వామిత్రుడు, వశిష్టుడు, భరద్వాజుడు, గౌత ముడు ముఖ్యులు. వీరు1500 ప్రాంతం వారీగా గుర్తింపబ డ్డారు. ఋగ్వేదం 1520 ప్రాంతం నుండి క్రీఎపూ 1420 దాకా వివిధ ఋషుల చేత రాయబడుతూనే ఉంది. ఋగ్వేదంలో అగ్ని, వరుణుడు, సూర్యుడు, ఇంద్రుడు మొదలైన దేవతలను కొనియాడారు. నిజానికి చార్వాక వాదం, జైనవాదం, బౌద్ధవాదం, సాంఖ్య తత్వశాస్త్రం బోధించబడితే విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు భారతదేశంలో తాత్విక మూలాలు అర్థం అవుతాయి. దానివల్ల దేశంలో వైజ్ఞానిక, శాస్త్రీయ, సాంకేతిక జ్ఞానం పెరుగుతుంది. అయితే బిజెపి, ఆర్‌యస్‌యస్, విశ్వహిందూ పరిషత్‌ల భావజాలాలు చొప్పించాలని చూస్తున్నారు. ఇది దేశానికి మంచిది కాదు. భారత దేశం ఒక మతానికి సంబంధిం చినది కాదు. ఒక వర్ణాధిపత్యానికి లోబడదు. ఇది లౌకికవాద భావజాలంతో కూడినది. భారతదేశ భౌగోళిక పరిస్థితుల నుంచి అనేక ఉపఖండాల నుండి మన దేశానికి వలస వచ్చిన పాలకులు భిన్నమతాలను తీసుకు వచ్చారు. వైదికం, ఇస్లాం, క్రైస్తవం బయట నుండి వచ్చినవే. చార్వాకం, బౌద్ధం, జైనం, సాంఖ్యం దేశీయంగా పుట్టిన తత్వాలు, ధర్మాలు.అవి ఆ తరువాత మతా లుగా పిలు వబడ్డాయి. అందుకే ఈనాడు భారతీయ తాత్విక బోధ న ద్వారా విద్యార్థులను, పరిశోధకులను, రాజకీయవేత్తలను ప్రభావితం చేయాలంటే భారతీయ భౌతికవాద చింతన తప్పక జరగాలి.నీటిని కల్మషం చేసే కుంభమేళాలు భారతదేశ సంస్కృతి కాదు. ఇవి వ్యవసాయ సంస్కృతికి, పారిశ్రామిక విధానాలకు వ్యతిరిక్తమైనవి. మనిషిని మూఢ విశ్వాసాల్లోకి నెట్టి జ్ఞాన శూన్యం చేస్తాయి. తాత్విక జిజ్ఞాస నుండి కర్మకాండల్లోకి నెడతాయి. ఇవి పితృస్వామిక భావజాలంతో నడుస్తున్నాయి. ఇవి యువతను పక్కదారి పట్టిస్తున్నాయి. యువతను లైబ్రరీలకు, పరిశోధనలకు, రచనలకు, సృజనానికి, కళాసృష్టికి వెళ్లకుండా నిరోధిస్తున్నాయి.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో

# గ్రామసభలు లేవు రేషన్ కార్డులు లేవు

### - రేషన్ కార్డులు ఇవ్వని బిఆర్ఎస్ కు రేషన్ కార్డులు ఇచ్చే ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కులేదు- గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గ్రామసభలు లేవు రేషన్ కార్డులు లేవు అని, రేషన్ కార్డులు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులకు రేషన్ కార్డులు ఇచ్చే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ లు హితవు పలికారు. గత పదేళ్లు అధికారంలో ఉండి ఏనాడైనా గ్రామసభలు నిర్వహించి ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోనే ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలని లక్ష్యంతో గ్రామసభలు నిర్వహించి ప్రజల మధ్యనే లబ్ధిదారులను ఎంపిక చేస్తుంటే చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఘాటుగా విమర్శించారు. గజ్వేల్ పట్టణంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి ఏనాడైనా గజ్వేల్ నియోజకవర్గం ప్రజల సమస్యలు పట్టించుకున్నారాఅని, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి ఏనాడైనా గజ్వేల్ కు వచ్చిన దాఖలాలు లేవని, ప్రజల సమస్యలు పట్టించుకునే నాధుడు లేదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామాల్లో అధికారుల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించడం జరుగుతుందన్నారు. నియోజవర్గానికి చెందిన కొంత మంది బిఆర్ఎస్ నేతలు వారి ఉనికిని కాపాడుకోవడం కోసమే మీడియా సమావేశాలు నిర్వహించి ప్రజలను



తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇందిరా పార్క్ నుండి కోట మైసమ్మ రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు నయాపైసా నష్టపరిహారం ఇవ్వకుండా ఇల్లు లేని నిరుపేదలుగ మార్చారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కావాలని ప్రజలు కోరుకుంటుంటే ప్రజలకు సంక్షేమ పథకాలను చేరకుండా బిఆర్ఎస్ నేతలు అడ్డుకుంటున్నారని వారు ఘాటుగా విమర్శించారు. కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యేలు కానీ వ్యక్తులు తమ వ్యక్తిగత కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారని స్థానిక ఎమ్మెల్యే మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ ప్రజల సమస్యలు తీర్చాలని ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ కోరారు. ఈ కార్యక్రమంలో వహీద్, సమీర్, నక్క రాములు, జంగం రమేష్ గౌడ్, ఉడేం శ్రీనివాస్ రెడ్డి, గడిపల్లి శ్రీను, బోస్, జాకీర్, అరుణ్ తదితరుల పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన ప్రమాదం..

# కాన్వాయ్ లో 8 కార్లు ఒకదానితో ఒకటి డీ

గరిడేపల్లి మండలం (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:- జనవరి 24:సూర్యాపేట జిల్లా జాన్ పహాడ్ దర్గాకు వెళ్తున్న క్రమంలో గరిడపల్లి పీ ఎస్ వద్ద ఘటన చోటు చేసుకుంది ఒక కారును మరొక కారు వరుసగా ఎనిమిది కారులు ఢీకొన్నాయి. అయితే కారులో ఉన్న మంత్రి ఉత్తమ్ తో పాటు మిగతా వారికి ఎలాంటి గాయాలు కాకపోవడం తో పెను ప్రమాదం తప్పింది. మంత్రి వస్తున్నాడు సమాచారం అందుకున్న కార్యకర్తలు రోడ్డుపై ఎదురుచూస్తుండడంతో కారు ఆపమని మంత్రి ఉ త్తమ్ కోరడంతో డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనక ఉన్న కార్లు ఒకదానికి ఒకటి ఢీకున్నాయి ఎవరికి ప్రమాదం కాకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో ట్రాఫిక్ జామ్ కావడంతో మంత్రి వెళ్లిన తర్వాత ట్రాఫిక్ క్లియర్ చేశారు.



# చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

**పల్లగొర్ల మోదీరాందేవ్**



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 24:వచ్చే నెల ఫిబ్రవరి 6,7న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరి పట్టణ కేంద్రంలో విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు.విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ..బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎం పి ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద ధర్నా జాతీయ సెమినార్లు కార్యక్రమానికి తరలరావాలని అన్నారు.చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ ఎస్టీ,బిసి బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలని,కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని బడ్జెట్లో విద్యార్థులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని అన్నారు.దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని, బడ్జెట్లో బీసీలకు 2లక్షల కోట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్ సొంత భవనాలు నిర్మించాలని,మెస్ చార్జ్ 3,000లకు పెంచాలని,బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తాం.ఈ సమావేశం లో విద్యార్థి సంఘం నాయకులు వేముల అనిల్ కుమార్,శరత్ యాదవ్, వట్టెం మధు,మహేష్,ఎలేష,రాజు గౌడ్,భాస్కర్,చంటి ముదిరాజ్, విజయ్ కుమార్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా మల్లంపల్లి మండల కార్యాలయంను ప్రారంభించిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ.

ఏటూరునాగారం(మల్లంపల్లి) జనవరి24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్ :శుక్రవారం ములుగు జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలంను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో తహసీల్దారు కార్యాలయంను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, ఎంపీ బలరాంనాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్ లతో కలసి ప్రారంభించారు. అంతకుముందు 33 లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ గోదాంను మంత్రులు ప్రారంభించారు.ములుగు మండల పరిధిలోని మల్లంపల్లి, రామచంద్రాపురం, భూపాల్నగర్, మహ్మద్ గౌస్ పల్లి దేవనగర్, శ్రీనగర్, శివతండా, ముద్దు నూరు తండా, గుర్తూరు తండా, కొడిశలకుంట పంచాయతీ లతో మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయబడినది. ఈ కార్యక్రమంలో మార్నేని రవీందర్ రావు డీసీసీబీ, చైర్మన్ వరంగల్, అదనపు కలెక్టర్ సి. హెచ్. మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ



సంస్థ చైర్మన్ రవి చందర్, బొక్కా సత్తిరెడ్డి, చైర్మన్ పీఏసీఎస్ ములుగు, మర్రి రాజు యాదవ్, ప్యాక్స్ ములుగు వైస్ చైర్మన్, సర్దార్ సింగ్, డీసీఓ తహసిల్దార్ విజయ భాస్కర్, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ జాబ్ కార్డ్ లింక్ తీసేయాలి- భూమిలేని నిరుపేద లకు లబ్ధి చేకూర్చాలి- గ్రామ సభలలో అధికారులను నిలదీసిన ప్రజలు

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి24 తెలంగాణ పత్రిక:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పూర్తిగా భూమిలేని నిరుపేదలకే వర్తింపజేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలిప్రజలు కోరారు వెల్దుర్తి మండల వ్యాప్తంగా జరిగిన గ్రామ సభలు కొన్ని గ్రామాలలో గందరగోళంగా ముగిసాయి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పూర్తిగా భూమిలేని నిరుపేదలకే ఇవ్వాలని కొన్ని గ్రామాల్లో ఆందోళన చేపట్టిన ప్రజలు ఈ పథకానికి ఉపాధి హామీ కార్డు లేకుండా భూమిలేని నిరుపేదలను గుర్తించి అధికారులు గ్రామాలలో సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు చేపట్టాలని వెల్దుర్తి మండల ప్రజలు గ్రామ సభలలో అధికారులకు సూచించారు



## డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలుశిక్ష.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24:డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరి రెండురోజుల జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు. ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేయగా సల్మాన్ మద్యం తాగి వాహనం నడిపినట్లు గుర్తించారు. అనంతరం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా రెండురోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.

## 27 నుండి తెలంగాణ డిస్ట్రిక్ట్స్ టి20 టోర్నీ



కేసముద్రం ప్రతినిధి, జనవరి 24( తెలంగాణ పత్రిక):తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) ఈనెల 27 నుండి అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది ఈ టోర్నమెంట్లో హైదరాబాద్ మినహా ఉ మ్మడి 9 జిల్లాల జట్లు టిడిసిఏ జట్టు పోటీ పడుతాయి ఈ టోర్నీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మార్చ్ లో హైదరాబాద్ కు రానున్న అమెరికా క్రికెట్ అకాడమీ జట్టుతో ఆడిస్తామని టీడీసీఏ ప్రెసిడెంట్ అల్లిపురం వెంకటేశ్వర్ రెడ్డి మాజీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వరంగల్ జిల్లా కన్వీనర్ పాయిరాల శరత్ యాదవ్ యుగంధర్, విక్రమ్, శ్రీ పాల్, మహేందర్, పవన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, ప్రాథమిక పాఠశాల సీతానగరంలో,జనవరి 24 జాతీయ బాలిక దినోత్సవం వేడుకలను ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఉద్యోగులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల వంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించాలని, కుటుంబంలో ప్రతి ఆడ పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలని, అప్పుడే కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం ఈ సందర్భంగా విద్యార్థులకు ఏక రూప దుస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ములవంచ ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్, జాటోత్ హెమ్ల తండ ప్రధానోపాధ్యాయులు జన్ను రాజమౌళి, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ఉద్యోగులు రమ్య, ఆశ వర్కర్ కవిత, అంగన్వాడి టీచర్ శ్రీలత, ఆయా వీరమ్మ లు పాల్గొన్నారు.

## యన్ ఆర్ జి ఎస్ నిధులతో సి సి రోడ్డు నిర్మాణం

మఠంపల్లి, జనవరి 24,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ,పౌర సరఫరాలమంత్రి త్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామానికి యన్ ఆర్ జి ఎస్ నీధుల ద్వారా ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగినది వాటితో అంగన్వాడి సెంటర్ నుండి కోనేటి శ్రీనుఇంటి వరకు శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణం జరుగుతున్నది దానిని పర్యవేక్షించిన హుజూర్ నగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కుక్కల నాగరాజు, యాతవాకిళ్ళ,కుక్కల చిన్న సైదులు, కోనేటి శ్రీను, కడప శ్రీరాములు, కడప బాల యేసు,పాతకోట గోపి, కుక్కల సురేష్ పాల్గొనడం జరిగినది.

## మందమర్రి లో ఘోర రోడ్డు ప్రమాదం మహిళా మృతి




మందమర్రి టౌన్ జనవరి 24 (తెలంగాణ పత్రిక)మందమర్రి పాత బస్టాండ్ సింగరేణి ఇల్లందు గెస్ట్ హౌస్ ఆపోజిట్ రోడ్డు సమీపంలో సమీపంలో రోడ్డు దాటుతుండగా లారీ తగలడంతో పిల్లలమర్రి సారక్క 52 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందింది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది పోలీస్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారాధర్శకంగా జరగాలి...

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24నిజామాబాద్ 28వ డివిజన్ గాజుల్ పేట ప్రజా పాలన వార్డ్ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ. హాజరు కావడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు...ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గనికి సంవత్సరానికి 3500 ఇండ్లు ఇస్తామని మొదటి విడుత కింద జాగా ఉన్న లబ్దిదారులకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు.డివిజన్ల వారిగా జరిగే లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చిన జాబితాలో అవకతోవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని వాటిని వార్డు సభలో అధికారులు, కమిటీ సభ్యులు సరి చేయాలనీ అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పార్టీలకు అతితంగా ప్రజలకు అందించాలన్నారు.అర్బన్ నియోజకవర్గంలో గత పదేళ్ల నుండి ఒక్క ఇండ్లు కూడా అర్హులైన వారికీ చెందాలేదని రాష్ట్ర ప్రభుత్వం 3500 ఇండ్లతో పాటు మరో 3500 ఇండ్లు కేటాయించి జాగా లేని వాళ్లకు ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కొత్త రేషన్ కార్డు గత ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్ కార్డు లేక చాలా మంది గరీబోళ్లు సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయాలనీ సూచించారు.గత ప్రభుత్వం మాదిరిగా పేరుకు మాత్రమే పథకాలు ప్రవేశపెట్టకుండా త్వరిత గతిన లబ్దిదారుల అందరికి సంక్షేమ ఫలాలు అందించాలని డిమాండ్ చేసారు.గత ప్రభుత్వంలాగే ప్రజలను మభ్యపెట్టాలనే ఉద్దేశంతో కేవలం లబ్దిదారుల ఎంపిక జాబితాకే పరిమితం చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయాలనుకుంటే ప్రజల తరుపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, స్థానిక కార్పొరేటర్ ఇల్లేందుల మమత %ు% ప్రభాకర్, బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తుల పంపిణీ



నర్సంపేట జనవరి 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో ఆ సెంటర్ టీచర్ సయ్యద్ జహీర బేగం ఆధ్వర్యంలో చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు.ముఖ్య అతిధులుగా ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు శోభన్ బాబు,మణిమాల,భారతిలు హాజరై చిన్నారులకు దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రంలో చదువుకునే చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రైమరీ పాఠశాలకు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపడం ద్వారా మేదోశక్తి పెంపొందుతుందని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు దివ్య,దర్గుల దీవెన,పూజిత,సుస్మిత,మౌనిక,రాము తదితరులు పాల్గొన్నారు.

## అంతా ప్రశాంతం..! గ్రామ సభలు సుఖాంతం..!

- అన్ని శాఖలను సమన్వయం చేస్తూ ముందుకు సాగిన తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి
- శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూసిన కుకునూరుపల్లి పోలీసులు
- పలు అనుమానాలను అధికారుల దృష్టికి తెచ్చిన ప్రజలు
- జాబితాలో పేర్లు లేని వారి కోసం గ్రామ పంచాయితీల యందు కౌంటర్లు తెరిచిన అధికారులు





కుకునూరుపల్లి, జనవరి 24,(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా చేపట్టిన గ్రామ సభలు కుకునూరుపల్లి మండలంలో శుక్రవారం రోజున ప్రశాంతంగా ముగిసాయి. కుకునూరుపల్లి మండల కేంద్రంలో జరిగిన గ్రామసభకు అధ్యక్షత వహిస్తూ సభ కార్యక్రమాన్ని తహసీల్దార్ మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. గ్రామ సభలో అర్హులైన వారి జాబితాను గ్రామ ప్రజలందరి ముందు చదివి వినిపించారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 రూపాయలు, రేషన్ కార్డులు, వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసాకు సంబంధించిన జాబితాను ప్రజలకు వివరించారు. ఎవరికన్నా జాబితా పట్ల అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలపవచ్చునని అన్నారు. జాబితాలో పేర్లు లేని వారి కోసం దరఖాస్తులు తీసుకునేందుకు వీలుగా కౌంటర్లు తెరచామని, దరఖాస్తు దారులు అక్కడ దరఖాస్తూ చేస్కోవచ్చని తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం బొబ్బాయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రామ సభకు అధికారులు హాజరై లబ్దిదారుల జాబితాను చదివి వినిపించారు. అర్హులైన వారి పేరు జాబితాలో లేనట్లు అయితే మళ్ళీ దరఖాస్తు చేస్కోవచ్చని అధికారులు తెలిపారు. మండలంలో చివరి రోజు నిర్వహించిన ఈ సభలు ప్రశాంతంగా ముగిసాయి. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ముందుకు సాగిన ఈ కార్యక్రమాలు తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి గొడవలు లేకుండా సుఖాంతంగా ముగిసాయి. అధికారులు పాల్గొన్న ఈ కార్యక్రమాలలో ప్రజలందరూ అధికారులకు సహకరిస్తూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేసారు. మండల పరిధిలో ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య తలెత్తకుండ కుకునూరుపల్లి పోలీసులు భద్రత కల్పించడంలో విజయవంతమయ్యారు. మండలంలో పలు గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, ఆర్ఐ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు స్వప్న, రాంప్రసాద్, కారోబార్ శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరోగ్య శాఖ, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ మండల అధ్యక్షులు విరుపాక్ష శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, కన్నమైన మహేష్, మాజీ ఎంపీటీసీ లు ఇండ్ల కనకయ్య ముదిరాజ్, తూమ్ మహేందర్, మాజీ సర్పంచ్ లు కాచం నవీన్ కుమార్, కోల శ్రీనివాస్, కోల రవీందర్, కోల ఉపేందర్, రెడ్డమైన రవీందర్, కన్నమైన సంపత్ యాదవ్, తూమ్ నవీన్, బోయిని కనకయ్య, రెడ్డమైన లింగం, గ్రామస్తులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన అంగన్వాడి చిన్నారులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు...




(తెలంగాణ పత్రిక జిల్లా స్టాపర్ సంగారెడ్డి జనవరి23)అంగన్వాడి కేంద్రం భవనం పై పెచ్చులు ఊడి గాయపడిన అంగన్వాడి చిన్నారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారంపరామర్శించారు. నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడి కేంద్రం నిర్వహించే భవనం పై కప్పు పెచ్చులూడి పడడంతో అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న ఐదుగురు చిన్నారులు గాయల పాలయ్యారు. వీరిని వెంటనే అధికారులు నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. విషయం తెలిసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు. చిన్నారులకు చిన్న గాయాలయ్యాయని వారికి మెరుగైన చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ముగ్గురిని డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని, మిగతా ఇద్దరిని అబ్జర్వేషన్ లో పెట్టి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు.చిన్నారుల ఆరోగ్య పరిస్థితి బాగుందని ధైర్యం చెప్పారు.ఈ ఘటనపై విచారణకు ఆదేశించడం జరిగింది. బాధ్యులైన వారిపై కఠినచారు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బి డబ్ల్యు ఓ.వసంతకుమారి, ఆర్డీవో అశోక్ చక్రవర్తి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధికి కృషి చేశాం: మేయర్..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24నగరాన్ని సుదరంగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేశామని మేయర్ నీతూ కిరణ్ పేర్కొన్నారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. తమ పాలనలో కూరగాయలు, మాంసం విక్రయాల కోసం సమీకృత మార్కెట్లను నిర్మించామని తెలిపారు. నగరవ్యాప్తంగా 330 మంది కార్మికులను, 60మంది డ్రైవర్లను నియమించి చెత్తసేకరణ నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు 90 శాతం పూర్తి చేశామని, అన్ని డివిజన్లలో మరుగుదొడ్లు నిర్మించామని పేర్కొన్నారు. 60 ట్రీపార్క్‌లను ఏర్పాటు చేశామని.. నగర సుందరీకరణలో భాగంగా 20కి.మీ మేర రోడ్ల మధ్యలో డివైడర్లలో మొక్కలు నాటించామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో ఓపెన్ జిమ్‌లు నిర్మించామని.. భారీ పైప్‌లైన్లకు కొత్త వాల్వ్‌లను అమర్చి తాగునీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చేశామని వివరించారు. అన్ని డివిజన్లలో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి నిధులు కేటాయించామని ఆమె తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి నీ సందర్శించిన కేంద్ర బృందం



వేములవాడ, జనవరి 24,(తెలంగాణ పత్రిక) పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ కి చెందిన కేంద్ర వైద్య బృందం వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి నీ సందర్శించి ఇక్కడ అందుతున్న వివిధ రకాల సేవలను పలు రికార్డులను పరిశీలించారు.అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఇందులో కేంద్ర బృందం నుండి డా.ఫ్రాన్సిస్ జేవియర్, డా. డాంగ్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పెంచలయ్య,డా.సుభాషిణి,నర్సింగ్ సూపరింటెండెంట్లు శ్రీమతి అంజమ్మ,సుందరి,సంజీత , నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుబుక్కు కొత్తగా వచ్చినవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి



### - గజ్వేల్ అగ్రికల్చర్ డివిజన్ ఏడిఏ బాబు నాయక్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):రైతు భరోసా పథకం కింద 31-12-2024 వరకు కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం గల రైతులు, ఇదివరకు పాస్ పుస్తకం వచ్చి రైతు భరోసా, రైతుబంధు పథకం కింద దరఖాస్తు పెట్టకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని గజ్వేల్ అగ్రికల్చర్ డివిజన్ ఏడిఏ బాబునాయక్ సూచించారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ ఎకౌంటు సేవింగ్ ఖాతా ఈకేవైసీ అయిన జిరాక్స్, దరఖాస్తు ఫారం నింపి వ్యవసాయ శాఖ కార్యాలయంలో లేదా మీ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు 26-1-2025 లోపు ఇవ్వగలరని సూచించారు. రైతు భరోసా పథకం కింద అకౌంట్ నెంబర్ మార్పులు లేదా వేరే కారణాలతో ఎకౌంట్ నెంబర్లు మార్చాలనుకునే రైతులు కూడా 26-1-2025 వరకు దరఖాస్తు నింపి వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఫారం మీద రాసి ఇవ్వగలరని పేర్కొన్నారు.

## డ్రైవర్స్ డే వేడుకలు...





### - ముగిసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 24యాదగిరిగుట్ట డిపో నందు డ్రైవర్స్ డే వేడుకలు, మరియు రోడ్డు భద్రతా మాసోత్సవాలు ముగింపు కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యాదాద్రి-భువనగిరి జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు హర్ష వర్ధన్ రెడ్డి,ప్రణీత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.యాదగిరిగుట్ట డిపో నందు గత 26 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అత్యధిక కాలం ప్రమాద రహిత డ్రైవర్లు గా ఉన్నటువంటి సయ్యద్ రషీద్, ఎస్ బి.రెడ్డి, ఏ.రమేష్ లను శాలువా మరియు బోకే లతో సన్మానించారు. వారి సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రతి డ్రైవర్ ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు. వివిధ కాలాల్లో డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్,ముత్యాలు,మనోజ్ కుమార్,జాకబ్ మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ సదాశివపేట కు రాష్ట్రస్థాయి ఎక్స్ లెన్స్ అవార్డు



( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 24)జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, విద్యార్థులకు నైపుణ్య ఆధారిత విద్యను అందిస్తున్నందుకు గాను వారు సంయుక్తంగా రాష్ట్రస్థాయి ఎక్స్ లెన్స్ అవార్డును ప్రధానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ శ్రీమతి ప్రణీత హాజరై సంస్థ సీఈవోల చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత...

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామానికి చెందిన పురం ఆంజనేయులుకు 22,000 రూపాయలు, గొడుగు పద్మకు 19,500 రూపాయలు, మల్లం మంగమ్మకు 9,000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు శుక్రవారం గ్రామ మాజీ ఎంపీటీసీ జ్యోతిస్వామి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి నరేష్ గౌడ్ నాయకులు పురం ఆంజనేయులు, దామగాళ్ల ప్రభాకర్, పురం అనిల్, నిమ్మరాజ్

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిది, జనవరి 24, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ మండలం కొల్లూరు గ్రామనికి చెందిన పురం ఆంజనేయులుకు 22,000 రూపాయలు, గొడుగు పద్మకు 19,500 రూపాయలు, మల్లం మంగమ్మకు 9,000 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు శుక్రవారం గ్రామ మాజీ ఎంపీటీసీ జ్యోతిస్వామి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఎర్రవల్లి నరేష్ గౌడ్ నాయకులు పురం ఆంజనేయులు, దామగాళ్ల ప్రభాకర్, పురం అనిల్, నిమ్మరాజ్ సత్తయ్య, గొడుగు సత్తయ్య, కుమ్మరి కిష్టయ్య, గొడుగు కిష్టయ్య, గొడుగు రఘుపతి, కమ్మరి రాంచంద్రం, నిమ్మరాజ్ నవీన్, గొడుగు నర్సిములు, అంతగౌని సత్తయ్య, జీడిపల్లి రాజు, మాసంపల్లి ఆంజనేయులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా..!?

**- అర్హులకు రేషన్ కార్డులు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం శోచనీయం**
**- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరు**
**- టీపీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇవ్వలేదని, రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం శోచనీయమని, రేషన్ కార్డులపై బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిందించడం విడ్డూరంగా ఉందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాని యాదగిరి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వంపై ఇలాంటి చౌకబారు విమర్శలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులు అందరికి వర్తింప చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని నాయిని యాదగిరి తెలిపారు. గ్రామాలలో గ్రామసభలు, పట్టణాలలో వార్డు సభలు జరుగుతున్నాయని ఆయా పథకాలకు అర్హులైన వారు సభల వద్దకు వెళ్లి అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అన్ని పథకాల కోసం లబ్ధిదారులను గ్రామ, వార్డు సభల్లోనే ఎంపిక చేస్తారని, అర్హత ఉండి జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను జీర్ణించుకోలేని ప్రతిపక్ష



పార్టీల నాయకుల విషప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి కోసం పాకులాడుతున్నారని, సభల వద్ద ప్రజల పక్షాన మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న పదివేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు. భారతదేశంలోనే మొదటి సారిగా భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రభుత్వంకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అర్హులు అందరికీ అందిస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందిస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందుతున్నామని, 500 కు గ్యాస్ తీసుకుంటున్నామని, ఐదు నుంచి పది లక్షల వరకు ఆరోగ్యశ్రీని పెంచుకున్నామని నాయిని యాదగిరి గుర్తు చేశారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందజేసి ఎప్పుడూ లేనివిధంగా రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే ప్రభుత్వం డబ్బులను జమ చేసిందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధిని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, ఈ నాలుగు పథకాలను కూడా ప్రభుత్వం అర్హులకు అందజేసి విజయవంతంగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, సంక్షేమ పథకాల అమలుపై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఎవరు పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

## గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ పునర్నిర్మాణ ప్రతిష్టాపన

**- విగ్రహ ఆవిష్కరణకు దాతలు సహకరించాలని వేడుకోలు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- శుక్రవారం రోజున గూడూరు మండల కేంద్రంలో, బస్టాండ్ సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పున ప్రతిష్టాపన. గత ఐదు సంవత్సరాల క్రితం జాతీయ రహదారి 365 రోడ్డు వెడల్పు కారణాల వల్ల, గతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం తొలగించారు. అంబేద్కర్ విగ్రహం తొలగించి ఐదు సంవత్సరాల పైన కావస్తున్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహ ప్రతిష్టాపన కొరకు, గత డిసెంబర్ 2023 క్రితం నుండి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కొరకు విగ్రహ ప్రతిష్టాత్మక కమిటీ ఏర్పాటు చేశారు. నెల క్రితమే రాజమండ్రి తెనాలిలో ఆర్డర్ ఇచ్చి, తెనాలి నుండి ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం. విగ్రహ ప్రతిష్టాత్మక కమిటీ నుండి గూడూరు మండల కేంద్రంలో బస్టాండు సెంటర్లో విగ్రహం ఏర్పాటు చేసాము. బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణన తేదీని, త్వరలో ఖరారు చేయవలసిన తరుణం ఆసన్నమైనది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కొరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యావంతులు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు, కుల సంఘాల నాయకులు, గూడూరు మండల ప్రజలందరూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కొరకు సహకరించాలని, గూడూరు మండల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి విజ్ఞప్తి చేశారు.

## పీటీ వెంకటాపూర్.. ఎల్లయిగూడలో గ్రామసభలు...

**- జాబితాలో పేర్లులేని వారు ఎలాంటి గందరగోలానికి గురికావద్దు**
**- సభలకు సహకరించిన ఆయా గ్రామాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన జగదేవపూర్ ఎంపీవో ఖాజామొయినొద్దిన్, అధికారులు**

కుకునూరుపల్లి, జనవరి24,(తెలంగాణ పత్రిక):ప్రజపాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు కుకునూరుపల్లి మండల పరిధిలోని ఎల్లయిగూడ, పీటీ వెంకటాపూర్ గ్రామాల్లో శుక్రవారం రోజున ప్రశాంతంగా ముగిసాయి. జగదేవపూర్ ఎంపీవో ఖాజా మొయినొద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాలల్లో తొలుత ప్రారంభ ప్రసంగం చేసిన ఆయన జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళనకు గురికావొద్దన్నారు. అర్హులైన జాబితాను చదివి వినిపించారు. జాబితా పట్ల ఏమన్నా అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు అధికారులకు తెలుపవచ్చని ఆయన కోరారు. జాబితాలో పేరు లేని వారు మళ్ళీ దరఖాస్తు చేస్కోవచ్చని అన్నారు. గ్రామసభలో ప్రకటించిన జాబితానే ప్రామాణికం కాదని





ఆయన తెలిపారు. అర్హులై ఉండి జాబితాలో పేరు రాని యెడల గ్రామ పంచాయతీ యందు ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తు చేస్కోవచ్చని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఆహార భద్రత కార్డులకు సంబందించిన జాబితాను ఎంపీవో ఖాజా మొయినొద్దీన్ ప్రజలకు చదివి వినిపిస్తూ, ప్రజల నుండి వచ్చే సందేహాలను నివృత్తి చేసే ప్రయత్నం చేసారు. అసలైన లబ్ధిదారులకు పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామ



సభలు సజావుగా సాగేందుకు సహకరించిన ఆయా గ్రామాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ ఎంపీవో ఖాజా మొయినొద్దీన్, పంచాయతీ కార్యదర్శులు మహిపాల్, నాగరాజు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు, యువకులు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టణాల్లో గ్రామాల్లో చదివే జాబితా తుది జాబితా కాదు

**- అర్హత ఉండి పేరు రాకపోతే మళ్ళీదరఖాస్తు చేయండి**
**- మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 24సూర్యాపేట జిల్లా పట్టణ,గ్రామసభల్లో చదివే జాబితా తుది జాబితా కాదని ఈ నెల 26 నుంచి అమలు కాబోతున్న నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాలేదని ఎవరూ అందోళన చెందాల్సిన పని లేదని జాబితాలో పేరు ఉంటే ఉన్నట్లు. లేకపోతే రానట్లు కాదని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయా పట్టణం,గ్రామాల్లో జరుగుతున్న సభలను ఉద్దేశించి దామోదర్ రెడ్డి మాట్లాడారు. పేదవాళ్ళల్లో బహు పేదవాళ్ళకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళు,, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇలా ఏ పథకం అయినా అర్హత ఉన్న వారికే అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జరిగే గ్రామ సభల్లో ప్రకటించే జాబితాలో అర్హత ఉండి పేరు రాకపోతే ఆ గ్రామ సభల్లోనే మళ్ళీ దరఖాస్తు ఫారం పైన దరఖాస్తులు రాసి ఇచ్చినా వాటి ఆధారంగా అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర



అంతా ఇదే పద్ధతి అవలంభించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలను ప్రకటించే క్రమంలో కొన్ని పొరపాట్లు దొర్లిన మాటలు వాస్తవమేనని వాటిని సవరించేందుకే మళ్ళీ పట్టణ, గ్రామ సభలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇది నిరంతర ప్రక్రియ అని విడతల వారీగా ప్రజా ప్రభుత్వంలో ప్రతీ పేదవానికి న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్షం కావాలనే అనవసర రాద్ధాంతాలు సృష్టించుతుందని పేర్కొన్నారు. పేదవాడికి మంచి చేసే ప్రభుత్వాన్ని విమర్శించడం తగదన్నారు. ప్రతిపక్షాల ఆరోపణల్లో వాస్తవం లేదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా ఒక పేదవాడికి కూడా న్యాయం చేయలేకపోయిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజా ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుస్తుందన్నారు.

## బీటి రోడ్డు పనులను ప్రారంభం...



**- మాజీ సర్పంచ్ సింగల్ విండో డైరెక్టర్ శ్రీవాణి రవీందర్ రెడ్డి...**

కేసముద్రం ప్రతినిధి, జనవరి 24( తెలంగాణ పత్రిక)శుక్రవారం ధన్నసరి గ్రామంలో మల్లికార్జున స్వామి దేవస్థానం నుండి ధన్నసారి గ్రామం వరకు బీటి రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ సింగల్ విండో డైరెక్టర్ శ్రీవాణి రవీందర్ రెడ్డి. ఈ సందర్భంగా కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బీటి రోడ్డు ప్రజలకు మరియు భక్తులకు చాలా ఉపయోగం అని ప్రజలు చాలా సంతోషం ఆనందంగా ఉన్నారు అన్నీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేసు వెంకటేశ్వర్లు, కొండ శ్రీనివాస్, సరికొండ ప్రశాంత్, నానాభాల అశోక్ ,కొండ వెంకన్న, శివ రాత్రి వెంకన్న, అనుమానగంటి రాజు , ధరవాత్ శోభన్, కొర్ర భరత్ ,బుర్ర కుమారస్వామి , చింతకుంట్ల రవీందర్ ,పట్ల వెంకన్న , పట్ల శ్రీను , కట్ట వెంకన్న పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పూర్తి చేసే బాధ్యత నాది...

**- శుద్ధ జలం అందించడమే అమృత్ 2.0 స్థల సేకరణకు లక్ష ఆర్థిక సాయం**

జగిత్యాల జనవరి 24(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):అర్హులైనా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.ప్రజాపాలన లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం రాయికల్ పట్టణంలోని 10,11,12 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి 11 వార్డు ప్రజా పాలన కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా నిరుపేదలకు లబ్ధిదారులకు మంజూరు చేయడానికి అధికారులు గత నెలకు పైగా సర్వేలు చేయడం జరిగిందన్నారు.కొంత మంది లిస్టులో పేర్లు రాకపోతే మాకు ఇల్లు,రేషన్ కార్డులు రావు అని భయాందోళనలకు గురి అవుతున్నారని ప్రజా పాలనలో లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియని అన్నారు.ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని లిస్టులో పేర్లు రాకపోతే గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.గత ప్రభుత్వ హయంలో ఏ ఒక్క అధికారి వచ్చి రేషన్ కార్డులను ఇస్తామని,ఇళ్లను ఇస్తామని మిటింగ్ పెట్టి ఒక్క దరఖాస్తు తీసుకోలేదని, సిఎం రేవంత్ రెడ్డి మార్పు కోరుకోనీ అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందివ్వాలని గ్రామ గ్రామాన గ్రామ సభలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సబ్సిడీ సిలిండర్



అందించమన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పై ఆధారపడకుండా ఆరోగ్యశ్రీ ద్వారా రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలని లక్ష్యంతో మిషన్ 2.0 పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగానే పట్టణంలో త్రాగునీటి సమస్యను తీర్చేందుకు అమృత్ 2.0 పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని అందుకు స్థల సేకరణ చేపట్టాలన్నారు. మున్సిపల్ నుండి స్థలం కొనుగోలుకు తీర్మానం చేపడితే కలెక్టర్ నుండి ఆమోదం చేపిస్తానని హామీ ఇచ్చారు. దాతల సహకారంతో స్థలాన్ని కొనుగోలు చేపడితే తన వంతు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తానని ప్రకటించారు. గతంలో రాయికల్ పట్టణంలో నిర్మాణ తలపెట్టిన 60 డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అసంపూర్తిగా ఉన్నాయని నిధులు కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. 2014 సంవత్సరంలో రాయికల్ పట్టణంలో త్రాగునీటి సమస్య ఏర్పడితే నీటి సమస్యను అధిగమించామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చైర్మన్ మోర హన్మాండ్లు,ప్రత్యేక అధికారి విద్యాధికారి రాము,వైస్ చైర్ పర్సన్ గండ్ర రమాదేవి,కమిషనర్ జగదీశ్వర్



గౌడ్,కౌన్సిలర్లు మ్యాకల అనురాధ రమేష్,మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్ రెడ్డి,వల్లకొండ మహేష్,మేనేజర్ వెంకటి, మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,కడకుంట్ల నరేష్, షాకీర్,గోపాల్,గంగారెడ్డి,శివ,రాజీవ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ నిమిత్తం రక్తం అందజేత



**-33 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రవి.**

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 24.కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఎల్లవ్వ (62) కు ఆపరేషన్ నిమిత్తమై ఆర్వీఎం వైద్యశాలలో ఒంటిమామిడిలో అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన రవి మానవతా దృక్పథంతో స్పందించి 33 వ సారి రక్తాన్ని అందజేయడం జరిగిందనీ ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడ లేని విధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో 100 మంది రక్తదాతలు సంవత్సరానికి మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారని, అందులో రవి కూడా ఒకరిని ఏమాత్రం ప్రయోజనం ఆశించకుండా తోటి వారి ప్రాణాలను కాపాడడం కోసం ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేయడం వారికి సమాజం పట్ల ఉన్న బాధ్యత కూడా నిదర్శనంగా కనబడుతుందని అన్నారు. రక్తదాత కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.

# గ్రామాల్లో ముగిసిన సంక్షేమ గ్రామసభలు..

**- నర్సింహులు గూడెం లో పాల్గొన్న ఎమ్మెల్సీ రవీందర్రావు..**

తెలంగాణ పత్రిక,నెల్లికుదురు జనవరి 24: లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల స్వీకరణకు చెందిన గ్రామసభలు మండలంలో శు క్రవారంతో ముగిశాయి.చివరి రోజు శుక్రవారం నర్సింహుల గూడెం,కాస్య తండ,శ్రీరామగిరి,రాజుల కొత్తపల్లి,సీతారామపురం,ఎర్రబెల్లి గూడెం,సొల్ల తండ,బడి తండ లలో జరిగాయి.నర్సింహుల గూడెం గ్రామ సభకు ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు హాజరై సభ తీరును పరిశీలించి మాట్లాడుతూ.. జాబితాలో లేని వారు దరఖాస్తు చేసుకోవాలని, అర్హులు ఎంపిక కాకపోతే పోరాడుదామన్నారు.లబ్ధిదారుల ఎంపికలో పేదలను విస్మరించొద్దని సూచించారు.రాజుల కొత్తపల్లి లో సర్వేలో పారదర్శకత లోపించిందని గ్రామస్తుల తో పాటు బిజెపి నాయకులు విజేందర్, రామచంద్రు అధికారుల తీరును ఎండ పెట్టారు. ఆయా గ్రామాల లో తాసిల్దార్ కోని చింతల రాజు, ఎంపీడీవో బాలరాజు,ఎం ఏ ఓ ఎస్ కే యాస్మిన్, ఎం పి ఓ పద్మ, పిఎసిఎస్ డైరెక్టర్ తండ నర్సయ్య గౌడ్,పంచాయతీ కార్యదర్శులు మణిదీప్,నరేష్,ఉమేష్,మురళి,యాకూబ్ రెడ్డి, మధు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబారిపేట అర్బన్ పార్క్ ను సందర్శించిన ఎమ్మెల్యే కలెక్టర్



జనవరి 24 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం నగర్ వన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న అర్బన్ అటవీ పార్కు అంబారీపెట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు పచ్చదనంతో కూడిన ఆహ్లాదాన్ని పంచుతుందని అన్నారు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో 2 కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ ను కలెక్టర్ సత్యప్రసాద్ , సీసీఎఫ్ బాసర సర్కిల్ శర్వానంద్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రవి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి,ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 24సూర్యాపేటలో జర్నలిస్టులు స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సూర్యాపేట డిఎస్పి జి రవి అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక సీతారాంపురం లో గల ఎంఏఎం పాఠశాలలో 9వ తరగతి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 100 మందికి ఉచితంగా ప్యాడ్లు,పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ఎలాంటి వేతనాలు లేనప్పటికీ ప్రభుత్వ ప్రజాసేవ ఉచితంగా చేస్తున్న జర్నలిస్టులు సమాజానికి ఆదర్శంగా నిలబడతారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు ప్యాడులు పెన్నులు పంపిణీ చేసిన అసోసియేషన్ కమిటీ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తాము చదువుకున్న కాలంలో ఎంతో పేద స్థితిలో ఉండి కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చామని ప్రస్తుతం ఇంత మంచి సౌకర్యాలతో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులకు మంచి బహుమతి ఇస్తానని ఆయన తెలిపారు. అనంతరం టీఎస్ జే ఏ నాయకులు డి.ఎస్.పి కి బొకేతో ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. అనంతరం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవ కార్యక్రమానికి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. అందులో భాగంగానే పేద విద్యార్థులకు 100 మందికి ఉచితంగా ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డిఎస్పి రవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసమే తమ అసోసియేషన్ పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అదేవిధంగా అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగంపల్లి నాగబాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఉద్దీన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల రాము రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలుకల చిరంజీవి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రవి సూర్యాపేట నియోజకవర్గ నాయకులు దేశ గాని వెంకట్ గౌడ్ తాప్సి అనిల్ పడి శాల నాగయ్య యాతాకుల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# యత్ర నార్యస్తు పూజ్యంతే- రమంతే తత్ర దేవతాః!”

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24నిజామాబాద్ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా న్యూ అంబేద్కర్ భవన్ లో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అనాది కాలం నుండి హిందూ ధర్మంలో స్త్రీకి ప్రత్యేక స్థానం కల్పించి గౌరవిస్తున్నాం అన్నారు. “యత్ర నార్యస్తు పూజ్యంతే- రమంతే తత్ర దేవతాః!” ఎక్కడ స్త్రీ పూజించపడుతుందో, గౌరవించపడుతుందో అక్కడ సకల దేవతలు నిలయమై ఉంటారని అన్నారు. ఏ ఇంట్లో స్త్రీ సంతోషంగా ఉంటుందో ఆ ఇళ్ళు సకల సౌభాగ్యల్తో విరాజిల్లుతుందని అన్నారు.ఒకప్పుడు ఆడపిల్ల పుట్టింది అంటే ఇంటికి బరువుల భావించే రోజుల నుండి ఆడబిడ్డ పుడితే ఇంటికి వెలుగు అని భావించే స్థాయికీ చేరుకున్నాం అని అన్నారు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ బిజెపి పాలన వచ్చాక దేశ వ్యాప్తంగా బాలికల, సంరక్షణ, విద్య, ఆరోగ్యం సామజిక ఎదుగుదల కోసం వారి అభివృద్దె లక్ష్యంగా ప్రత్యేక పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు.సుకన్య సమృద్ధి యోజన పథకం ధ్వారా పదేళ్ల లోపు బాలికలకు ఆర్థిక భరోసాగా కుటుంబం లో ఇద్దరు ఆడపిల్లలకు దరఖాస్తు చేసుకోవొచ్చు అన్నారు, లబ్దిదారులు చెల్లించే మొత్తానికి 8.20% వడ్డీ తిరిగి కేంద్ర ప్రభుత్వం పిల్లల చదువు సమయంలో, పెళ్లి సమయంలో పెద్ద మొత్తాన్ని చెల్లిస్తుందన్నారు.భేటీ బచావో భేటీ పడవో ఆడపిల్లను రక్షిద్దాం, ఆడపిల్లలను చదవానిద్దాం అనే నినాదంతో వారిలో అక్షరాస్యత పెంచే దిశగా కేంద్రం అడుగులు వేస్తుందన్నారు అటల్ జీ కాలంలోనే సర్వశిక్ష అభియాన్ ధ్వారా ఉచిత విద్యకు కృషి చేసారని గుర్తు చేసారు.బాల్య వివాహాలు బాల్య వివాహాలలో గత సంవత్సరం చుస్తే నిజామాబాద్ జిల్లాలో దాదాపు 34 జరిగియని వాటి నిర్మూలనకు అధికారులు, సంఘ సంస్కర్తలు అందరు కృషి చేయాలనీ ముఖ్యంగా తల్లి తండ్రుల్లో అవగాహనా కల్పించాలని సూచించారు.కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చాక కడుపులో బిడ్డను చంపుకునే భృణ హత్యలు కూడా తగ్గినాయన్నారు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు పోషన్ మహా ధ్వారా పౌష్టిక ఆహారాన్ని కేంద్రమే అందిస్తుందన్నారు.స్త్రీలు రాజకీయంగా కూడా వారికీ సమాన అవకాశలు కల్పించే ఉద్దేశంతో మహిళా రిజర్వేషన్ బిల్ తీసుకొచ్చిన ఘనత బిజెపిది అన్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఇంట్లో అంట్లు తోముకునే స్థాయి నుండి అంతరిక్షంలోకి అడుగు పెట్టే స్థాయికి నేటి వీర వనితలు చేరుకోవడం మనందరం గర్వించదగ్గ విషయం అన్నారు.స్త్రీలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రానించడానికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళ కమిషన్ సభ్యురాలు, శ్రీమతి లక్ష్మి , నగర మేయర్ దండు నీతూ కిరణ్, డిస్టిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ %ణతీ%. రాజశ్రీ , %ణఔ% రసూల్ బీ , ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామర్ మోహన్ , గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ భాగ్య లక్ష్మి , మెప్మా డిస్టిక్ కోఆర్డినేటర్ మాధురి,తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం....

- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం..
- లిస్టులో పేర్లు రాలేదని ఆందోళన చెందవద్దు..
- దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది..
- అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చు..
- గత పదేళ్లలో నియోజకవర్గంలో విచ్చలవిడిగా అవినీతి జరిగింది..
- దళిత బంధు తోపాటు అనేక పథకాలు అమ్ముకుని ప్రజల దగ్గర నుండి డబ్బులు దండుకున్నారు..
- ప్రజాపాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్
- ప్రజలు ఆశించిన విధంగా నియోజకవర్గన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసి చూపిస్తా..

-ఎమ్మెల్యే డా.మురళీ నాయక్




కేసముద్రం ప్రతినిధి, జనవరి 24( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలం, బేరువాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేయనున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల జనవరి 26 నుండి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రేషన్ కార్డు లేనివారికి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా కింద రైతుకు పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లిస్టులో పేర్లు రాలేదని ఎవరు ఆందోళన చెందవద్దని, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వారి పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలియజేశారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఈ పథకాలు అమలు జరుగుతుందని, నిరుపేదలపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు.గత బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటునే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. కావాలనే కొంతమంది ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మొద్దు అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి,దన్నసరి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణా ను సహకరిస్తున్న అధికారులు ఎవరు...?

**- జిల్లా కలెక్టర్, కమిషనర్ స్పందించి అక్రమ ఇసుక ను సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి జనవరి 24 తెలంగాణ పత్రిక నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సిద్ధాపూర్ మంజీరా పరివాహక ప్రాంతం నుండి ప్రతిరోజు రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. గ్రామ ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిద్ధాపూర్ నుండి నడుస్తున్న ఇసుక అక్రమ రవాణా వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు ఇసుక మాఫియాకు సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్,కమిషనర్ ను కోరుతున్నారు.





# మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందికి 8 వేల రూపాయల జరిమానా

**- ఇద్దరు వ్యక్తులకు రెండు రోజులు జైలు శిక్ష**
**- గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందికి 8,000 వేల రూపాయల జరిమానా, ఇద్దరు వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర




ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 15 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టురాగా శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 15 మందికి 8,000 వేల రూపాయల జరిమాన, ఇద్దరు వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించారని తెలిపారు. జైలు శిక్ష పడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. శేర్ల శివలింగం, నివాసం గజ్వేల్ పట్టణం, మంద పవన్, గ్రామం ఎల్కంటి, మండలం రాయపోల్ చెందినవారుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడుపవొద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# దివ్యాంగులకు స్వయం ఉపాధి పథకం క్రింద అన్లైన్ దరఖాస్తులు

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి యం. దనమ్మ**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లాలో దివ్యాంగులకు స్వయం ఉపాధి పథకం క్రింద, ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నాన్ బ్యాంక్ లింకేజి క్రింద మండలానికి/ మున్సిపాలిటీకి ఒక్కొక్క యూనిట్లు చొప్పున మొత్తం 21 యూనిట్లు, యూనిట్ కు 50,000 రూపాయల చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందని, అసక్తి, అర్హత ఉన్న దివ్యాంగులు ఫిబ్రవరి 2 వ తేదీ వరకు అన్లైన్ %షఘష్.స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% నందు దరఖాస్తు చేసుకొని, దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయం/మున్సిపాలిటీ నందు అందజేయవలసినదిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి యం. దనమ్మ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరములకు 9133415312, 9177260816 సంప్రదించండి.

# పేషెంట్లకు వైద్యాధికారులు,సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించాలి



**- జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 24హాస్పటల్ కు వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు,సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శుక్రవారం రోజు గుండాల మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.ఎంతమంది సిబ్బంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు.ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని వివరాలు అడిగారు,ప్రసావాల సంఖ్య పెంచాలన్నారు. ల్యాబ్ టెస్టుల కోసం టీ హబ్ కి పంపించడం జరుగుతుందని కలెక్టర్ కి తెలిపారు. యూ నాని డాక్టర్ తో మాట్లాడి, మందులు గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి డ్రోన్ పని తనాన్ని రిశీలించారు.డ్రోన్ సహాయం తో టి.బి అనుమానితుల నుంచి రక్త నమూనాలను సేకరించి డ్రోన్ ద్వారా బీబీ నగర్ ఎయిమ్స్ పంపడం జరుగుతుందని తెలిపారు.శాంపిల్స్ ను త్వరగా ఆసుపత్రికి చేర్చడం ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్యం, మందులు అందజేయవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వైద్యాధికారి హైమావతి, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు రావాలని కాంగ్రెస్ మంత్రులకు సవాల్ విసిరిన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24 తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు గ్రామాల్లో గొడవలు పెట్టడానికి మాత్రమే అని ఒక్క గ్రామంలో కూడా లబ్ధిదారులు ఎంపిక సక్రమంగా జరగలేదని ఏ ఒక్క గ్రామంలో కూడా సక్రమంగా జరిగినట్లు నిరూపించడానికి బహిరంగ చర్చకు కాంగ్రెస్ మంత్రులు రావాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఎక్స్ అకౌంట్లో ప్రభుత్వానికి సవాల్ విసిరారు

# జాన్ పహాడ్ ఉర్సు గంధం ఊరేగింపు ప్రారంభించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...



పాలకవీడు మండల%శీ% (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 23 మత సామ్రాస్యానికి ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్న పాలకీడు మండలం జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గంధం ఊరేగింపును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు దర్గాలో సైదులు బాబా సమాధులపై చాదర్ ఉంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వక్ఫ్ బోర్డ్అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ విజయవంతం చేయాలి

**- బీజేపీ సీనియర్ నాయకులు దారం గురువారెడ్డి**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీని విజయవంతం చేయాలని సీనియర్ బీజేపీ నాయకులు, తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారం గురువారెడ్డి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శుక్రవారం సీనియర్ బీజేపీ నాయకుడు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారం గురువారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 26 నుండి స్థానిక ఐఓసీ గ్రౌండ్స్ లో సిద్దిపేట జిల్లా స్థాయి తెలంగాణ గోల్డ్ కప్ 2025' క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 20 జట్లు నాలుగు గ్రూపులుగా లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నారని అన్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాలలో తెలంగాణ గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విజేతలకు రూ. 50వేల నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.25 వేల నగదు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. ఈ టోర్నమెంట్ లో ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయిలో జరిగే తెలంగాణ గోల్డ్ కప్ లో ఆడే జిల్లా స్థాయి టీంకు ఎంపిక చేయడం



జరుగుతుందని అన్నారు.తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ కు త్వరలో బీసీసీఐ గుర్తింపు లభిస్తుందని తెలిపారు. బీసీసీఐ గుర్తింపు తర్వాత అన్ని జిల్లా కేంద్రాలతో పాటు గజ్వేల్ లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ హరిప్రసాద్, బీజేపీ సీనియర్ నాయకులు కుడిక్యాల రాములు, నత్తి శివ కుమార్, గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు మనోహర్ యాదవ్, గజ్వేల్ మండలం బీజేపీ అధ్యక్షుడు అశోక్ గౌడ్, కుకునూరుపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, బీజేపీ కౌన్సిల్ సభ్యులు వెంకట్ రెడ్డి, నాయకులు నాయిని సందీప్, నరసింహా, నాగేందర్, భాస్కర్ రెడ్డి, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధి నా బాధ్యత

**- అర్బన్ ఎమ్మెల్యే..**

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24సీసీ రోడ్,పనులు నాణ్యతతో, త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించిన -ఎమ్మెల్యే ధన్ పాల్.నిజామాబాదులో 16వ డివిజన్ దుబ్బ , 17వ డివిజన్ రాజీవ్ నగర్ ,39వ డివిజన్ గౌతమ్ నగర్,41 వ డివిజన్ చంద్రశేఖర్ కాలనీ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ నగర మేయర్ నీతు%ఒ% కిరణ్ పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 14%ష్ట% ఫైనాన్స్ ద్వారా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, నిర్మాణ పనులకు నేడు భూమి పూజ చేయడం జరిగిందన్నారు.సీసీ రోడ్,నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని ద్వాజం ఎత్తారు, ముఖ్య మంత్రి పక్షపాతంగా వ్యవహారిస్తున్నారని కొన్ని నియోజకవర్గలకు కోట్ల రూపాయలు కేటాయిస్తూ నిజామాబాద్ నియోజకవర్గం పై పక్షపాతంగా వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు వంద కోట్లు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి స్పందించి నియోజకవర్గం అభివృద్ధికి వంద కోట్లు విడుదల చేయాలన్నారు, పెండింగ్ లో ఉన్న కాంట్రాక్టర్ల బిల్లులు సకాలంలో చెల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో




కార్పొరేటర్లు 16వ డివిజన్ పంచ రెడ్డి ప్రవళిక, 17 డివిజన్ మాయావర్ సవిత గారు, 39 వ డివిజన్ నీచ్చంగ్ లత, కృష్ణ గారు, 41 వ డివిజన్ బురుగుల ఇందిర,వినోద్ ,స్థానిక నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులను ముప్పుతిప్పలు పెడుతున్న గురుమూర్తి..

**- విచారణలో రెండు మూడు రాకలుగా స్టోరీ అల్లుతున్న గురుమూర్తి..**

రంగారెడ్డి జిల్లా, జనవరి 24, (తెలంగాణ పత్రిక)రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్‌లో భార్యను కిరాతకంగా నరికి ముక్కలు చేసి ఉడికించిన కేసులో పోలీసులు కీలక ఆధారాలు గుర్తించారు,శరీర భాగాలను కాల్చిన ఆనవాళ్లను సేకరించారు, వాటి డీఎన్ఏ శాంపిల్స్ తీసుకున్న పోలీసులు పిల్లల డీఎన్ఏ తో టెస్ట్ చేయనున్నారు, భార్య మాధవి హత్యకు గురుమూర్తి ఉపయోగించిన పలు వస్తువులను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, ఇంట్లో శుభ్రం చేసిన రక్తపు మరకలను ఇన్‌ఫ్రారెడ్ ద్వారా గుర్తించారు, భార్య వెంకటమాధవిని అత్యంత క్రూరంగా చంపిన గురుమూర్తి పోలీసులను ముప్పుతిప్పలు పెడుతున్నాడుతన భార్య మాధవిని హత్య చేసిన ఘటనలో పోలీసులు విచారిస్తున్న క్రమంలో గురుమూర్తి కుమార్తె తెలిపిన వివరాలను పోలీసులు రికార్డు చేసుకున్నారు డాడీ మమ్మీ ఎక్కడా అని అడిగితే నాన్న మౌనం గా ఉన్నాడు అని తెలిపింది,తన భార్యపై అనుమానంతో హత్యచేసి, ముక్కలుగా కోసి, ఉడకబెట్టి, ఎండబెట్టి, దంచి పొడి చేసి చెరువులో కలిపేసాడు, ఈ కేసులో మృతిరాలి భర్త గురుమూర్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు,అతని పిల్లల స్టేట్‌మెంట్ కూడా పోలీసులు రికార్డు చేశారు, సంక్రాంతి పండుగ తరువాత ఇంట్లో కి రాగానే దారుణమైన వాసన వచ్చిందని గురుమూర్తి కూతురు చెప్పింది, డాడీ మమ్మీ ఎక్కడా అని అడిగితే నాన్న ఏం చెప్పకుండా మౌనం గా ఉన్నాడు అని తెలిపింది, కాగా తన భార్య మాధవిని హత్య చేశానని పోలీసుల ముందు గురుమూర్తి ఒప్పుకున్నాడు, చంపిన విధానంపై పోలీసులకు రెండు మూడు రాకలుగా చెబుతున్నాడు. ఇంట్లోని బాత్ రూమ్‌లోనే మాధవి మృతదేహాన్ని కత్తితో ముక్కలు ముక్కలు చేశానని, రక్తపు మరకలు కనిపించకుండా 10 సార్లు కడిగానని గురుమూర్తి పొంతనలేని సమాధానాలు చెబుతుండడం తో పోలీసులు తలలుపట్టుకుంటున్నారు, గురువారం రాత్రి గురుమూర్తిని పోలీసులు మరోసారి చెరువు దగ్గరకి తీసుకెల్లారు.అయితే మాధవి ఆనవాళ్లు చెరువులో లభ్యం కాలేదు, కాగా నిందితుడు విచారణలో నా భార్యను నేనే చంపాను, మరి, మీ వద్ద సాక్ష్యాలున్నాయా, ఉంటే నాపై కేసు పెట్టి రిమాండ్ చేయండి, అంతా కోర్టులోనే చూసుకుంటా అని అంటుండం గమనార్హం విశ్వసనీయ సమాచారం ప్రకారం జిల్లెలగూడ కేసులో నిందితుడైన మాజీ జవాను గురుమూర్తి పోలీసులకు విసిరిన సవాలు ఇది, ఇప్పుడు ఆ సాక్ష్యాలను వెతుకులాడే పనిలోనే పోలీసులు ఉన్నారు భార్య మాధవిని అతడు చంపింది వంద శాతం నిజం, మరి, ఆ అవశేషాలు ఎక్కడ? కనీసం హత్య చేసినట్లుగా ఆనవాళ్లయినా కనిపించాలి కదా, అని పోలీసులు తలపట్టుకుంటున్నారు, అసలు, గురుమూర్తి చెబుతున్నది వాస్తవమేనా, మృతదేహాన్ని ముక్కలుగా నరికి, ఉడికించి, వాటిని ఎండబెట్టి దంచి, ఆ పొడిని చెరువులో కలివేసి ఉంటాడా లేదూ, తమను తప్పుదోవ పట్టించేందుకు అల్లిన కట్టుకథ కాదు కదా విచారణలో గురుమూర్తి పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో పోలీసులు ఈ కోణంలోనూ ప్రశ్నలు వేసుకుంటున్నారు,అయితేగురుమూర్తి ఉంటున్న ఇంటి నుంచి అవశేషాలను పడేసినట్లుగా చెబుతున్న ఆధారాలు జిల్లెలగూడ చెరువు వరకు ఉన్న అన్ని సీసీ కెమెరాల డీవీఆర్‌లనూ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, జనవరి 16 నుంచి మాధవి కదలికలు ఎక్కడా కనిపించకపోవడంతో ఇంట్లోనే ఆమె హత్య జరిగి ఉంటుందని నిర్ధారణకు వచ్చారు, శరీర భాగాలను డ్రైనేజీలో వేశాడేమో అనే అనుమానంతో పోలీసులు బుధవారం పరిసర ప్రాంతాల్లోని అన్ని డ్రైనేజీ మ్యాన్ హోళ్లను తెరిపించి పరిశీలించారు, అయినా ఎలాంటి ఆధారాలు లభించలేదు, బుధవారం వరకు గురుమూర్తిని పోలీసులు మీర్‌పేటలోనే విచారించారు, విషయం బయటకు పొక్కడంతో అదే రోజు రాత్రి అతడిని ఓ రహస్య ప్రదేశానికి తీసుకెళ్లి విచారణ జరుపుతున్నట్లు సమాచారం గురువారం రాత్రి వరకు కూడా పోలీసులు ఈ కేసుకు సంబంధించి పెదవి విప్పకపోడం గమనార్హం,అదేవిధంగా, భార్యను గురుమూర్తి ఇంట్లోనే హత్య చేసి ఉంటాడనే అనుమానాలకు బలం చేకూరేలా అతడు ఉంటున్న ఇంట్లోని





వంటగదిలో మాంసం నరికే చెక్క మొద్దు కనిపించింది, గురుమూర్తి అద్దెకుంటున్న ఇంటి యజమాని, తన కుటుంబంతో కలిసి రెండు నెలల క్రితం బెంగళూరుకు వెళ్లినట్లు తెలిసింది, పోలీసులు ఆయన్ను పిలిపించి కొంత సమాచారం సేకరించినట్లు తెలిసింది. అనంతరం ఆయన మళ్లీ ఇంటికి తాళం వేసుకుని బెంగుళూరు వెళ్లిపోయారు, ఆ భవనం రెండో అంతస్తులోని ఓ పోర్షన్‌లో గురుమూర్తి కుటుంబం ఉంటోంది, ఆ ఇంటికి కూడా పోలీసులు తాళం వేశారు, అయితే వంటగది కిటికీలో నుంచి లోపలికి చూస్తే కిచెన్ ప్లాట్‌ఫామ్ మీద మాంసం నరికే చెక్క మొద్దు, పక్కన ఓ మద్యం బాటిల్, పళ్లెంలో చుద్వా కనిపించాయి, ఓ సెల్ఫ్‌లో రెగ్యులర్‌గా వాడే చిన్న కుక్కర్ కనిపించింది, అయితే, 50 కిలోలు ఉండే మనిషి మాంసాన్ని ఆ కుక్కర్‌లో ఉడికించడం సాధ్యమయ్యే పనేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, పైగా ఇంట్లో ఎలాంటి రక్తం మరకలు లేకపోవడం, వాసన కూడా రాకపోవడం పోలీసులను ఆలోచనలో పడేసింది, ఉడికించిన మాంసం ముక్కలతో పాటు ఎముకలను ఎండబెట్టినట్లుగా ప్రచారం జరగుతున్నప్పటికీ అక్కడ ఎండ ప్రసరించే ఛాయలే లేకపోవడంతో దీనికి బలం చేకూరడం లేదు, పోలీసులు ఏ ప్రశ్న అడిగినా గురుమూర్తి పొడిపొడిగానే సమాధానాలు చెబుతున్నట్లు సమాచారం..

# అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి..





## -మండలం కమిటీ డిమాండ్.

చంద్రుగొండ మండలం జనవరి 24 %ళి%తెలంగాణ పత్రిక %రి% భద్రాద్రికొత్తగూడెజిల్లుగొండ మండలం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఎంపీడీవో అశోక్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల సీనియర్ నాయకులు ఐలూరి రామిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అర్హత కలిగిన ప్రతి పేదవారికి ఇవ్వాలని, ఉపాధి హామీ పని 20 రోజు చేస్తేనే పథకం వర్తింప చేస్తామనడం కరెక్ట్ కాదని, క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందివ్వడం కోసం మరొకసారి ప్రభుత్వాలు సర్వే నిర్వహించాలని, అద్దె ఇళ్లలో ఉన్నవారికి కూడా పథకాలు ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముట్టడి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ఆర్గనైజర్ పెద్దిని వేణు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రామడుగు వెంకటాచారి, రాయి రాజా, ఎస్.కె నాగుల్ మీరా, పార్టీ అయ్యన్నపాలెం శాఖ కార్యదర్శి చల్లపల్లి. రాజా, కంభంపాటి. కాంతారావు, పి. వీరభద్రం, దాసరి సీతారాములు, బేతి వంశీకృష్ణ, దాసరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు..

# ఇది నిజమైన ప్రజా ప్రభుత్వం...

## -అర్హులకు అండగా నిలుస్తాం
## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జనవరి 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నిజమైన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అర్హులందరికీ అండగా నిలుస్తామని, ప్రజల కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారని, పదేళ్లలో ఏమి చేయాలనీ ప్రతిపక్ష పార్టీలు మాట్లాడితే సాహించేది లేదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో ఈరోజు జరిగిన గ్రామ సభలో పాల్గొన్న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ... గెలిచినా నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని, ప్రజా పాలన అందిస్తున్నామని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, పథకాలు ఈనెల 26 నుండి అమలు చేయనున్నామని అన్నారు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమం జోడేడ్ల మాదిరిగా ముందుకు సాగిస్తున్నాం. నాడు ఎన్నికల హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చిన మాదిరిగానే ఇప్పటికే ఉచితంగా మహిళలకు బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పంపిణి, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు. మిగిలిన హామీలము నేడు ఎంతో ఘనంగా అమలు చేస్తున్నామని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామంలో కానీ, పట్టణం కానీ లేదు అని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల పంపిణీ జరిగిందని విషయాన్ని గుర్తు చేశారు, నిజమైన అర్హులకు తప్పకుండ పథకాలు అమలు జరుగుతాయాని, ప్రతిపక్ష పార్టీలు గొడవలు చేయాలనీ చూస్తున్నారని ప్రజలే వాళ్ళకి సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. అర్హులకు పేరు నమోదు కాకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు ఈ పక్రియ నిరంతరం అని గుర్తు చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో గత పాలకులు కొత్త రేషన్ కార్డు కానీ, కొత్త ఇండ్లు కానీ ఇచ్చిన దాఖలాలు లేవు కానీ ఇప్పుడు మాత్రం నక్క జిత్తులుగా నాటకాలు వేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ పరిధిలోని నేరుగా తిరుగుతుతున్నానని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



పాలకుర్తి,జనవరి 24(తెలంగాణపత్రిక):విద్యార్థులుచదువులతోపాటు ఆటపాటల్లో రాణించాలని, ముఖ్యంగా వివిధ రకాల ఆటలు ఆడడం ద్వారా శారీరక మానసిక అభివృద్ధి ఉల్లాసం కలుగుతుందని పాలకుర్తి మాజీ వార్డు సభ్యులు ఎడవెల్లి సో%శీ%మల్లయ్య అన్నారు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలకుర్తిలో నిర్వహిస్తున్న ఆటల పోటీలకు ఆయన హాజరై పదివేల రూపాయలు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి క్రీడలను ప్రారంభించి విద్యార్థులను ప్రోత్సహించారు. బహుమతులు అందిస్తున్న దాతకు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్ , సో%శీ%మల్లు ,బలరాం, నరసింహమూర్తి, వెంకటయ్య, మెహరుణ్ణిసా బేగం, మాలతి, అన్నపూర్ణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం







## -కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్

నర్సంపేట జనవరి 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)అర్హులైన ప్రతి పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రజా పాలన నిలుస్తుందని స్థానిక కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు.ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది అమలు చేస్తుందని అధైర్యపడవదని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 2 లక్షల వరకు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్ సిలిండర్లు 500లకే అందిస్తున్నామని, త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయబీ భరోసా, రైతు భరోసా, పథకాలను కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, ఆర్ పి చింతల మౌనిక, టీపీఎస్ సంధ్యారాణి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కొలువుల స్వామి, అందే రంజిత్, కొలువుల పవన్, కొలువుల శివ, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్ర తా నియమాలు పాటించండి.. రోడ్డు ప్రమాదాలు తగ్గించండి

## - ఏసిపి వెంకటేశ్వర్



భీమారం జనవరి 24(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రం లో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్,భీమారం ఎస్ఐ కే. శ్వేత తో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ పై భీమారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నుండి ఆవడం ఎక్స్ రోడ్ వరకు స్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జైపూర్ ఏ సి పి వెంకటేశ్వర్ మాట్లాడుతూప్రాణం చాలా ముఖ్య మని అజాగ్రత్త గా వాహనాలు నడుపొద్దని ప్రతి ఒక్కరు భద్ర తా నియమాలు పాటించాలని స్కూల్ పిల్లలు కూడా వాహనాలు నడ పొద్దని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు.ఈ ర్యాలీ లో స్కూల్ విద్యార్థులు “వేగం వద్దు ప్రాణం ముద్దు”, “హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి” అంటూ ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రజలకు మరియు విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని రోడ్డు భద్రత అనేది ఉమ్మడి బాధ్యత. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం తాగడం మరియు మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వంటి ప్రమాదకరమైన ప్రవర్తనలకు వ్యతిరేకంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వేంకటేశ్వర్,ఎస్ఐ కే. శ్వేత, హెడ్ కానిస్టేబుల్ మల్లన్న, హెడ్ కానిస్టేబుల్ మాచర్ల పోలీస్ సిబ్బంది, జడ్.పి.హెచ్.ఎస్ హెడ్మాస్టర్ శ్రీనివాస్,స్కూల్ టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల మాతా శిశువు కేంద్రంలో డాగ్ స్క్వాడ్ తనిఖీ



జనవరి 24 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల మాతా శిశు కేంద్రంలో డాగ్ స్క్వాడ్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తులు గుర్తు తెలియని సమూహాలకు దూరంగా ఉండాలని ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని దానిలో భాగంగానే ప్రజలను చైతన్యపరిచే విధంగా ఈ తనిఖీలు నిర్వహించామని పోలీసులు తెలిపారు

# జాబితాలో పేరు లేని వారు ఎటువంటి ఆందోళన చెందల్సిన అవసరంలేదు..



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం కోసం నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా శు క్రవారం జుక్కల్ మండల కేంద్రంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించగా,ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు..జాబితాలో పేరు లేని వారు ఎటువంటి ఆందోళన చెందల్సిన అవసరం లేదని..లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు..

# 47 48 వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



జనవరి 24 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 47 వ వార్డు లో 30 లక్షలతో,48వ వార్డులో 40 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,స్థానిక కౌన్సిలర్ లు చాంద్ పాషా, దేవేందర్ నాయక్,%రాజు% శరన్,వార్డు నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుస్తపూర్ లో గర్భకోశ సంబంధిత చికిత్స శిబిరం



మల్లాపూర్ జనవరి 24 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం లోని కుస్థాపూర్ గ్రామంలో గేదెలు ఆవులలో గర్భకోశ వ్యాధులకు చికిత్సచేయడం చుడీ పశువులకు పరీక్షలు నిర్వహించి ఎదకు రాని పశువులకు ఎదకు వచ్చే విదంగా మందులు పంపిణీ చేయడం, దుడ్డేలల్లో నట్టాల నివారణకు మందుల పంపిణీ చేయడం మరియు ఇతర పశువులకు పలు రోగాలకు రోగ నిర్ధారణ చేసి చికిత్స అందించడం జరిగింది. మొత్తంగాను 53 గేదెలకు 5 ఆవులకు 12దుడ్డేలకు అందించడం జరిగిందిఈ కార్యక్రమం డాక్టర్ గంగప్రసాద్ %వాూ% ఆధ్వర్యంలో మండలంలోని మిగతా డాక్టర్లు మరియు పశు వైద్య సిబ్బంది డా శ్రీనివాస్, డా అశోక్, %బాూ ఎ%. శ్రీనివాస్ , %వాూ దీ%.రవి %బాూ% సాయబు హుస్సేన్, లక్ష్మీనారాయన తో పాటు కుస్థాపూర్ గ్రామ పశుపోశకులు గ్రామ పెద్దలు బట్టు ముత్తన్న, పిప్పేర రమేష్, సుంకరి రాజు, నూకలు పెద్ద రాజన్న ఈర ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## -కరపత్రం ఆవిష్కరణ చేసిన సిపిఎం నాయకులు



పాలకుర్తి జనవరి 24(తెలంగాణ పత్రిక):ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ కోరారు.శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ భవన్లో సిపిఎం సమావేశం నిర్వహించి అనంతరం కరపత్రం ఆవిష్కరించారుఈ సందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ నిత్యం పేద ప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ సిపిఎం అని అన్నారు. విద్యార్థి యువజన మహిళ వృత్తిదారుల వ్యవసాయ కూలీలు రైతులు. అసంఘటిత రంగ కార్మికుల మధ్యతరగతి ఉద్యోగులు. మైనార్టీలు అన్ని రంగాల ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారాద్యం వహించి నికార్సు అయ్యి పోరాడుతున్న పార్టీ సిపిఎం అని తెలిపారు. ఈనెల 25 నుండి 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పలు తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. 25న జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ పోటీపీలో సభ్యురాలు మాజీ ఎంపీ బృందా కారత్ పార్టీ పొలిటి బ్యూరోసభ్యుడు బివి రాఘవులు .రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మాదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, బి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలో ఆత్మహత్య ప్రయత్నం చేసిన గ్రామ మాజీ సర్పంచ్

మల్లాపూర్ జనవరి 24 2025 తెలంగాణ పత్రిక మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో గ్రామ సభ జరుగుతుండగా అనూహ్యమైన సంఘటన చోటుచేసుకుంది.. గ్రామ మాజీ సర్పంచ్ వంతడుపుల నాగరాజు ఒక్కసారిగా పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు అది గమనించిన పోలీసులు వెంటనే అతని అదుపులోకి తీసుకున్నారు.. ఈ విషయమై మాజి సర్పంచ్ నీ వివరణ కోరగా పనులు చేసిన బిల్లులు పెండింగ్లో ఉన్నాయని దాదాపు 20 లక్షల వరకు బిల్లులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బిల్లులు చెల్లించాలని కోరారు.. గ్రామసభ ఏకపక్షంగా సాగుతున్న నేపథ్యంలో సభ నుంచి వాకౌట్ చేయడానికి ఆత్మహత్య ప్రయత్నం చేశానని తెలిపారు.. పార్టీల పరంగా కాకుండా ప్రజల గురించి ఆలోచించాలని ఆయన విన్నవించుకున్నారు.



# అర్హులు అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి

భాజపా పాలకుర్తి జనవరి 24(తెలంగాణ పత్రిక):పాలకుర్తి గ్రామంలోని అర్హులైన ప్రతి నిరుపేదకు రాష్ట్ర ప్రభుత్వం అందించబోయే నాలుగు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి అని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. స్థానికంగా పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశం కి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాంత్, జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా అధికార పార్టీ నాయకులు మాటలు చూస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రజల పక్షాన కొట్లాడుతున్న వైనాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలను కించపరచడం సరైన పద్ధతి కాదని ,ఇప్పటికైనా అధికార పార్టీ నేతలు వారి తీరును మార్చుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందేలా ప్రయత్నం చేయాలని ,లేనియెడల అధికార పార్టీ నాయకులను ప్రజల సమక్షంలో నిలదీయడం జరుగుతుందని, ఇంకా పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే వారిని ఉరికిస్తారని అన్నారు. సంక్షేమ పథకాల విషయంలో భారతీయ జనతా పార్టీ ప్రజలందరూ సమానమే అనే ధోరణితో పని చేస్తుందని అవసరమైతే ఉద్యమమైన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ**

తెలంగాణ పత్రికనాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం బస్టాండ్ కూడలి లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాల నరసింహ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీలు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను కేంద్ర ప్రభుత్వం మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు. సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్, వంగూరు సిపిఐ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ప్రజా నాట్యమండలి జిల్లా సీనియర్ నాయకులు, తన్నీరు మల్లయ్య, సిపిఐ చారకొండ మండల నాయకులు జెల్ల కృష్ణయ్య. మద్ది నారంరెడ్డి. జెల్ల బాలయ్య. మొగిళ్ల శ్రీను ఏసారపు అశోక్ గౌడ్. బి. శంకరయ్య. జూలూరి కృష్ణయ్య. తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు 28న జాబు మేళా

పాలకుర్తి జనవరి 24(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో హైదరాబాదుకు సంబంధించిన జ్యోతి ఎంటర్ప్రైజెస్, ఇన్వాల్ ఆర్వో వాటర్ ప్లాంట్ ప్యూరిఫైయర్స్/మెయింటెనెన్స్ కు సంబంధించి ప్రైవేట్ సెక్టార్ లో 20 పోస్టులకు జాబు మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం మల్లయ్య తెలిపారు.ఈనెల 28వ తేదీ, మంగళవారం ఉదయం 10:30 గంటలకు పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ పాసైన వారు, 18 నుంచి 35 సంవత్సరంల లోపు వయస్సు గల యువకులు ఈ జాబ్ మేళా లో పాల్గొనాలన్నారు.అనుభవం లేని వారు, ఆర్వో ప్లాంట్ లలో ఒకటి నుంచి రెండు సంవత్సరముల అనుభవం ఉన్నవారు అర్హులన్నారు.ద్విచక్ర వాహనము (మోటార్ సైకిల్) నడపగలిగి ఉండాలని,ఈ పోస్టులకు 18 వేలు నుంచి 20 వేలు వేతనం పొందడం జరుగుతుందన్నారు.అర్హత కలిగిన వారు తమ బయోడేటా లేదా రెస్యూమ్ లతోపాటు విద్యార్హత సర్టిఫికెట్స్, జిరాక్స్ కాపీలతో కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, ఎస్-8, కాన్ఫరెన్స్ హాల్ లో జరిగే జాబుమేళకు హాజరు కావలసిందిగా కోరారు.ఇతర వివరాల కొరకు మొబైల్ నెంబర్ 7995430401, 9502816498 లను సంప్రదించాలన్నారు.




# ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో వెలిచాల రాజేందర్ రావు

**- కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ చౌదరిని ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు**

**- కాంగ్రెస్ గెలుపునకు విస్తృత ప్రచారం**

కరీంనగర్ జనవరి 24 (తెలంగాణ పత్రిక) :ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శు క్రవారం ఢిల్లీలోని నాంగ్లోయ్ జాట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి తరఫున రాజేందర్ రావు ప్రచారం చేశారు. పలుచోట్ల జరిగిన ప్రచార సభల్లోనూ ప్రసంగించారు. ఓటర్లతో మమేకమవుతూ కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ చౌదరి గెలుపు కోసం రాజేందర్ విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలు ప్రచార కార్యక్రమాల్లో రాజేందర్ రావు మాట్లాడుతూ విద్యావేత్త, సమస్యలపై అవగాహన ఉన్న నేత, కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్ చౌదరిని నాంగ్లోయ్ జాట్ నియోజకవర్గం నుంచి ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రోహిత్ చౌదరి ప్రజా నేత అని, ఉన్నత విద్యావంతుడు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపే ఆయనను ప్రజలంతా గెలిపించుకోవాలని కోరారు. రోహిత్ చౌదరి లాంటి నేతలు రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. మంచి నేతగా, నిజాయితీగా వ్యవహరించే నేతగా పేరు సంపాదించిన రోహిత్ చౌదరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రజలంతా సహకరించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే ఢిల్లీ మరింత అభివృద్ధి చెందుతుందని, విద్య వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. రోహిత్ చౌదరిని ప్రజలంతా ఆదరించాలని, అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు.



# నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు

నర్సంపేట జనవరి 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాతృమూర్తి రేసు నర్సమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు నర్సంపేటలో నియోజకవర్గ బిజెపి నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మరియు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు వడ్డేపల్లి నరసింహా రాములు, గుడిపూడి రాధాకృష్ణ, కట్ల రామచందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, కౌన్సిలర్ జుర్రు రాజు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, సీనియర్ నాయకులు కూసమల్ల పృథ్వీరాజ్, ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), ఠాకూర్ నాగరాజు సింగ్, శీలం సత్యనారాయణ, పట్టణ బిజెపి నాయకులు ఠాకూర్ శివాజిన్ సింగ్, ఠాకూర్ విజయ్ సింగ్, వాల్లాజీ నరేందర్, తౌటం నిశాంత్, వరంగంటి రాజ్ కుమార్, గంధం రాజు యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, బానోత్ రాజేందర్, కొంకిసా విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్, మహిళా నాయకురాలు సూత్రపు సరిత, మార్త సంధ్యారాణి, బూత్ అధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ముత్యాల శ్రీనివాస్, వేల్పుల విక్రమ్, పులిపాక అశోక్, గుగులోతు నరేష్, సురేష్,జన్ను క్రాంతి, బజీక శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల అభివృద్ధి ఇందిరమ్మ ప్రజా పాలన ముఖ్య లక్ష్యం

**-గుంటి వీర ప్రకాష్**

ర్సంపేట జనవరి 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన వార్డు సభ ఈరోజు నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ6 గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా అర్హులైన ఇల్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మరియు రేషన్ కార్డు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు సంబంధించిన దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 24వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దళవారీగా ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డు దరఖాస్తు స్వీకరణ నిరంతరంగా కొనసాగుతుందని , పేద ప్రజల అభివృద్ధి ఇందిరమ్మ ప్రజాపాలన ముఖ్య లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో 24వ వార్డు క్లస్టర్ ఇన్చార్జి ఏ రాజేశ్వరరావు డిటి వార్డు ఇంచార్జ్ కుంకిసా అజయ్ వార్డు ఆఫీసర్ మౌనిక రికార్డ్ అసిస్టెంట్ పురుషోత్తం 24 వ వార్డు కౌన్సిలర్ దార్ల రమాదేవి కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ అధికార ప్రతినిధి ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుంటి వీర ప్రకాష్ 24వ డివిజన్ అధ్యక్షులు కోల చరణ్ నర్సంపేట కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నూనె పద్మ జనగాం కుమారస్వామి జానకమ్మ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# అధ్వానంగా మారిన నర్సంపేట గురుకుల పాఠశాల





**-గురుకుల పాఠశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

ప్రహరీ గోడ లేక గురుకుల పాఠశాలలోకి పందుల సంచారం

నర్సంపేట జనవరి 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణంలోని గురుకుల పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్వి నాయకులుఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి డివిజన్ నాయకులు సదరం వినయ్ మరియు పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్ మాట్లాడుతూ...గత కొద్ది నెలలుగా నర్సంపేట పట్టణంలోని గురుకుల పాఠశాల పరిసర ప్రాంతాలు అధ్వానంగా మారాయి అని అన్నారు..కనీసం పారిశుద్ధ్యం గురించి పట్టించుకునే నాధుడే లేకుండా పోయాడు అని అన్నారు..ఎన్నో నెలలుగా ప్రహరీ గోడ లేక.. గురుకుల పాఠశాలలోకి పందులు వెళ్లి.. బురదమయమయ్యి.. డ్రైనేజీ గుంతలు ఏర్పడి. దుర్వాసన రావడం జరుగుతుంది..విద్యార్థుల క్లాస్ రూమ్స్ కి దగ్గరే ఉండడంతో.. విద్యార్థులు దుర్వాసనతో క్లాస్ రూమ్ లో ఉండలేకపోతున్నాము %ం% చదువుకోలేకపోతునుము.. దుర్వాసనతో మాకు అనేక అనారోగ్య సమస్యలుబీ వస్తున్నాయని అని మా దృష్టికి తీసుకురావడం జరిగిందని అని అన్నారు..తక్షణమే జిల్లా కలెక్టర్ మరియు సంక్షేమ అధికారులు స్పందించి..వెంటనే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా %ం% మరి వారి ఆరోగ్యని దృష్టిలో పెట్టుకొని ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని తెలియజేశారు..లేనియెడల గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు..ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు ఎర్రం మధు, గోపాగని రాము, అబ్బనాపురం క్రాంతి, ఎస్కే సుభాని తదితరులు

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని 12వ వార్డులో నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 24)సదాశివపేట పట్టణంలోని నాలుగవ రోజున 12వ వార్డు నందు తెలంగాణ ప్రభుత్వం తరఫున నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని సదాశివపేట మున్సిపాలిటీ పక్షాన 12 వవార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు సభాధ్యక్షతన ప్రజల నుండి రేషన్ కార్డులకు సంబంధించిన, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు సంబంధించిన దరఖాస్తులను వార్డు ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్క పేదవాడికి ఈ పథకాన్ని రూపొందించారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఏ ఒక్క పేదకుటుంబం కూడా నిరుత్సాహ పడకుండా ప్రజల వద్దకే పాలన అన్నట్లు మన వార్డులోనే ప్రజా పాలనను నిర్వహించి మనకు అవసరమైనటువంటి రేషన్ కార్డులు గాని, ఇల్లు లేని వారికి ఇండ్లు పొందేలా, ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయల లబ్ధి చేకూరేలా, రైతులకు రైతు భరోసా లాంటి పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి నేరుగా ప్రభుత్వానికి ఆపీలు చేసుకోవడానికి ఈ ప్రజాపాలన కార్యక్రమం ఎంతగానో దోహ పడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని 12వ వార్డు ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోగలరని వారు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమా, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సదాశివపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, 13వ వార్డు కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, మున్సిపల్ టి.పి. ఓ భాస్కర్, మార్కెట్ కమిటీమాజీ డైరెక్టర్ నాగభూషణం, మున్సిపల్ సిబ్బంది శ్రీకాంత్, శివ, నరేష్, ఆర్.పి.లు శారద, ఓ.బి.మాలె అనిత, ఉషా కిరణ్ యూత్ సభ్యులు, పిఎంఆర్ యువసేన సభ్యులు మరియు 12వ వార్డు ప్రజలందరూ పాల్గొనడం జరిగింది.

# ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ ల తో ఎం ఈ ఓ సమావేశం.

### -ఆపార్ ఐడి పైన అవగాహన కార్యక్రమం

తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం.జనవరి 24.చందుర్తి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం మండల విద్యాధికారి వినయ్ కుమార్ మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన డీఈఓ ఆదేశాల అనుసారం వీలైనంత తొందరలో పాఠశాలలోని విద్యార్థుల ఆపార్ ఐడి పూర్తిచేయాలని సూచించారు. తల్లిదండ్రుల అభిప్రాయాల సేకరణతో ఆపార్ వివరాల లో గల చిన్న మార్పులను చేసుకోవచ్చని అది కూడా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల



ప్రైవేటు పాఠశాల అధ్యక్షులు కొడగంటి గంగాధర్,ఉపాధ్యక్షులు ఏనుగుల కృష్ణ, కోశాధికారి రాజూరి సద్గుణ చారి, కరస్పాండెంట్లు పత్తిపాక నాగరాజు, చెన్నమనేని రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# చందుర్తి మండల కేంద్రంలో రైతు సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం....

తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం.జనవరి 24.చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం రైతు సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశాన్ని స్థానిక మార్కండేయ ఆలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చిలుక పెంటయ్య మాట్లాడుతూ,ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, మండలంలో దాదాపు 600 మంది రైతులు వివిధ కారణాలతో రుణమాఫీ కాక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో రైతు బంధు 15 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు 12 వేల రూపాయలు ఇస్తామని అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా రైతులకు రెండు లక్షల లోపు పూర్తిస్థాయి రుణమాఫీ చేసి ఎకరాకు 15 వేల రూపాయల రైతుబంధు అందజేయాలని లేని ఎడల రైతులు రోడ్డుపైకి వస్తారని హెచ్చరించారు. అలాగే గతంలో మాదిరిగా వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీ అందించాలని కోరుతూ పేద రైతులకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనివ్వాలని అన్నారు.నాణ్యత లేని రసాయన ఎరువుల వల్ల రైతులు తీవ్రంగా



నష్టపోతున్నారని సేంద్రీయ ఎరువుల వైపు రైతులను మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.వ్యవసాయ అధికారులు పూర్తిస్థాయి నిఘా తీవ్రతరం చేసి నాణ్యమైన ఎరువులు రైతులకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, అలాగే రైతులకు వ్యవసాయ పద్ధతులపై శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లచ్చిరెడ్డి, మింగని లక్ష్మీరాజు,మర్రి శివరాజం, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం సౌదీ అరేబియా ఇన్చార్జిగా గడ్డం రమేష్

తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం. జనవరి 24.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో కింగ్డమ్ ఆఫ్ సౌదీ అరేబియా దేశ ఇన్చార్జ్ గా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన గడ్డం రమేష్ (చంటి )ని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ,ఉపాధి అవకాశాల కోసం కుటుంబాలను వదిలి సౌదీ అరేబియాలో ఉన్న బీసీలను ఐక్యం చేసి,వారికి ఏ సమస్య వచ్చినా ముందుండి సమస్య పరిష్కరిస్తామని, వారికి అందుబాటులో ఉండేందుకు సౌదీ అరేబియా లో విధులు నిర్వర్తిస్తున్న గడ్డం రమేష్ ను గురువారం నియమించమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బిల్ల వాణి , జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, గ్రామ అధ్యక్షులు చర్లపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శి అందాస్ రమేష్, ఉపాధ్యక్షులు గడ్డం పెద్దరాజు, భూతల రాకేష్, కార్యదర్శి టేకుమట్ల ఎల్లయ్య,



మేకల ఎల్లయ్య, అధికార ప్రతినిధి%ఎ% తూపతి పరుశరాం, కోశాధికారి గడ్డం నరేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శ్రీకాంత్, గౌరవ సలహాదారులు గొల్లపల్లి లింగా గౌడ్, వరికెల ముకుంధామ్, కార్యవర్గ సభ్యులు అమరబండ శ్రీకాంత్, అమరబండ జలంధర్, వేముల శ్రీనివాస్,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకే ఈ గ్రామ సభలు

### -ఇందిరమ్మ కమిటీ సభ్యులు శేరుపల్లి ఉపేందర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 23, (తెలంగాణ పత్రిక): అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించేందుకే అధికారులు ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నారని ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములగట్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు శేరుపల్లి ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, అర్హత కలిగిన ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకతీతంగా ఈ సంక్షేమ పథకాలను అందించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ఉపేందర్ రెడ్డి తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ వేములగట్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ పదేండ్ల పరిపాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా అర్హులను ఎంపిక చేస్తుంటే జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొట్టి తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులు దూరం కావద్దని సూచించారు. ఈ సందర్భంగా మల్లన్న సాగర్ ముంపు గ్రామాల



ప్రజలందరికీ ఆరు గ్యారంటీలతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను వర్తింపజేయాలని కోరుతూ ఎంపీఓ చందనకు వినతి పత్రాన్ని అందజేశారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఆత్మీయ పథకాన్ని వర్తింపజేసేందుకు కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శంకర్, సెక్రెటరీ బాలరాజ్, ఏపీఎం, సీనియర్ అసిస్టెంట్, ఇందిరమ్మ కమిటి సభ్యులు స్వామి, మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్దన్, రాములు, నర్సింహారెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, కరుణాకర్ గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టి ఎస్ పి ఆర్ టి యూ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 24టి ఎస్ పి ఆర్ టి యూ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ పక్షాన ఆలేరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాక నందు భోజన విరామ సమయంలో పిఆర్టియు టీఎస్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ..ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్లు పండిట్ వ్యాయామ ఉపాధ్యాయుల అప్గ్రేడేషన్ సాధించడంలో పిఆర్టియు సంఘ పాత్ర గొప్పదని త్వరలోనే పెండింగ్ బిల్లులు పిఆర్సి డిఏ బిల్లుల పైన ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని పిఆర్టీయూ సంఘం ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసమే పనిచేస్తున్న సంఘమని ఉపాధ్యాయ మిత్రులందరికీ కూడా



పిఆర్టియు సంఘాన్ని బలపరిచి ముందుకు తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమరేందర్ రెడ్డి గడసంతల మధుసూదన్ మంద సోమరాజ్ వేణుగోపాల్ వుష పాక రాములు మాదాని జోసెఫ్ బూడిద శ్రీనివాస్ కాజా అలీ కాంతారావు సుదర్శన్ చామల శ్రీధర్ లక్ష్మణ్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# మీ భద్రతే... మా బాధ్యత.!

### -మహిళల రక్షణకొరకే... 'అభయ యాప్'
### - సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 24 (తెలంగాణ పత్రిక): ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణకు అభయ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంది ఉంటుంది, మీ భద్రతే మా బాధ్యత సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ ఆటో అడ్డ వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించి.. 20 ఆటోలకు అభయ యాప్ స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణ గురించి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అభయ యాప్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. సిద్దిపేట పట్టణంలో ఉన్న ఆటో డ్రైవర్లకు మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న ఆటో డ్రైవర్లకు అభయ యాప్ గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈరోజు సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లకు అభయ యాప్ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. సిద్దిపేట పట్టణం మరియు పరిసర ప్రాంతాల ఆటో డ్రైవర్ల అందరికీ త్వరలో అభయ యాప్ ఉన్న స్టిక్కర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఎవరైనా ఒంటరిగా ప్రయాణం చేసేటప్పుడు ఆటో డ్రైవర్ పై ఎలాంటి అనుమానం ఉన్న అభయ యాప్ స్కానర్ ను స్కాన్ చేయగానే జిపిఎస్ సిస్టం ద్వారా పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందుతుందని.. దాని ద్వారా సంబంధిత పెట్రోకార్, బ్లూ కోల్ట్స్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి ఆపదలో ఉన్న వారిని కాపాడడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ యొక్క ముఖ్య ఉద్దేశం ఆటోలో ప్రయాణించే మహిళల రక్షణ గురించి తయారు చేయడం జరిగిందని అన్నారు. ఆటో డ్రైవర్లు



కూడా క్రమశిక్షణతో మెదులుకోవాలని సూచించారు. మరియు రాంగ్ రూట్ లో ఆటోలు నడపవద్దని తెలిపారు. ముఖ్యంగా ఓల్డ్ బస్టాండ్ చౌరస్తాలో అడ్డదిడ్డంగా పార్కు చేసిన ఆటో డ్రైవర్ల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు అందరు కలిసి పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసుకొని ఇతర వాహనదారులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆటోలు నడుపుకోవాలని సూచించారు. తప్పకుండా తన వాహనానికి ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మరియు ఆటోలో పెద్దపెద్ద బాక్సులు పెట్టుకొని పాటలు పెట్టుకుంటూ ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. క్రమశిక్షణ గల డ్రైవర్ గా ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడి గమ్యస్థానాలకు చేర్చడం ముఖ్యమని తెలిపారు. ఎవరైనా ఆటో డ్రైవర్లు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్య తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణవద్ద బాబాసాహెబ్ అంబేడ్కర్ పొటో తప్పనిసరిగా పెట్టాలి

### -డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక): గణతంత్ర దినోత్సవం జనవరి 26, 1950న భారతదేశం యొక్క రాజ్యాంగాన్ని ఆమోదించడం, దేశం గణతంత్ర దేశంగా మారడాన్ని సూచిస్తుందని ఈ రోజున భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ ఫోటో తప్పని సరిగా పెట్టే విధంగా గజ్వేల్ డివిజన్ పరిదిలో అదేశాలివ్వాలని శుక్రవారం గజ్వేల్ ఆర్డిఓ చంద్రకళకు డిబిఎఫ్ అద్వర్యంలో వినతిపత్రం ఇచ్చ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ రోజును గుర్తుచేసే వేడుకలు అద్భుతమైన సైనిక సాంస్కృతిక ప్రదర్శనలను కలిగి ఉంటాయని న్యూఢిల్లీలో సాయుధ దళాల సిబ్బంది సైనిక బలాన్ని విస్తృతంగా ప్రదర్శిస్తూ కర్తవ్య మార్గంలో కవాతు చేస్తారన్నారు. గొప్ప కవాతుతో ప్రారంభమైన వేడుకలు, రాజధాని న్యూఢిల్లీలో, రాష్ట్రపతి భవన్ (ప్రెసిడెంట్ హౌస్) సమీపంలోని రైసినా హిల్ నుండి, కర్తవ్య మార్గం వెంట, ఇండియా గేట్ దాటి, చారిత్రాత్మక ఎర్రకోట మీదుగా జరుగుతాయన్నారు. ఈ



రోజున, కర్తవ్య మార్గంలో ఉత్సవ కవాతులు జరుగుతాయి, ఇది భారతదేశానికి నివాళిగా, భిన్నత్వంలో దాని ఏకత్వాన్ని సూచుస్తూందన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు అందరు అదర్శంగా గొప్పగా జరుపుకునే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ పరిధిలో ప్రతి జెండా ఆవిష్కరణ వద్ద మహనుబావుడు భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ ప్రథిమను తప్పనిసరిగా పెట్టే విధంగా అదేశాలివ్వాలని కొరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, మండల అద్యక్షులు ఊశగారి చంద్రం పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### -ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 24 అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు.శుక్రవారం రోజు గుండాల మండలం లోని ప్రజాపాలన గ్రామ సభ లో పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా పథకాలు,ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉదేశ్యం తో ఈ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకొనేఅవకాశంకల్పించడంకోసమేఈగ్రామసభనునిర్వహిస్తున్నామన్నారు.మొదటి దశలో సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నరుఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజాపాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించిగుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయని అన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ..ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి వివిధ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రవేశ పెట్టడం జరిగింది.అర్హులైన వారికి ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసి,గుంట భూమి లేని నిరుపేద కుటుంబాలకు రెండు విడతలుగా మొదట విడతలో 6 వేల రూపాయలు,రెండో విడతల 6 వేల రూపాయలు, సంవత్సరానికి 12 వేలు ఈ పథకం ద్వారా సహాయం అందించడం జరుగుతుంది.లబ్ధిదారులకు రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూమి ఎకరానికి 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది.దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా అర్హులైన వారికి ఇల్లు ఇవ్వటం జరుగుతుందన్నారు.సంక్షేమ పథకాలు అమలు ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు.ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,జెడ్పి సీఈవో శోభారాణి,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మండల తహసీల్దార్,మండల ప్రత్యేక అధికారి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల విద్యను ప్రోత్సహించాలి...

జగిత్యాల జనవరి 24(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పొన్నం రమేష్ మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిన తర్వాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు వాటి నీ నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టి సారించే దిశగా భారత ప్రభుత్వం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం 2008 జనవరి 24న ప్రారంభించడం జరిగింది సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ప్రజలలో అవగాహన పెంచడానికిజరుపుకుంటున్నారని అన్నారు. బాలికల గురించి అసమానత్వం విద్య పోషణ చట్టపరమైన హక్కులు బాల్యవివాహాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రేమలో వ్యత్యాసాన్ని



చూపకూడదని అన్నారు విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, మల్లేశం, గంగ జమున, సత్యనారాయణ ,అలీ రాజా, నాగరాజు ,తిరుమల , గంగాధర్, వనిత , గంగాధర్, యాస్మిన్ ఫాతిమా ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

(తెలంగాణ పత్రికా ప్రతినిధి సదాశిపేట జనవరి 24) ఈరోజు అనగా తేదీ 24/01/2025 వార్డు నెంబర్ 16 లో గల మార్కండేయ స్కూల్ ఆవరణంలో చింత గోపాల్ వైస్ చైర్మన్ గారి అధ్యక్షతనలో ప్రజా పాలన వార్డు సభ. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు హాజరైనారు. మరియు ప్రత్యేక అధికారి రియాజ్, మున్సిపల్ కమిషనర్ ఉమా, కౌన్సిల్ సభ్యులు ఇంద్ర మోహన్ గౌడ్, సాతాని శ్రీశైలం. శ్రీనివాస్, విద్యాసాగర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మరియు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. వీరు హాజరై తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, మొదలైన వాటి గురించి అభ్యర్థులను జాబితాలను చదివి వినిపించి తీర్మానించడం జరిగింది. మరియు



నూతనంగా రేషన్ కార్డులు లేనివారు మరియు ఇల్లు లేని వారు దరఖాస్తులను చేసుకోవడం జరిగింది.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షులు గా చర్లపల్లి మహేష్

తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం. జనవరి 24.జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు సూచన మేరకు చందుర్తి మండల అధ్యక్షులు అమరబండ ప్రసాద్ ఆధ్వర్యంలో చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గ్రామ కమిటీ గురువారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులుగా చర్లపల్లి మహేష్, ప్రధాన కార్యదర్శిగా అందాస్ రమేష్, ఉపాధ్యక్షులుగా గడ్డం పెద్ద రాజు, భూతల రాకేష్, కార్యదర్శి టేకు మట్ల ఎల్లయ్య, మేకల ఎల్లయ్య, అధికార ప్రతినిధి తూపతి పరుశరాం, కోశాధికారిగా గడ్డం నరేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శ్రీకాంత్, గౌరవ సలహాదారులుగా గొల్లపల్లి లింగా గౌడ్, వరికెల ముకుంధామ్, కార్యవర్గ సభ్యులుగా అమరబండ శ్రీకాంత్, అమరబండ జలంధర్, వేముల శ్రీనివాస్, నియమించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బిల్ల



వాణి,జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వనపర్తి సతీష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# చల్ చలో. సిద్దిపేట...

### -మెగా శాకహార ర్యాలీనీ జయప్రదం చేయండి ఎమ్మెల్యే హరీష్ రావు కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న పి -ఎస్ ఎస్ ఎం సభ్యులు.

సిద్దిపేట, జనవరి 24 (తెలంగాణ పత్రిక): బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో సిద్దిపేట ఆధ్వర్యంలోఈనెల 26 తేదీన ఆదివారం సిద్దిపేట పట్టణంలో ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు నాలుగు కిలోమీటర్ల మేర మహా కరుణ మెగా శాకాహార ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షుడు ధ్యాన గద్దర్ భూపతి రాజు తెలిపారు. అనంతరం తాదూరి బాలా గౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగే ధ్యాన మహాసభ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాల్లో సుమారు 2000




మంది ధ్యానులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్ఎస్ఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడుఈశ్వరయ్య, ఉపాధ్యక్షుడు వీరేశం, బాలయ్య, సభ్యులు రామచంద్రం రెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం

### కోదురుపాక లో విజవంతంగా ముగిసిన గ్రామసభ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,24)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామంలో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన లో భాగంగాచే పట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరిగింది . గ్రామ సభ నిర్వహించిన సందర్భంగా బోయినిపల్లి మండల అధికారులు, మరియు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 24 (తెలంగాణ పత్రిక): గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు.

మైదానంలో స్టేజీ, ప్రక్కన విఐపి, మీడియా, ఇతర ప్రజాప్రతినిధులు సిట్టింగ్ అరేంజ్మెంట్ గూర్చి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో జాతీయ జెండా ఆవిష్కరణ, గౌరవవందనం, పరేడ్ పరిశీలన, ప్రోటోకాల్, కల్చరల్ ప్రోగ్రామ్స్, తదితర అంశాల గురించి అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. మైదానంలో అందరికి డ్రింకింగ్ వాటర్ సౌకర్యంతో పాటు పారిశుద్ధ్య ఏర్పాట్ల సైతం పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కూమార్ కి తెలిపారు. స్వాతంత్య సమరయోధులకు సన్మాన ఏర్పాట్లు, వివిద డిపార్ట్మెంట్ వారిగా ప్రభుత్వ పథకాలను తెలియజేసే శకట ప్రదర్శన సంభదిత ఏర్పాట్లను చూసుకోవాలని అర్బన్ తహసిల్దార్ సలీం కి తెలిపారు. మైక్ సిస్టమ్ తో పాటు కల్చలర్ ప్రోగ్రామ్స్ సౌండ్ సిస్టం ఏర్పాటు చేయాలని ఐ అండ్ పిఆర్ డిప్యూటీ ఇఇ కి తెలిపారు. పోలిస్ పరేడ్ మరియు చుట్టు గట్టి పోలిస్ బందోబస్తు ఉంచాలని ఏఆర్ అడిషనల్ డీసీపి సుభాష్ చంద్రబోస్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ రోజు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. అందరి అధికారుల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సదానందం, ఎసిపి మదు, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, డీపీఆర్ఓ రవికుమార్, ఐ అండ్ పిఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూపాల్, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రమోహన్, పోలిస్ అదికారులు తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన 5 గురు వ్యక్తులకు జైలు శిక్షా మరియు 6 మందికి జరిమానా..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24 మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 11మందికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ సార్ తేదీ 24.01.2024 నాడు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ మేడం ముందర హాజరుపరచగా 6 గురికి 9500 /- జరిమానా విధించి, 1. ఏ జయరాజ్ తండ్రి యాదయ్య నివాసము దొరక నగర్ అను వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష 2. వై యాదగిరి తండ్రి హనుమాన్లు నివాసము కూటగల్లి 3) సిహెచ్ నరేష్ తండ్రి చిన్నయ్య నివాసం ముధాకపల్లి. 4) జితేందర్ తండ్రి రామేశ్వర్ నివాసము మధ్యప్రదేశ్, అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష,5) జి



బాలరాజు తండ్రి నారా గౌడ్ నివాసము పుల్కల్ బిచ్కుంద అను వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష విధించడం అయినది.

# ప్రభుత్వ పాఠశాలలో "మీ సేవ" కేంద్రం ఏర్పాటు

జగిత్యాల జనవరి 24(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మీసేవ కేంద్రాన్ని రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు,విద్యార్థులు మీ సేవలో అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీ సేవ కేంద్రం నిర్వాహకులు గంట్యాల ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పురపాలక కౌన్సిల్ సభ్యుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జనవరి 24 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ టౌన్ హాల్ లో జగిత్యాల పురపాలక సంఘం కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా గౌరవ కౌన్సిలర్ సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొని సభ్యులను సత్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి,ఛైర్మెన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జెడ్ పి హెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం

ధర్మసాగర్ జనవరి 24 (తెలంగాణ పత్రిక): శుక్రవారం జన విజ్ఞాన వేదిక ధర్మసాగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని బాలికా సాధికారతపై సదస్సు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్ అధ్యక్షతన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధర్మసాగర్ లో నిర్వహించారు. ఈ సదస్సుకు జీవశాస్త్ర ఉపాధ్యాయులు కవిత విచ్చేసి మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ వాళ్ళ హక్కులు ఆరోగ్యం విద్య సామాజిక ఎదుగుదల గూర్చిన అవగాహన బాలికలు పొందడం నేటి ముఖ్య ఉద్దేశం అని పురుషుల అక్షరాస్యత మన దేశంలో 83 శాతం ఉంటే మహిళల అక్షరాస్యత 70 శాతం మాత్రమే ఉందనీ బాలికల సాధికారత వస్తేనే మహిళల సాధికారత వస్తుందనీ అందుకు విద్య ఏకైక మార్గమని అన్నారు. జన విజ్ఞాన వేదిక ప్రచురించిన ఆడపిల్ల దేశానికి గర్వకారణం అనే బ్యాడ్జీలను



విద్యార్థులు ధరించి కూతురు దేశానికి గర్వకారణం అనే బ్యాడ్జీలను ఉపాధ్యాయులు ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ కిరణ్మయి ప్రసన్న రామకృష్ణ సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చారు: కిషన్ రెడ్డి

### - ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చారన్న కేంద్రమంత్రి
### - బీహార్‌లో కర్పూరీ ఠాకూర్ అద్భుతమైన పాలన అందించారన్న కిషన్ రెడ్డి
### - అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ ఓడించిందన్న కిషన్ రెడ్డి

స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్రంలో రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకువచ్చారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చి, చివరి వ్యక్తికి కూడా ఈ పథకాలు అందేలా చూశాడని కొనియాడారు. బీహార్ మొదటి కాంగ్రెస్సేతర సీఎం కర్పూరీ ఠాకూర్ కూడా ప్రజలకు అద్భుతమైన పాలన అందించారని ప్రశంసించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కర్పూరీ ఠాకూర్ విద్యార్థి దశ నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. మాతృభాషను పరిరక్షించుకునేలా హిందీ భాష ప్రోత్సాహానికి విశేష కృషి చేశారన్నారు. 70వ దశకంలో దేశంలో ఇందిరా గాంధీ పాలనకు వ్యతిరేకంగా జనతా పార్టీ ద్వారా నిశ్శబ్ద విప్లవం వచ్చిందన్నారు. ఆ ఉద్యమంలో కర్పూరీ ఠాకూర్‌ది కీలక పాత్ర అన్నారు. బీహార్‌లో మద్యపాన నిషేధం తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే నెహ్రూ కుటుంబం అన్నట్లుగా తయారైందని, భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాలు కూడా ఆ కుటుంబానికే ఇచ్చుకున్నారని విమర్శించారు. దేశంలో నెహ్రూ కుటుంబం తప్ప మరెవరూ పాలన చేయకూడదని భావించారని, ఆ ఉద్దేశంతోనే అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించారని ఆరోపించారు. అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన చేసిందని విమర్శించారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్... పార్టీకి మేయర్ రాజీనామా

### - బీఆర్ఎస్ పార్టీకి మేయర్, పదిమంది కార్పొరేటర్లు గుడ్‌బై
### - రేపు బీజేపీలో చేరే అవకాశం
### - బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరే అవకాశం

కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ప్రతిపక్ష పార్టీకి చెందిన కరీంనగర్ మేయర్ సునీల్ రావు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. మేయర్‌తో పాటు పదిమంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడారు. బీఆర్ఎస్ పార్టీని వీడిన వీరు... త్వరలో బీజేపీలో చేరే అవకాశాలు ఉన్నాయని జోరుగా ప్రచారం సాగుతోంది.కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ సమక్షంలో వీరు రేపు బీజేపీలో చేరనున్నారని తెలుస్తోంది. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమి తర్వాత ఆ పార్టీకి చెందిన పదిమంది ఎమ్మెల్యేలు ఇప్పటికే అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు కూడా కాంగ్రెస్, బీజేపీలో చేరుతున్నారు.

# సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదంటూ గ్రామ సభల్లో ఆందోళన చేస్తున్న ప్రజలు



మునగాల – ప్రతినిధి, జనవరి 24 (తెలంగాణ పత్రిక):ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరో సా, రైతు భరోసా లాంటి సంక్షేమ పథకాలు పేదలకు అందడం లేదంటూ గ్రామసభలలో అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. మునగాల మండల కేంద్రంలో అధికారులు గ్రామ సభ నిర్వహించగా ఈ సభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం, ఆత్మీయ భరోసా కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో కొందరి పేర్లు మాత్రమే ఉన్నాయని, అర్హత కలిగిన వారి పేర్లు లేకపోవడంతో, వాటిలో కూడా ఇంకా గ్రామ సభలో విచారణ చేస్తున్నారు. దీనితో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకం రానివారు అధికారులను నిలదీశారు. ఆత్మీయ భరోసా పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రత్యేక పాత్ర పోషించి తన సొంత వారికి తనకి అనుకూలమైన వారికి మాత్రమే ఈ పథకం వర్తించే విధంగా చేశారని ప్రజలు అధికారులను నిలదీశారు. ప్రభుత్వం 2023 సంవత్సరంలో 20 రోజుల పని చేసి ఉండాలి అన్న నిబంధన, భూమిలేని వారికి ఈ పథకం పెట్టారని, ఆ నిబంధన ప్రకారము పేర్లు ఎంపిక చేస్తామని చెబు తూనే ప్రకటించిన లబ్ధిదారులలో రైతులు కూడా ఉండడం విశేషం. గ్రామ సభకు వచ్చిన కొందరు తమకు 2023 సంవత్సరంలో తగినన్ని రోజులు పని కల్పించలేదని ఫీల్డ్ అసిస్టెంట్ చేసిన ఘనకార్యానికి మేము నష్టపోయామని వెంటనే ఫీల్డ్ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించుకున్నారు. నూతన రేషన్ కార్డు జాబితాలో కూడా ఉద్యోగుల కుటుంబాలకు, బూములు ఉన్న వారికే ముందు ప్రాధాన్యం ఇచ్చారని విచారణ వ్యక్తం చేశారు. ఈ నాలుగు పథకాలలో పేరు రానివారు మళ్లీ దరఖాస్తు పెట్టుకోవాలని అధికారులు సూచించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, వ్యవసాయ విస్తరణ అధికారి బుంగరాజు, ఏపీవో శైలజ, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకి రెడ్డి, ఉప్పుల యుగంధర్ రెడ్డి, చింతకాయల నాగరాజు, సెట్టిగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈధరావ్, సామాజిక కార్యకర్త గంధం సైదులు, భీమ భంగ శంకర్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, టిఆర్ఎస్ పార్టీ మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు ఉ డుం కృష్ణ, ఎల్ నాగబాబు,సిపిఐ నాయకులు దేవర వెంకటరెడ్డి, మరియు ఇతర పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్





జగిత్యాల:– పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో 30 లక్షలతో, 48వ వార్డులో 40 లక్షలతో అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ కలిసి భూమి పూజ చేశారు. జగిత్యాల టిఆర్ నగర్ లో 70 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వార్డులో త్రాగునీటి కోసం గతంలో రెండు ట్యాంక్ లు నిర్మాణం చేపట్టామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రూ. 38 కోట్లు మంజూరు చేయగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నీటి వసతికి కోసం నిదులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు జరుగుతున్నాయి. వెనకబడిన టీఆర్ నగర్ ప్రాంతాన్ని మున్సిపల్ లో కలపడం ద్వారా వేగంగా అభివృద్ధి చేదుతుందన్నారు. మన బస్తీ మన బడి కార్యక్రమంలో 1 కోటి పైగా నిధులు మంజూరు అయ్యాయని జీఓ 58 కింద 116 మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశాన్నారు. టిఆర్ నగర్లో 250 మందికి డబల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వార్డు సభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. **మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ..** పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా తమ ప్రభు త్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అయ్యాయని, మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ప్రతీ సంక్షేమ పథకాన్ని ప్రతీ గడపకు అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, స్థానిక కౌన్సిలర్ లు చాంద్ పాషా, దేవేందర్ నాయక్, ఏఈ శరన్, ఇంచార్జీ జల్దా రవి వార్డు నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాలు మొదట పేదలకు అందేలా కృషి చేయాలి



కేసముద్రం ప్రతినిధి, జనవరి 24( తెలంగాణ పత్రిక): ప్రభుత్వం అం ది స్తున్న పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేయాలి ఎమ్మెల్యే మురళి నాయక్ ? కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ క్షేత్రస్థాయిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలిశు క్రవారం కేసముద్రం మండల కేంద్రంలో గణపతి గార్డెన్స్ నందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి ముఖ్య నాయకులు, మండలంలోని వివిధ గ్రామ కమిటీ అధ్యక్షుల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:– ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తలు ప్రోత్సహించాలని పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరు పైన ఉందని అన్నా రు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేసే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి అందరి అవగాహన కల్పించాలని కోరారు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు ప్రణాళికలు రూపొందిచికొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు..ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, బండారు దయాకర్, డిసిసి ఉ పాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వసంతరావు, ఓలం రమేష్, ఎండీ అయిబ్ ఖాన్, సంకేపల్లి నారాయణరెడ్డి,కాకి విజయ, గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బారి ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు

## నూకలమర్రి, హన్మజిపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తన చేరికలు - కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్



వేములవాడ, జనవరి 24,(తెలంగాణ పత్రిక) :రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, హన్మజిపేట గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్ లు,మాజీ వైస్ ఎంపీపీ, మాజీ ఎంపిటీసీలు, మాజీ వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు సుమారు 200 మంది బిజెపి బిఆర్ఎస్ నాయకులు రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామ శాఖల సమన్వయంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రంలోని ప్రజలకు న్యాయం జరగాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైతుందని తెలిపారు.. గత కొన్ని సంవత్సరాలుగా బిజెపి బిఆర్ఎస్ పార్టీలలో సుదీర్ఘ కాలం పనిచేస్తున్న సరైన గుర్తింపు దక్కలేదని అన్నారు..రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకొని నేడు రాష్ట్రానికి తిరిగి వచ్చారని వారు లక్ష డెబ్బై తొమ్మిది వేల కోట్ల పెట్టుబడులతో సుమారు 49 వేల పై చిలుకు ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు.. ప్రజలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మార్చి వారు సుదీర్ఘకాలం పనిచేసిన పార్టీలను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు.. కొత్త పాత అనే తేడా లేకుండా కలిసికట్టుగా రానున్న ఎన్నికల్లో విజయం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు

# అట్టహాసంగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం

## - ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు చేయడం శుభ సూచకం
## - కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి





గరిడేపల్లి,జనవరి 24(తెలంగాణ పత్రిక):గరిడేపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి ప్రారంభించారు.కార్యాలయ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, ఎమ్మార్వో బండ కవిత, ఎంపీడీవో సరోజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టు పనిచేస్తారని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని అలాంటి జర్నలిస్టులు తమ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ప్రతి జర్నలిస్టు తన ఉద్యోగాన్ని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.జర్నలిస్టులు సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలన్నారు.ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు రాసే జర్నలిస్టులు వారికి ఒక కార్యాలయం ఉండడం అవసరమని దాని ద్వారా ప్రజలు కూడా తమ సమస్యలను తెలపడానికి వస్తారని అలాంటి కార్యాలయాన్ని ఈరోజు వర్కింగ్ జర్నలిస్ట్ లు ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడారు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి సంద్ర శివ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత,ఎంపీడీవో ఆర్ సరోజ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు, కెవికే ఇంచార్జి నరేష్,ఏఈ గన్న సాయి కృష్ణ,ఏపీవో సురేష్, మాజీ ఎంపీపీ కటకం రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్,బిఆర్ఎస్ నియోజక వర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్,సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు,టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు కీసర నాగయ్య,లయిన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి,మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి,ఎంపీటీసీలు పరమేష్,సందీప్, చాందిమియా,గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్,మాజీ సర్పంచులు కీతారామారావు,బాదే నరసయ్య,త్రిపుర సుధాకర్ రెడ్డి, గుండు రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎంపీ నాగేష్ కి వినతి పత్రాలు



మందమర్రి టౌన్ జనవరి 24(తెలంగాణ పత్రిక)మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని అదేవిధంగా అదిలాబాద్ ఎంపీ నగేష్ ని కలిసి వినతి పత్రాలు ఇచ్చి మందమర్రి మునిసిపల్ ఎన్నికలు జరిగే విధంగా పాలకవర్గం ఏర్పడే విధంగా చూడాలని చెప్పగా వాళ్లు సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ అందుగుల శ్రీనివాస్. కోకానినర్స్ మేడిపల్లి సంపత్. దీవి దీక్షితులు. బండారి సూరిబాబు. మాయా రమేష్. కొంగల తిరుపతి రెడ్డి. ఓ రాజశేఖర్. మద్ది శంకర్. సంజీవరావు. ఆర్ వెంకన్న. ఈశ్వర్. ఓ రాయమల్లు. అఖిలేష్ పాండే. మాయ చంద్రశేఖర్. తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి విద్యార్థుల చదువు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జనవరి 24,తెలంగాణ పత్రిక :కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బేనా మండల్ గోలేటి ఆశ్రమ ఉన్నత పాఠశాల ను గిరిజన సంక్షేమ శాఖా అకాడమిక్ మానిటరింగ్ అధికారి (ఏసీ ఎం ఓ ) పూర్కా ఉద్ధవ్ తనిఖీ చేశారు, ముఖ్యంగా వంద రోజుల కార్యక్రమం లో భాగంగా పదో తరగతి విద్యార్థుల చదువు పైనా ప్రత్యేక ద్రుష్టి పెట్టి అందరు సమన్వయమతో వంద శాతం ఫలితం వచ్చేటట్టు చూడాలని చెప్పారు,తొలత పదో తరగతి క్లాస్ రూమ్ ను సందర్శించి విద్యార్థులు తో ముఖాముకి మాట్లాడి వారికీ పదో తరగతి పరీక్ష కోసం అన్ని విధాలా సిద్దంగా ఉండాలని చెప్పారుఅనంతరం స్టాఫ్ రూములో ఉపాధ్యాయులు తో సమావేశం నిర్వహించి టీచింగ్ డైరి నిర్వహణ రాత్రి సూపర్ వైసింగ్ డ్యూటీ స్లిప్ టెస్ట్ నిర్వహణ విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక చర్య తీసుకోవాలని ఆదేశించారు తదానంతరం రౌట సంకెపల్లి శాటిలైట్ సెంటర్ పాఠశాల సందర్శించి మధ్యాహ్నం భోజనం పరిశీలించి విద్యార్థుల కు కంప్యూటర్ తరగతులు నిర్వహణ గురించి అడిగి తెలుసుకొని విద్యార్థుల కంప్యూటర్ సా మర్థ్యం పరిశీలించారు కార్యక్రమం లో వారి వెంట ఏసి ఆర్ పి రాథోడ్ రవీందర్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాయులు ప్రభాకర్, గణపతి, అనూష, తదితరులు ఉన్నారు,

# నేటి సిద్దిపేట,మెదక్ జిల్లాలలో సన్నాహక సభ విజయవంతం చెయ్యాలి

## - కొలిమి మల్లేశం మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ.



తొగుట, జనవరి24(తెలంగాణ పత్రిక):తొగుట మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా సెక్రెటరీ కొలిమి మల్లేశం మాదిగ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కొలిమి మల్లేశం మాట్లాడుతూమందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7 వన హైదరాబాద్‌లో నిర్వహించబోయే వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతంకు శనివారం 25న మెదక్, సిద్దిపేట జిల్లాల సన్నాహాక సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సన్నాహాక సభను పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు మేధావులు పాల్గొని విజయవంతం చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో దాకాని యాదగిరి, కాసర్ల నర్సింలు మాదిగ, కాసర్లరాజన్న మాదిగ, కాసర్ల రాజు మాదిగ, నరసయ్య మాదిగ, యాసరేని రాజు మాదిగ, దాకని ప్రవీణ్ మాదిగ ఏరోల్ల చంద్రయ్య మాదిగ, దాకని జాని మాదిగ, కాసాల ఎల్లయ్య, మాదిగ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

## - సిసిసి, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ
## - ఎంపియుపిఎస్ ఆర్‌అండ్‌ఆర్ వన్ పాఠశాలలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్ లో సిసిసి, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో ఎంపియుపిఎస్ ఆర్‌అండ్‌ఆర్ వన్ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల కు బాలిక విద్యా ప్రాముఖ్యత అనే అంశంపైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం వ్యాస రచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించినారు. ఈ సందర్భం గా ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్, మాట్లాడుతూ సిసిసి తరఫున ఇలాంటి మంచి కార్యక్రమానికి తమ స్కూలును ఎంపిక చేసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని అన్నారు. సిసిసి కో ఆర్డినేటర్ శ్వేత, నేలమ్మ మహిళ రైతుల పరస్పర సహకార సంఘం కోశాధికారి సుజాత మాట్లాడుతూ జాతీయ బాలిక దినోత్సవంను ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకుంటామని తెలిపారు. బాలికలకు వారి హక్కుల గురించి అవగాహన కల్పించడం, వారి విద్య, ఆరోగ్యం, పోషకాహారం ప్రాముఖ్యత గురించి తెలియజేయడం జరిగింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి జాతర గోడ ప్రతిని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



వేములవాడ, జనవరి 24,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలంలోని నాగయ్యపల్లిలో ఈనెల 28 నుండి జరిగే శ్రీ దుబ్బరాజేశ్వరస్వామి వారి జాతర గోడ ప్రతి (వాల్ పోస్టర్ )ను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ముందుగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ను రాజన్న కండువా కప్పి సన్మానించారు. రెండు రోజులపాటు జరిగే శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి జాతరకు రావలసిందిగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీని ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నాగయ్యపల్లి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బండి కొండయ్య, గుంటి కొమురయ్య, రొండి శేఖర్,బండి రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డను చదివిస్తా.. రేణుక కుటుంబానికి'జాన్'హామీ..



(తెలంగాణ పత్రి) నెల్లికుదురు జనవరి 24: విష జ్వరంతో కన్నుమూసిన బూర రేణుక(37) బిడ్డనుతమ ప్రగతి సేవా సమితి ద్వారా పూర్తి ఖర్చులతో చదివిస్తామని ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల జాన్ ప్రకటించారు.మండలంలోని రాజుల కొత్తపల్లి నిరుపేద కుటుంబానికి చెందిన రేణుక ప్రగతి సేవ సమితి పొదుపు సంఘంలో చేరి 4 నెలలుగా పొదుపు చేస్తోంది.నాలుగు రోజుల క్రితం విష జ్వరంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయింది.ఆమెకు భర్త సూరయ్య ఇద్దరు కూతుర్లు సౌమ్య,సంగీత ఉన్నారు.సమాచారం తెలుసుకున్న జాన్ సంబంధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి, రూ.2000 సహాయం అందజేసి,చిన్న కూతురు ను తమ ప్రగతి సేవా సమితి ద్వారా చదివిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమితి తొర్రూరు క్లస్టర్ మేనేజర్ చెడుపాక వెంకన్న,క్లస్టర్,విలేజ్ కో-ఆర్డినేటర్లు పరశు రాములు, సంధ్య పాల్గొన్నారు.

## వేములవాడలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొని ఒకరి పరిస్థితి విషమం



వేములవాడ, జనవరి 24,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ రాజధాని దాబా (గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర )ముందు శుక్రవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో బైక్ పై ఉన్నటువంటి ఇరువురికి గాయాలయ్యాయి. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. క్షతగాత్రున్ని అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ప్రజా పాలన గ్రామ సభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 24): రాయికోడ్ మండల్ యూసుఫ్ పూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు మరియు రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్ పాల్గొన్నారు ఈ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సూచించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా కృషి చేస్తామన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇందిరమ్మ ఇళ్ళు రేషన్ కార్డులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యూసుఫ్ పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి సంగయ్య ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాజమియా పార్టీ నాయకులు రమేష్ పటేల్ జైపాల్ రెడ్డి మొగులయ్య శేఖర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు






# మాజీ కౌన్సిలర్ శివరాత్రి వెంకటమ్మ - స్వామిలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

### - కాంగ్రెస్ గుండాలు వారి పై దాడి చేయడం అక్రమం- మహిళా పైన విచక్షణ రహితంగా దాడిచేస్తుంటే పోలీస్ అధికారులకు ఫోన్ చేసిన స్పందన లేదు.

నర్సంపేట జనవరి 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నిన్న కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన మాజీ కౌన్సిలర్ శివరాత్రి వెంకటమ్మ - స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి . అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ- బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ శివరాత్రి వెంకటమ్మ - స్వామి దంపతులపై కాంగ్రెస్ పార్టీ గుండాలు నిన్న సాయంత్రం చేసిన హత్యాయత్నం చాలా అమానుషం. గత ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న టైంలో టియుఎఫ్ డీ ఐ సి ఓ ద్వారా మంజూరైన నిధులతో టెండర్లు పూర్తై పనులు చేస్తున్న 20 మంది కాంట్రాక్ట్ అగ్రిమెంట్లను ఇప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి , తన సొంత ఏజెన్సీ కాంట్రాక్టర్లకు ఇప్పించడం పనులు చేయించడం అధికార దుర్వినియోగం. రోడ్డు వేడెల్పులకు బి ఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు సమ్మతమే. రోడ్డు వెడల్పులో భాగంగా శివరాత్రి స్వామి - వెంకటమ్మ గార్ల ఇంటి గోడ కూల్చే కుట్రని చేసి..మున్సిపాలిటీ అధికారుల అనుమతులను మాటలను బేఖాతరు చేసి..కాంగ్రెస్ గుండాలు వారి పై దాడి చేయడం అక్రమం. కాంగ్రెస్ వాళ్లకు ఒక న్యాయం, ఇతరులకు,సామాన్యులకు ఒక న్యాయమా. మహిళా పైన విచక్షణ రహితంగా దాడిచేస్తుంటే పోలీస్ అధికారులకు ఫోన్ చేసిన స్పందన లేదు. ఏ ఒక్క పోలీస్ అధికారి కూడా ఇప్పటివరకు దాడి జరిగిన స్థలానికి రాకపోవడం ఏమిటి? దెబ్బలతో పోలీస్ స్టేషన్కు వెళ్తే..రసీదు ఇచ్చే వారు కూడా కరువయ్యారు పోలీస్ స్టేషన్లో. 15,20 సంవత్సరాల నుంచి ఇలాంటి విచక్షణ రహిత దాడులు,రాజకీయ వాతావరణం నియోజకవర్గంలో ఎప్పుడు లేవు. దెబ్బలతో పోయిన మహిళకు అవమానపరిచే విధంగా ప్రవర్తించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాను. అసైన్డ్ భూములలో గత 30 సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజలను కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులు పెడుతుంటే వారితో సెటిల్మెంట్ చేసుకోవాలని పోలీసులు చెప్పడం హాస్యాస్పదం. ప్రతి ఒక్క పోలీస్ అధికారికి నేను ఫోన్ చేయడం జరిగింది కానీ ఏ ఒక్క పోలీస్ అధికారి నా ఫోను రిసీవ్



చేసుకోలేదు.ఏ ఒక్క కార్యకర్తకు ఎలాంటి నష్టం జరిగిన ఇకపై సహించేది లేదు. దాడి జరిగిన తర్వాత పిటిషన్ తో పోలీస్ స్టేషన్ కి వెళ్తే శివరాత్రి స్వామి గారి ఫ్యామిలీ ని బయట నిలబెట్టి మొదట స్టేషన్లోకిబీ కాంగ్రెస్ వాళ్ళని పిలిపించి వారితో మంతనాలు జరిపి కుట్రలు చేసి ఎమ్మెల్యే గారి జెసిబి డ్రైవర్తో ఎస్సీ ఎస్టీ కేసు పెట్టడం జరిగింది. డ్రైవర్ తో శివరాత్రి స్వామికి ఏమి సంబంధం? ఆ డ్రైవర్ కుల గోత్రాలు అతనికి ఎలా తెలుస్తాయి. దాడి చేసిన వారిని వదిలేసి దెబ్బలు పడిన వారి పైన ఉల్టా కేసు పెట్టడం నర్సంపేట పోలీసులకు మాత్రమే చెల్లుతుంది... కాంగ్రెస్ నాయకులు పోలీసులు కలిసి నర్సంపేటలో కబ్జాలకు కమిషన్లకు ,వసూళ్లకు వాటాలకు,పాల్పడుతూ అరాచకాలను సృష్టిస్తున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ఎస్ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డిగారు, ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ గూగులోత్ రామస్వామినాయక్ గారు, క్లస్టర్ బాధ్యతలు బండి రమేష్ ,కౌన్సిలర్ దేవోజు సదానందం ,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు ,పట్టణ యూత్ అధ్యక్షులు రాయిడి దుష్యంత్ రెడ్డి, యూత్ పార్టీ కార్యదర్శి నాయిని వేణు చంద్ ,మరియు వార్డు అధ్యక్షులు బిరం నాగిరెడ్డి,సంపంగి సాలయ్య,మద్దెల సాంబయ్య,పైసా ప్రవీణ్,చుక్క అనిల్, పల్నాటి సాంబయ్య ,బాబు,ఎండి ఇర్ఫాన్,మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి, మాదాపూర్ గ్రామాల్లో గ్రామసభ లో రసభసా

యాదాద్రి జిల్లా తుర్కపల్లి, జనవరి 24 (తెలంగాణ పత్రిక) :తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు, మాదాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ రసభసగా మారింది. అర్హులకు కాకుండా అనర్హులకు జాబితాలో పేర్లు రాశారని, అధికారులపై గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేయకుండా భూమిలేని ప్రతి కుటుంబానికి పథకాన్ని వర్తింపజేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో, కుల సర్వేలో అనేకమార్లు దరఖాస్తు చేసుకున్న కానీ దరఖాస్తులకే పరిమితమైతుంది కానీ పథకాలు రావడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న తమ పేరు లిస్టులో లేదని గ్రామస్తులు మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేశారు కానీ తమ పేరు లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు దరఖాస్తు చేసుకోండి పరిశీలన చేసి ఇస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు తిరిగి దరఖాస్తులు చేసుకున్నారు. వాసాలమర్రి, గంధ మల్ల, ములకలపల్లి,



రుస్తాపూర్, పల్లె పహాడ్, మోతీరామ్ తండా గ్రామాల్లో గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయి. నాలుగు రోజులపాటు జరిగిన గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, రెవిన్యూ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సంరక్షణ లెవెల్ రిసోర్స్ శిక్షణ శిబిరం

# నిర్వహించిన జిల్లా ఉప వైద్య అధికారి





ఏటూరునాగారం(ములుగు) తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము సమావేశ మందిరంలో, ఈరోజు పాఠశాలల పిల్లల ఆరోగ్యం మరియు సంరక్షణ కార్యక్రమం మీద మండల్ లెవెల్ రిసోర్స్ పర్సన్స్ కు శిక్షణ శిబిరం నిర్వహించారు. శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ మరియు విద్యాశాఖ సంయుక్తంగా పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన సేవలు మరియు అవగాహన కార్యక్రమాల ద్వారా పాఠశాలల విద్యార్థులకు శారీరకపరంగా మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందించి భవిష్యత్తులో సమాజానికి విలువలతో కూడిన విద్యార్థులను అందించాలని కోరారు. ఈ శిక్షణలో పోషణ వ్యక్తిగత పరిశుభ్రత పారిశుద్ధ్యము లింగ సమానత్వము మానసిక ఆరోగ్యము హింస మరియు కౌమార దశలో మార్పులపై ఆరోగ్య సిబ్బందికి మరియు విద్యాశాఖ టీచర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ తర్వాత మండల స్థాయిలోని అన్ని పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని మండల శిక్షకులకు, జిల్లా పిల్లల ఆరోగ్యం వ్యాధి నిరోధక టీకాలు మరియు ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్. రణధీర్ శిక్షకులకు తెలిపారు. ఆరోగ్య సిబ్బందికి మరియు ఉపాధ్యాయులకు ఆర్. బి . ఎస్. కే డాక్టర్. శ్రీలత, నవీన్, ఉపాధ్యాయులు ఎస్.కె దహమూద్ మహేష్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్ పూర్ణ సంపత్ రావు, దుర్గారావు, వెంకట్ రెడ్డి, సురేష్ బాబు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షకులు మరియు జిల్లాలోని పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం డీఎస్పీ చంద్రబాబును,డాక్టర్ సంఘమిత్ర,ఎస్సై రతీష్

తెలంగాణ పత్రిక:జనవరి 24: ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ సింగారం గ్రామంలో ఆళ్లపల్లి పోలీస్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రబాను మాట్లాడుతూ చలిలో ఉదయాన్నే ప్రభుత్వ వైద్య సిబ్బందితో ప్రయాణం చేసి ఆళ్లపల్లి పోలీస్ ఎస్సై రతీష్ కుమార్ ఆధ్వర్యంలో సింగారం గ్రామానికి చేరుకొని అక్కడ మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేసి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని మందుల పంపిణీ అక్కడున్న కుటుంబాలకు నిత్యవసర సరుకులు దుప్పట్లు దోమతెర యువతకు క్రికెట్ కిట్టు వాలీబాల్ కిట్టు అందించడం జరిగిందని తెలిపారు ఆళ్లపల్లి మండలంలోని ప్రతి గ్రామంలో డాక్టర్ సంఘమిత్ర ఆధ్వర్యంలో ఎక్కువ శాతం హెల్త్ క్యాంపులు పెట్టి ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ వచ్చిన రోగులతో చిరాకు పడకుండా వైద్యం అందిస్తున్నారని తెలిపారు ప్రజల రక్షణే మా దేయమని ప్రజలకు అందుబాటులో ఉంటూ యువత చెడు దారిలో నడవకుండా అవగాహన కల్పిస్తూ పోలీస్ సిబ్బంది సహకారం అందిస్తుందని తెలిపారు నక్సలైట్లకు ఆశ్రమం కల్పించి వారికి సహాయం చేయకూడదని తెలియజేశారు గంజాయి తోటలు వేయకుండా చూసుకోవాలని కొత్త వారు ఎవరైనా వస్తే పోలీస్ సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలని తెలిపారు బైకు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి పోవాలన్నారు యువత చెడు దారిలో నడవద్దని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అవకాశాలు



ఇస్తుందని మంచిగా చదువుకొని ముందుకు వెళ్లాలన్నారు తల్లిదండ్రులు పిల్లల మీద ఎన్నో ఆశలు పెట్టుకొని వారికి బాధ వచ్చిన చెప్పుకోకుండా బాధపడుకుం చదివిస్తుంటారని తెలిపారు వారి కళ్ళల్లో ఆనందం చూడాలంటే వారికి సహకారంగా ఉంటూ ఉన్నత చదువులు చదువుకొని మంచి దారిలో నడవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో.డాక్టర్ శరత్ చంద్ర,ఏ ఎస్ఐ వెంకటరెడ్డి,హెచ్ సి కృష్ణమూర్తి,చంద్రశేఖర్,పిసిఎస్ ఉపేందర్,శ్రీనివాస్,ఏఆర్ ఎస్సై లక్ష్మణ్, హెల్త్ ఏడాక్టర్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియల్ పార్వతి,హెల్త్ అసిస్టెంట్ నరేష్,శ్రీధర్ బాబు,ఏఎన్ఎం సుగుణ,ఆశా వర్కర్స్,గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు,యువత తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24:ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వరరావు సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆర్టీఏ కార్యాలయం నుంచి వర్ని చౌరస్తా వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంవీఐలు కిరణ్ కుమార్, రాహుల్ కుమార్, ఐదో టోన్ ఎస్సై గంగాధర్, లక్ష్మయ్య పాల్గొన్నారు

## శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయ వైస్ చైర్మన్ భీమన్న కి ఘన సన్మానం



తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 24) రాయికోదు మండలం యూసుఫ్ పూర్ గ్రామంలో శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయం రాయికోడ్ వైస్ చైర్మన్ గా ఎన్నుకోబడిన భీమన్నను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి సంగయ్య ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాజామీయా(మాజీ సర్పంచ్ ) మరియు సీనియర్ నాయకులు రమేష్ పటేల్ చంద్రశేఖర్ రెడ్డి బక్కారెడ్డి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు

## చైర్ పర్సన్ ఆధ్వర్యంలోమున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ...



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 24 ): పురపాలక సంఘం చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్హా పాటిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చైర్ పర్సన్ నివాస గృహంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరైహా కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పాలక సంఘం చైర్పర్సన్ కౌన్సిల్ సభ్యుల పదవి కాలం ముగుస్తున్నందున. కార్మికులకు చీరలు దుస్తులు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత గోపాల్. కౌన్సిలర్లు విద్యాసాగర్ రెడ్డి,ఆకుల శివకుమార్, ఇంద్ర మోహన్ గౌడ్, ప్రకాష్, సాతాని శ్రీశైలం, సత్యం, గంధిగె రాజు,వాదోని చంద్రశేఖర్, బరాడి శివ, తదితరులు పాల్గొన్నారు

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి...




తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్టుచేసి ఈ ఘటన పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం. పిట్లం మండలకేంద్రంలో పాత అశోక్ దాబా హెూటల్ కొందరు వ్యక్తులు పేకాడుతున్నట్లు సమాచారం అందంతొ ఈమేరకు పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. అక్కడ పేకాడుతున్న తొమ్మిది వ్యక్తులను అరెస్టుచేసి వారి నుంచి రూ.5650 నగదు, పది సెల్ఫోన్లు, రెండు బైక్ లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు.

## మందమర్రి జిఎం తో క్యాలెండర్ ఆవిష్కరణ

మందమర్రి టౌన్ జనవరి 24(తెలంగాణ పత్రిక ) మందమర్రి డివిజన్ జిఎం దేవేందర్ శుక్రవారం మందమర్రి జిఎం కార్యాలయంలో సింగరేణి ఎస్సీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డివిజన్లో కార్మికులంతా కృషిచేసి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం వెంకటేశ్వర్లు, ఐ ఈ డి రాజన్న, శ్యాంసుందర్ పీఎం, ముల్కల రాజలింగు పాల్గొన్నారు. అలాగే వీరితోపాటు ఎస్సీ అసోసియేషన్ మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు దాసరి సుదర్శన్, కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి వాసాల శంకర్, భూపెల్లి కనకయ్య, ఏరియా కార్యదర్శి వై శ్రీనివాస్, పోషన్న, శనిగారపు రాజేష్, దాసరి ఎల్లారం, నాయిని శంకర్, రాజేందర్, పులిపాక సంపత్ లు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ నాయకులు



కేసముద్రం ప్రతినిధి, జనవరి 24( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు ఎంపీ, వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కేసముద్రం మండల బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రవిచంద్ర పుట్టిన రోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రమోహన్, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీ ముదిరాజ్ రవిచంద్ర పారిశ్రామిక రంగంలో ఉన్నతమైన స్థానంలో ఉండి పేద ప్రజలకు అండగా ఉంటూ తాను సంపాదించిన దాంట్లో పేద ప్రజలకు సహాయం చేస్తూ పారిశ్రామిక రంగంలో కొన్ని వేల కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. అలాగే బి ఆర్ ఎస్ పార్టీని అన్ని విధాల అండగా ఉంటూ పార్టీని అభివృద్ధి చేస్తూ పార్టీ కార్యకర్తలకు చేదోడువాదోడుగా ఉంటూ ఎవరు ఏ ఆపద వచ్చిన తన తలుపు తడితే సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, మోడం రవీందర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, కాంపాటి మహేందర్, కొమ్ము రాహుల్, పందుల సంజీవ, రామడుగు శ్రీనివాస్, తోనుపు నూరి జగదీష్, భాను తార సింగ్, వంగాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క లాగా పనిచేస్తూ జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తాం

## మంత్రులు కొండ సురేఖ, సీతక్క




ఏటూరునాగారం(మేడారం) జనవరి24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా అభివృద్ధి కోసం సమ్మక్క సారలమ్మలా పనిచేస్తామని, మల్లంపల్లి గ్రామ ప్రజల సుదీర్ఘ 10 సంవత్సరాల పోరాట ఫలితంగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేశారని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

మల్లంపల్లి మండలం గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో శుక్రవారం, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, డి సి సి బి చైర్మన్ మార్నేని రవీందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పోరాటాలతోని సమస్యలు పరిష్కారం అవుతాయని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సైతం సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ ప్రజల కల సోనియాగాంధీ నెరవేర్చారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం మంత్రి సీతక్క తాను సమ్మక్క సారలమ్మ లాగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలు అమాయకులు కారని గతం ప్రభుత్వంలో నాయకులు మోసపురమైన వాగ్దానం ఇవ్వడం తోనే రాష్ట్ర ప్రజలు మా ప్రభుత్వం ఏర్పాటుకు పట్టం కట్టారని అన్నా రు. రానున్న రోజులలో ములుగు జిల్లా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 10 సంవత్సరాల మల్లంపల్లి ప్రజల సుదీర్ఘ పోరాటన్ని గుర్తించి ముఖ్యమంత్రి మండలం ఏర్పాటు చేశారని, శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇచ్చిన హామి అని అన్నారు. మల్లంపల్లి గ్రామాల ప్రజల సమిష్టి పోరాట ఫలితంగానే మండల ఏర్పాటు జరిగిందని, రానున్న రోజులలో మల్లంపల్లి మండలంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను ఎన్నటికీ మర్చిపోలేదని ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు. నూతన మండల పరిధిలోని ఉమర్ ఖాన్ భూములకు సంబంధించిన విషయంలో జిల్లా కలెక్టర్ తో చర్చించి అర్హులైన పేదలకు భూమి పట్టాలను చేస్తామని అన్నారు. మండలం లోని అన్ని గ్రామాలలో పలు రకాల పంటలు పండిస్తున్న రైతులకు రెండు పంటలు పండించే విధంగా సాగునీరు అందజేస్తామని, మండలంలో మార్కెట్ యాడ్ కోసం ఎంపీ ఫండ్ నుండి 50 లక్షలు కేటాయించాలని మంత్రి సీతక్క ఎంపి బలరాం నాయక్ ను కోరారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామసభలను ఏర్పాటు చేశామని, కొందరు కావాలనే అలజడి సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతు సాగు చేసుకునే భూములకు కాకుండా పలు రకాల భూములకు రైతుబంధు అందజేశారని, అలాంటి పరిస్థితి తిరిగి రాకుండా నిజమైన రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేయడంతో పాటు రైతుభరోసా ఇస్తామని అన్నారు. గత ప్రభుత్వం మహిళలు అభయహస్తం కింద పొదుపు చేసుకోగా పావుల వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి మహిళల రుణాలను పలు పథకాలకు వాడకం అట్టి డబ్బులు నేటి ప్రభుత్వం చెల్లిస్తున్నదని, మాట ఇస్తే తప్పకుండా మరో రెండు పథకాలను అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నదని, మల్లంపల్లి మండలాన్ని జేడి మండలం గా నామకరణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ఎమ్మార్వో విజయభాస్కర్, పిఏసిస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, మల్లంపల్లి జాక్ చైర్మన్ గోల్కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ప్రజాపాలన గ్రామసభ

## భారీ సంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలు





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 24 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎంపీడీవో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ ప్రజా పాలన గ్రామసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలలో మూడు పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాల ఎంపిక చేసిన విధానం గురించి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తెలిపారు తధానంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ పథకాలకు అర్హులైన వారి జాబితాను గ్రామ ప్రజలకు వివరించారు అదేవిధంగా ఈ పథకాల కొనసాగింపుకు ఈ జాబితా ఆరంభం మాత్రమేనని ఈ జాబితాలో పేరు రానివారు ఆందోళన చెందనవసరం లేదని వారు ఈ గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు గ్రామ సభలో వెలువరించిన జాబితాలో అనర్హులు ఎవరైనా ఎంపికైనట్లయితే వారి వివరాలను సూచించాలని అర్హులైన రాని వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు తధానంతరం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హుల జాబితాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కోసం గ్రామ ప్రజలకు వివరించారు. తధానంతరం ఈ మూడు పథకాలకు అర్హులుగా ప్రకటించిన జాబితాను తప్పుల తడకగా వర్ణించిన గ్రామ ప్రజలు అధికారులు అడగగా ప్రజా పాలన గ్రామ సభ లో రైతు భరోసా కు ఎన్నికైన లబ్ధిదారుల వివరాలను మచ్చుకైనా ప్రస్తావించకపోవడం కొసమెరుపు ఈ గంభీరావుపేట మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న ప్రజా పాలన గ్రామసభలో మూడు పథకాల గురించి వాటికి సంబంధించిన అర్హులైన జాబితాలను అధికారులు వివరిస్తున్నారు కానీ రైతు భరోసా పథకం యొక్క లబ్ధిదారుల గురించి ప్రస్తావించకపోవడంపై రైతులలో పలు అనుమానాలకు, ఆందోళనలను ఒకపక్క రేకెత్తిస్తున్నదన్నా మాట వాస్తవం. ఈ ప్రజాపాలన గ్రామసభలు జరిగిన ఉదాంతాన్ని బట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి రైతు ఖాతాలలో ఒక్క ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున జమ చేస్తుందో ? లేదో ? అనే విషయంలో రైతులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తూ... వేచి చూడాల్సిందే అని అంటున్న రైతులు. ఈ నాలుగు పథకాల అర్హుల జాబితాలో చాలా డొల్లతనం ఉన్నది అంటున్న ప్రజలు. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో అంతకంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి పొందిన , లబ్ధిదారులనే మళ్లీ మళ్లీ వారినే లబ్ధిదారుల జాబితాలో ఎంపిక చేయడం దురదృష్టకరం గత ప్రభుత్వాలు లబ్ధి పొందిన వారి జాబితా ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం ఉన్నా? ప్రజలనే సూచించాలని అనడం, కలిసి ఉంటున్న వారి మధ్య గొడవలకు తెర తీయడమేనని ప్రజలు వాపోతున్నారు. ఈ అధికారులు ఎందుకు ఉన్నారని మరోపక్క ప్రశ్నిస్తున్నారు?. ఈ కారణాలన్నింటికీ ప్రభుత్వ ఉన్నతాధికారుల, అధికారుల విశ్వసనీయత లోపం వలననే జరుగుతుందని వాదిస్తున్న ప్రజలు. ఈ గంభీరావుపేట మండల కేంద్రంలో నివసిస్తున్న ప్రజలందరికీ ఎంతో అర్హులై ఉండి సంక్షేమ ఫలాలు పొందవలసిన నిరుపేదలందరికీ ఈ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందని ద్రాక్షలా మారిందనే విమర్శలు కూడా విస్తారముగా వినిపిస్తున్నాయి. అధికారుల అండదండతో అన్ని రంగాలలో ఆర్థికంగా స్థిరపడ్డ వారికే ఈ పథకాలన్నీ అంటగడుతున్నారని, అర్హులైన వారందరినీ అనర్హులుగా చిత్రీకరిస్తున్నారని, నిరుపేదలకు చెందాల్సిన పథకాలను నీరుకారుస్తున్నారని మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు, మరో ప్రక్క నిరుపేద ప్రజలు విమర్శిస్తున్నారు. ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గత ప్రభుత్వం హయాములో ప్రజలకు జరిగిన అన్యాయాలకు అడ్డుకట్ట వేస్తూ నిజమైన లబ్ధిదారుల ఎంపికకు శ్రీకారం చుట్టాలని, అలా ఎంపిక చేయని అధికారులపై, చట్టపరమైన కఠినమైన చర్యలకు ఉపక్రమించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మండల మరియు గ్రామ అధికారులు మాజీ ఎంపిటిసిలు వార్డు మెంబర్లు ప్రజలు తదితరులు ఉన్నారు

## డ్రైవర్లను గౌరవించాలి -ఎం వి ఐ శ్రీనివాసరావు



తెలంగాణ పత్రిక ఖమ్మం:సత్తుపల్లి (జనవరి 24)విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లను ప్రయాణికులు గౌరవించాలని ఆయన కోరారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితంగా ఉండాలంటే డ్రైవర్లు అప్రమతంగా ఉండటం వలన ప్రయాణికులు గమ్యానికి చేరుతున్నారు వాళ్లు అప్రమత్తంగా ఉండటం వలన ప్రమాదాలు సంభవించడం లేదు వాళ్లు కునికి నిద్ర లేకుండా కీలక పాత్ర పోషిస్తున్నారు దీనివలన ప్రమాదాలు నివారణలో భాగంగా అతను విధి నిర్వహణలో ఉన్న ప్రమాదాలు జరగకుండా ఉన్న డ్రైవర్లను అబ్దుల్ గఫార్ ను మెకానిక్ అమర్నాథ్ మహేంద్ర ను ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తో అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, టి ఐ త్రీ సుబ్బారావు, కాంతారావు, బాలస్వామి, ఈడబ్ల్యుబి మెంబర్స్ సైదా రెడ్డి, పద్మావతి, ఏడీసీలు, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి ప్రజపాలన గ్రామసభను అడ్డుకున్న గ్రామస్తులు

### అధికారులకు బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన, ప్రజా పాలన గ్రామసభను అడ్డుకున్న, బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార బలంతో.. ఇందిరమ్మ కమిటీ, కొంత మంది అధికారులు లబ్ధిదారుల ఎంపిక విషయంలో, సమగ్రమైన విచారణ జరిపించలేదని, కేవలం ఒక వర్గం పార్టీకి సంబంధించిన వారికే లబ్ధిదారుల ఎంపిక జాబితాను తయారు చేశారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో బంధువులకు, కుటుంబ సభ్యులకు అర్హత కల్పిస్తూ.. జాబితాను తయారు చేయడం జరిగిందన్నారు. ఇది వీరి అవినీతికి నిజస్వరూపాన్ని కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్నాయి. ఇట్టి విషయాలపై గ్రామ సభ అధికారులకు బిజెపి, బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో, ప్రత్యేక అధికారికి, నోడల్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి మళ్ళీ వెళ్లి, పారదర్శకంగా సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొయ్యడి సైదులు, మేరెడ్డి సురేందర్, బత్తుల రమేష్, హుస్సేన్, దేవేందర్, అశోక్, శేఖర్, అనిల్, శ్రీకాంత్, హరీష్, రాజు, మల్లయ్య, వెంకన్న, ఉపేంద్ర, ఈశ్వరి, సునీత, రమా, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు భారం కాదు భవితకు సోపానం:అదనపు కలెక్టర్ గంగాధర్

### ఆడపిల్లలు పట్టుదలతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలి:డీసీపీ లక్ష్మి నారాయణ




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 24 : ఆడపిల్లలు భారం కాదు భవితకు సోపానం అని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం,అలాగే బేటీ బచావో – బేటీ పడావో పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు.డీసీపీ తో కలిసి అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్ జ్యోతి ప్రజ్వలన గావించి, మిషన్ శక్తి – సామర్థ్య (మహిళా సాధికారత కేంద్రం) పోస్టర్లను ఆవిష్కరించి, జాతీయ బాలికా దినోత్సవ నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రథమంగా జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.బాలికలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను అధిగమించి, జీవితంలో అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.భ్రూణ హత్యల నిర్మూలనకు పుట్టిన ఆడబిడ్డకు రక్షణ కల్పించేందుకు పీసీపీఎన్డీటీ యాక్ట్ ఉందని,ఎవరైనా సరే లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తూ బాలికల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని,ఆడపిల్లకు మెరుగైన విద్యను అందించటం కోసం కేజీబీవీలు ఉన్నాయని అన్నారు.అదే విధంగా బాలికల రక్షణార్థం బాల కార్మిక చట్టం, పోక్సో యాక్ట్,బాల్య వివాహాల నిషేధ చట్టం,వరకట్న నిషేధ చట్టం,గృహ హింస చట్టం ఉందని, ఒకవేళ ఎవరైనా ఈ చట్టాలను అతిక్రమిస్తే జామీను లేకుండా క్రిమినల్ కేసులు నమోదవుతాయని,పని ప్రదేశంలో మహిళలు లైగింక వేధింపులకు గురికాకుండా మహిళా సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పనిచేసే చోట మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మహిళలు (లేదా) బాలికలకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ఈ సఖి కేంద్రాలు కృషి చేస్తున్నాయని,ఏదైనా సమస్య ఉంటే 1098 సహాయక నంబర్ లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు బాలలను, బాలికలను సమనత్వంతో చూడాలని, ఆడపిల్లల చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మాన్పించవద్దని,వారికి ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించి, గొప్ప స్థానంలో నిలబెట్టాలని కోరారు. అనంతరం డీసీపీ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ..ఆడపిల్లలు శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు ఎవరెస్ట్ శిఖరాన్ని కూడా అధిరోహిస్తున్నారని అన్నారు ఆడపిల్లలు పట్టుదలతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని, ఎవరిపై కూడా ఆధార పడకుండా ఆర్థిక స్వతంత్రత కలిగి ఉండాలని తెలిపారు.అనంతరం జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన, ఆటల పోటీలు, తదితరాల్లో పాల్గొని, గెలిచిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు.అంతకుముందు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు చేసిన నృత్య ప్రదర్శనలు, పాడిన పాటలు, పద్యాలు, ఇచ్చిన సందేశాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె నరసింహారావు మాట్లాడుతూ..ఆడపిల్లలని పుట్టనిద్దాం బతకనిద్దాం.ఎదగనిద్దాం.చదువునిద్దాం అనే నినాదంతో పనిచేయాలని సంక్షేమ శాఖ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జెడ్పి సీఈవో శోభారాణి,డీపీఓ సునంద. జిల్లా ఆశా ప్రోగ్రాం కోఆర్డినేటర్ వీణ. సత్యవతి సీడీపీఓలు,ఐసీడీఎస్ సూపర్వైజర్ లు,పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## పదేండ్ల బిఆరెస్ పాలనలో ఒక్క ఇల్లు,ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

### -మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్



మంచాల జనవరి 24 (తెలంగాణ పత్రిక):-కాంగ్రెస్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని పదేండ్లలో ఒక్క ఇల్లు కట్టని,ఒక్క రేషన్ కార్డు ఇవ్వడానికి చేతకాని నాయకులు నీతులు మాట్లాడుతున్నారని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు.శుక్రవారం ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య,దాసరమోని రమేష్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావలి బుగ్గరాములు,ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం,500 కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్లలోపు వారికీ ఉచిత కరంటు ఇస్తుందని అన్నారు.రైతులకు చరిత్రలో నిలిచిపోయే విధంగా రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న వారికీ రుణమాఫీ జరిగిందని అన్నారు.సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తుందని ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచడం జరిగిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 చొప్పున కేటాయించడం జరింగిందని,అర్హులందరికీ ఇండ్లు రేషన్ కార్డులు వస్తాయని అన్నారు.పదేండ్లలో ఒక్క ఇల్లు ఇవ్వని వారు ఒక్క రేషన్ కార్డు ఇవ్వని వారు రాజకీయ లబ్ది కోసం ప్రజలను గందరగోళ పరిచే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఈ ప్రభుత్వం రైతులకు ఎకరాకు 12000 రూపాయలు రైతు భరోసా ఇస్తుందని అని అన్నారు.అదే విధంగా భూమిలేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ భరోసా పేరుతో సంవత్సరానికి 12000 రూపాయలు ఆర్థిక సాయం చేయబోతుందని అన్నారు.రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలతో మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రజా పాలనలో కొనసాగుతుందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ,కంబాలపల్లి బుగ్గరాములు,మార బౌరమ్మలక్ష్మణ్,జిలమోని శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్,కోరే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ -టిడబ్ల్యూటియునూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కొమురంభీమ్ ఆసిఫాబాద్ రెబ్బన జనవరి 24, తెలంగాణ పత్రిక :ఆసిఫాబాద్, రెబ్బేనా మండలంలోని వివిధ ఆశ్రమ పాఠశాలల్లో తెలంగాణా గిరిజన ఉపాధ్యాయులు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ పి జి హెడ్ మాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పూ ర్కా ఉద్ధవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ 2025 ను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులచే ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులకు క్యాలెండర్లు పంపిణీ చేపట్టడం జరిగింది తొలత ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల గోలేటి , యందు ప్రధానోపాధ్యాయులు రవీందర్ మరియు రెబ్బేనా మండల సంఘం సభ్యులు బానోత్ నాగేష్, గుగ్లోత్ గోపాల్ మోహన్ అజ్మీరా ప్రభాకర్ అజ్మీరా గణపతి గుగ్లోత్ అనూష ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బందికి క్యాలెండర్ లు అందచేయడం జరిగింది తదానంతరం రౌట సంకెపల్లి , ఆశ్రమ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు బోగారపు శంకర్ ఆధ్వర్యం లో పాఠశాల సిబ్బందికి తెలంగాణా రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం డైరీ,క్యాలెండర్ అందచేశారు కార్యక్రమం లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## " నేషనల్ ఓటర్స్ డే "వ్యాస రచన పోటీలు



ఏటూరునాగారం జనవరి24 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: సందర్భంగా ఈరోజు 24.01.2025 నాడు ఏటూరునాగారం మండల స్థాయిలో జెడ్పి హెచ్ ఎస్ ఏటూరునాగారం పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో జెడ్పి హెచ్ఎస్ రామన్న గూడెం పాఠశాల విద్యార్థునిలు కె. శుష్మ శ్రీ 9 వ తరగతి ప్రథమ స్థానం, గార రక్షిత 10వ తరగతి తృతీయ స్థానం, మరియు జెడ్పి హెచ్ ఎస్ ఏటూరునాగారం పాఠశాల విద్యార్థిని జి. మణి దీపిక ద్వితీయ స్థానాల్లో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనారు.ఎంపికైన విద్యార్థులకు ఏటూరు నాగారం మండల విద్యా శాఖ అధికారి కొయ్యడ మల్లయ్య ప్రశంశ పత్రాలు అందచేశారు.ఈరోజు కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యా పాల్గొన్నారు.

## ప్రతి పథకాన్ని ప్రజలకు అందిచడమే కాంగ్రెస్ లక్ష్యం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక జనవరి 24)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ జాగిరి వెంకటేష్, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేసే పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుంది ఇచ్చిన ఆరు హామీలు ప్రజా పాలనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలు తో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముందుకు తీసుకువెలుతుందని అన్నారు ప్రజా సమస్యలపై పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం,నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం, మరియు చొప్పదండి నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## ఒరిస్సా పిల్లలకు విద్య బోధన



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 24::ర్యాలగూడ కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో ఇటికబట్టిలో పనిచేస్తున్న ఒరిస్సా కార్మికుల పిల్లలు విద్యకు దూరము ఉండడం చూసి ఇటుక బట్టి యాజమాన్యం మేరావత్ సైదా నాయక్‌తో మాట్లాడి ఒక ట్యూటర్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు నోటుబుక్కులు పలకలు అందజేసి ఒక రూములో చదువు చెప్పించడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రుల తల్లిదండ్రులు ఎంతో సంతో షాన్ని వెలిబుచ్చారు.ఎంఈఓ లావూరి బాలు,సిఆర్పిలు నాగేందర్, గోవర్ధన్ ఒరిస్సా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సముచిత స్థానం కల్పిస్తా..

### గుట్టయ్యకు పిసిసి మహేష్ గౌడ్ హామీ..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 24: త్వరలో చేపట్టే నియామకాలలో సముచిత స్థానం కల్పిస్తామని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తమకు హామీ ఇచ్చినట్లు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ తెలిపారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో శుక్రవారం మహేష్ గౌడ్ ను కలిసి పార్టీ కమిటీ లో,లేనిపక్షంలో నామినేటెడ్ పదవులలో తనకు అవకాశం కల్పించాలని అభ్యర్థించినట్లు తెలిపారు. తాను 15 సం.లుగా బీసీ నేతగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశానని,ఎలక్షన్లలో భువనగిరి పార్లమెంటు ఇన్చార్జిగా పార్టీకి విజయం చేకూర్చినట్లు,కిసాన్ రాష్ట్ర నేతగా రైతుల సమస్యలపై పోరాడిన తీరును పీసీసీ అధ్యక్షుని దృష్టికి తీసుకువెళ్లానన్నారు.అంతకుమునుపు మహేష్ గౌడ్ ను సత్కరించినట్లు చెప్పారు.

# ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి

### సూర్యాపేట సబ్ జడ్జి ఫర్వీన్ కౌసర్



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 24 ఆటలలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు కూడా క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని సూర్యాపేట సబ్ జడ్జ్ ఫర్వీన్ కౌసర్ అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం సూర్యాపేట శ్రీ వెంకటేశ్వర కళాశాల క్రికెట్ మైదానంలో న్యాయవాదుల క్రికెట్ పోటీల సందర్భంగా ఆమె బ్యాటింగ్ చేసి ప్రారంభించి మాట్లాడారు. క్రీడల వలన శారీరక దారిద్యంతోపాటు దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందని, ఫిట్నెస్ కూడా బాగా ఉంటుందని చెప్పారు. నిత్యం కోర్టులలో కేసులు, వాదనలు అంటూ తమ వృత్తిలో బిజీగా ఉండే న్యాయవాదులు రిలాక్సేషన్ కోసం అప్పుడప్పుడు ఆటలు ఆడుతూ ఉండాలని ఆమె సూచించారు. న్యాయవాదుల క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి లింగయ్య టీం గణతంత్ర దినోత్సవ సందర్భంగా న్యాయవాదుల ఆటల పోటీలు గత నాలుగు రోజులు నిర్వహిస్తున్నారు. సూర్యాపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర కళాశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో మొదటగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి లింగయ్య క్రికెట్ జట్టు ప్రథమ స్థానం సంపాదించి విజేతగా నిలిచింది. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆటగాళ్లుగా నాలుగు టీములు ఏర్పడి ఈ క్రికెట్ పోటీలు ఆద్యంతం రసవత్తరంగా, ఆసక్తికరంగా జరిగాయి. మొదటి మ్యాచ్ లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది దప్పు మల్లయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి లింగయ్య జట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో కొంపెల్లి లింగయ్య టీం విజేతగా నిలిచింది. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది నూకల సుదర్శన్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ జట్ల మధ్య జరిగిన పోటీలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ జట్టు విజేతగా నిలిచి ఫైనల్ కు దూసుకెళ్లింది. ఫైనల్ మ్యాచ్ లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవిందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి లింగయ్య జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో కొంపెల్లి లింగయ్య జట్టు విజేతగా నిలిచి ప్రథమ స్థానం సంపాదించింది. పోటీ మొదటి నుంచి చివరి వరకు ఆసక్తికరంగా కొనసాగింది. విజేత టీం లో బ్యాట్స్మెన్, బౌలర్లు, ఫీల్డర్లు సమిష్టిగా రాణించడంతో ప్రత్యర్థి టీం ను తక్కువ స్కోరుకు కట్టడి చేసి మొత్తం 10 ఓవర్ల మ్యాచులో 8 ఓవర్లలోనే టార్గెట్ సాధించి కొంపెల్లి లింగయ్య టీం విజయ దుందుభి మోగించింది. మొత్తానికి శుక్రవారం న్యాయవాదుల క్రికెట్ పోటీలు సుహృద్భావ వాతావరణంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా కొనసాగాయి.

## "భూభారతి భూ చట్టాలు" అనే అంశంపై జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలి

### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకటరెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) జనవరి 24: తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి భూ చట్టాలు అనే అంశంపై రేపు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐలు ఆధ్వర్యంలో జరిగే సెమినార్ కు హాజరై జయప్రదం చేయాలని ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు.భువనగిరిలో పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది భూభారతి భూ చట్టాలు అనే అంశానికి భూచట్టాల నిపుణులుఎం సునీల్,ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి లు, హాజరవుతున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ను తీసుకువచ్చి అనేక సమస్యలు వచ్చాయని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ధరణి స్థానంలో "భూభారతి" అనే పేరు పెట్టి, ధరణి లో వచ్చిన సమస్య లు పునరావతం కాకుండా మార్పులు తీసుకురావడం జరిగిందని కొత్తగా వచ్చిన ప్రభుత్వం అంటుంది.చట్టం పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని రేపు జరిగే సెమినార్ కు న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వసోమయ్య,పాల్వంచ జగతయ్య,తడక మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్,సీసా శ్రీనివాస్ చింతల రాజశేఖర్ రెడ్డి,కోశాధికారి బొడ్డు కిషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక పారాధర్శకంగా జరగాలి

### -అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి-(తెలంగాణ పత్రిక) జనవరి 24:- నిజామాబాద్ 28వ డివిజన్ గాజుల్ పేట ప్రజాపాలన వార్డ్ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ. హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గనికి సంవత్సరానికి 3500 ఇండ్లు ఇస్తామని మొదటి విడుత కింద జాగా ఉన్న లబ్దిదారులకు 5లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు. డివిజన్ల వారిగా జరిగే లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చినజాబితాలో అవకతోవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని వాటిని వార్డు సభలో అధికారులు, కమిటీ సభ్యులు సరి చేయాలనీ అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పార్టీలకు అతీతంగా ప్రజలకు అందించాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో గత పదేళ్ల నుండి ఒక్క ఇండ్లు కూడా అర్హులైన వారికీ చెందాలేదని రాష్ట్ర ప్రభుత్వం 3500 ఇండ్లతో పాటు మరో 3500 ఇండ్లు కేటాయించి జాగా లేని వాళ్లకు ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కొత్త రేషన్ కార్డు గత ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్ కార్డు లేక చాలా మంది గరిబోళ్ళు సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయాలనీ సూచించారు. గత ప్రభుత్వం మాదిరిగా పేరుకు మాత్రమే పథకాలు ప్రవేశపెట్టకుండా త్వరత గతిన లబ్దిదారుల అందరికి సంక్షేమ ఫలాలు అందించలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వంలాగే ప్రజలను మభ్యపెట్టాలనే ఉద్దేశంతో కేవలం లబ్దిదారులఎంపిక జాబితాకే పరి మితం చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయాలనుకుంటే ప్రజల తరుపున పోరాటం చేయడానికిసిద్ధంగా ఉన్నానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, స్థానిక కార్పొరేటర్ ఇల్లేందుల మమత మరియు ప్రభాకర్, బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి ఖబర్దార్...! నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు...!

- 10 సంవత్సరాలలో చేయని పని సంవత్సర కాలంలో చేసి చూపెడుతున్నాం.
- మీడియాలో హైలెట్ కోసం నాటకాలు వేస్తే చూస్తూ ఊరుకోం.
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరుశురాం రావు వాక్య.



హుజురాబాద్ జనవరి 24 (తెలంగాణ పత్రిక):గెలిచిన దగ్గర నుండి ఎంతసేపు మీడియాలో హైలెట్ కావడం కోసం ప్రయత్నం చేయడమే తప్ప మరి పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందనే సోయి లేకుండా ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని చూస్తే జనాలు సిగ్గుతో తలదించుకుంటున్నారని పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేనిది ఒక్క సంవత్సర కాలంలోనే అన్ని కావాలని ప్రభుత్వం పైన నిత్యం విమర్శలు చేస్తూన్న కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పరుశు రామ్ రావు హెచ్చరించారు. నీ నాటకాలు ఇలానే కొనసాగినట్లయితే నియోజకవర్గంలో జనాలు ఊరికించి తరిమే రోజులు వస్తాయని, నోరు ఒళ్ళు అదుపులో



పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. మండలం లోని విలాసాగర్ గ్రామం లో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలును జీర్ణించుకోలేక ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమనేని పరశురాం రావు యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, సీనియర్ నాయకులు కల్లేపల్లి జంపయ్య, రావుల నందం, గాదె వీరగోపాల్, చింతల శ్రీనివాస్, బొక్కల గోపి, యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ పైడిపల్లి వెంకటేష్, మ్యాక మల్లయ్య, మారేపల్లి ప్రశాంత్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### - ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.




గుండాల, తెలంగాణ పత్రిక : ప్రజా ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐల య్య అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసి గ్రంథాలయ ఆవరణంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ అర్హులైనప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజలు ఎవరు అధైర్య పడొద్దు అని పథకాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలియజేశారు. తదనంతరం మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో నూతన సంఘ భవనం, సిసి రోడ్ల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ యం.డి.అవేస్ ఉర్ రెహమాన్ చిస్తీ,తాహశీల్దార్ ఎన్.జలకుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 24ь01ь2025జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ పాల్గొన్ని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కి సుమారు 200 మంది జగిత్యాల జిల్లా మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలు ఈరోజు మరియు రేపు జరగనున్నాయి. నిర్వాహకులు తెలిపారు 25 తేదీన ఫైనల్స్ జరగనున్నాయి. మరియు గెలుపొందిన విజేత జట్టులకు 25 వ తెదిన బహుమతి ప్రధానోత్సవం జరుగనున్నాయని తెలిపారు . చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సైకాలజిస్ట్ పోలవేణి భూమేష్ మరియు నెహ్రు యువకేంద్రం వాలంటీర్ మారం గణేష్ మరియు క్రీడ కారులు పాల్గొన్నారు.


## వేములకొండ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ సజావుగా జరిగింది



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమం సజావుగా జరిగిందని అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అదేవిధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లను అధికారులు అందరికీ చదివే వినిపించినారని.గలవారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని అందరికీ గ్రామ సభ ద్వారా తెలియజేసినారని గ్రామ పెద్దలు మీడియా ద్వారా మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి కేశిరెడ్డి నీరజ వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి పలుపుల రాములు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రసూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 24 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం చెందిన వెన్ను శ్రీకాంత్ 28 సంవత్సరాల యువకుడు గురువారం రోజున సాయంత్రం సమయంలో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు శ్రీకాంత్ వీడియో గ్రాఫర్ గా పని చేస్తు ఉండేవాడు ఇంట్లో వాళ్లు ఇచ్చిన సమాచారం ప్రకారం ఇటీవలే చెల్లె పెళ్లికి అప్పులు చేయగా అప్పులు బాగా అయ్యాయని రోజు దిగులు చెందుతూ ఉండేవాడని ఆ దిగులుతోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపగా వారి సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు



## అభివృద్ధిని అడ్డుకుంటున్న

# హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

### - కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు - ఇచ్చిన మాట నిలబెట్టేదే కాంగ్రెస్ పార్టీ - కమలాపూర్ గ్రామసభలో తీవ్ర ఉద్రిక్తత - కౌశిక్ పై చెప్పులతో, టమాటలతో దాడి



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 24) కమలాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దగ్గర జరిగిన గ్రామసభలో బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య తీవ్ర తోపులాట జరిగింది. కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ తౌటం ఝాన్సీ రాణి వివిధ రకాల పథకాల ముసాయిదా లీస్ట్ లోని పేర్లు చదువుతున్న క్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన ప్రసంగాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీనితో కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించాల్సిన పథకాలను వివరిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అడ్డుపడడం సరైనది కాదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇదిలా ఉండగా అర్హులైన వారి పేర్లు ఆ లిస్టులో లేకపోవడం దారుణమని కాంగ్రెస్ నాయకులకే ఆ పథకాలు అందించడమా అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఇలా ఇరు వర్గాలు వాగ్వాదం చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు తీవ్ర విమర్శలు చేస్తూ ఆయనపై చెప్పులతో టమాటాలతో దాడి చేశారు. ఇరు వర్గాలను పోలీసులు కట్టడి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను సక్రమంగా అమలు చేయాలని ఈ సభను బహిష్కరిస్తున్న అంటూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సభ నుండి వెళ్లిపోయారు. అనంతరం గ్రామసభ సజావుగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు , నాయకులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## బాలికలలు కుటుంబాలకె కాదు

# -దేశానికి వెలుగులు నింపే దీపాలు

### -కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 24:– బాలికలు జీవితంలో ఉన్నత స్థితిలో నిలిచేందుకు చిన్నతనం నుంచే ఉన్నత బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని రాంనగర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ కు విద్యార్థులు బ్యాండు మేళాతో ఘన స్వాగతం పలికారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అధికారులతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న జరుపుకుంటామని ఈ ప్రత్యేకమైన రోజు సమాజానికి బాలికల పాత్ర ఎంత ముఖ్యమైందో గుర్తు చేస్తుందని తెలిపారు. బాలికలు కుటుంబాలకు వెలుగులు నింపే దీపాలు. వారి ప్రతిభ, కృషి దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అతిథులు, ఉపాధ్యాయులు, పాఠశాలల విద్యార్థులందరికీ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలకు సరైన విద్యా అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, వారిని కేవలం కుటుంబానికి పరిమితం కాకుండా, సమాజ నిర్మాణంలో వారి పాత్రను గుర్తించడం మనందరి కర్తవ్యం అని తెలిపారు. ఒక బాలిక చదువుకుంటే, ఒక్క కుటుంబమే కాదు, ఒక సమాజం విద్యావంతం అవుతుందన్నారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం బేటీ బచావో, బేటీ పడావో, సుఖన్య సమృద్ధి యోజన వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. బాలికలకు ఇప్పటినుంచే ఉన్నత ఆశయాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు అనుగుణంగా కృషి చేయాలని తెలిపారు. క్రమశిక్షణతో ఉంటూ చదువుతో పాటు ఇతర రంగాల్లో రాణించాలని బాలిక విద్య ఆవశ్యకతను వివరించారు. దేశాభివృద్ధి ఆడపిల్లల చదువుతో ముడిపడి ఉందని తెలిపారు. విద్యతో పాటుగా పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. సమాజంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా 1098 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించాలని సూచించారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వివిధ



పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ లు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఏర్పాటు చేసిన సెల్ఫీ కేంద్రం వద్ద ఫోటోలు దిగారు. అధికారులు విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులంతా భాద్యతగా నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ. పి. రామారావు, డిటిడిఓ అంబాజి, మెప్మా పిడి సుభాష్, నిర్మల్ పట్టణ ఎంఈవో నాగేశ్వర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుకారాం, మిషన్ శక్తి సమన్వయకర్త సవిత, సీడబ్ల్యూసీ ఛైర్మెన్ వాహీద్, సిడిపివోలు, ఇతర అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ లో కేవలం దరఖాస్తులేనా!!

### - ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలి!!- సంక్షేమ పథకాలు ఇచ్చేది లేదా..?- ఆలేరు బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ డైరెక్టర్ కుండే సంపత్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 24: కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేయడం కొరకై ఇప్పటికే ప్రజా పాలన పేరుతో ఒకసారి దరఖాస్తులు స్వీకరించింది.మళ్ళీ దరఖాస్తులు ఎందుకు?అసలు కేవలం ఈ ప్రభుత్వంలో దరఖాస్తులేనా!పేదలకు సంక్షేమ పథకాలు ఇచ్చేది లేదా అని ఆలేరు మాజీ మార్కెట్ డైరెక్టర్ కుండే సంపత్ శుక్రవారం ఓ ప్రకటనలో మండిపడ్డారు.మొదటగా ప్రజా పాలన పేరుతో ఒకసారి దరఖాస్తులు తీసుకున్నారు.మరల మరోసారి ఇంటి ఇంటి సర్వే పేరుతో ప్రజలతో సర్వే చేశారు.ప్రస్తుతం పథకాల పేరుతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలంటూ అమాయకపు పేద ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ సభల్లో రెండు రోజులుగా అధికారులను ఎక్కడికి అక్కడ నిలదీసిన సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు.పలు చోట్ల కాంగ్రెస్ కార్యకర్తలు దాడులకు తెగపడ్డారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.అనంతరం ఇందిరమ్మ ఇల్లు గ్రామం లో అర్హులైన ప్రతి ఒక్కరికి



ఇవ్వాలని,అలాగే రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయాలని డిమాండ్ చేశారు.లేనిచో ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య అంకిరెడ్డి క్రిష్ణ,రాయపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు..

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించే వాహనాలను నడపాలి

### - ములుగు ఎస్సై విజయ్ కుమార్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలను నడపాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని ములుగు ఎస్సై విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్సై సిబ్బందితో కలిసి అచ్చాయపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. సీట్ బెల్ట్ వాడకం, హెల్మెట్ వాడకం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

### - గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి వర్గల్ గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీట్ బెల్ట్ వాడకం, హెల్మెట్ వాడకం, అతివేగం, రాంగ్




సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.వెయ్యి కోసం స్నేహితులనే కడతేర్చారు




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24– రూ.వెయ్యి కోసం ఒకరిని.. అతని ఆచూకీ అడిగినందుకు మరొకరిని స్నేహితులే కడతేర్చిన ఘటన నగరంలో చోటుచేసుకుంది. ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి కథనం ప్రకారం.. నగరానికి చెందిన ఎండీ అమర్‌ఖాన్, రియాజ్ ఖాన్, మహ్మద్ బహదూర్, సయ్యద్ యూసుఫ్ నలు గురు స్నేహితులు. శ్మశానాల్లో కాలిన చితిలలో బంగారు, వెండి ఆభరణాలు వెతుకుతూ గడిపేవారు. ఈ క్రమంలో ఈనెల 18న అమర్‌ఖాన్, రియాజ్‌ఖాన్, బహదూర్‌లు కలిసి బైక్‌పై ఆర్మూర్ రోడ్డుతో పాటు గూపన్‌పల్లి శ్మశానవాటికకు వెళ్లారు. ఈ క్రమంలో బహదూర్ మద్యం కోసం రూ.వెయ్యి ఖర్చు చేశాడు. అయితే, రెండు చోట్లా ఏమీ దొరక్కపోవడంతో అమర్, రియాజ్‌లు బహదూర్‌తో గొడవపడి తలపై కట్టెతో కొట్టి హత్యచేసి నీటిలో పడేసి వెళ్లిపోయారు. మరుసటి రోజు మరో స్నేహితుడైన యూసుఫ్ మిగతా ఇద్దరిని బహదూర్ గురించి అడిగాడు. దీంతో హత్య విషయం బయటకు వస్తుందనే భయంతో యూసుఫ్‌ను సైతం నమ్మించి బాబన్ సాబ్ పహాడ్‌లోని జాలి తలాబ్‌కు తీసుకెళ్లారు. స్నానం చేస్తున్నట్లు నటించి అతన్ని నీటిలో ముంచి చంపేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వెల్లడించారు.

## రాజ బహదూర్ వెంకట రామ్ రెడ్డి

# విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 24 ( తెలంగాణ పత్రిక)మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రాజ బహదూర్ వెంకట రామ్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూరాజ బహదూర్ వెంకట రామ్ రెడ్డి జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన అన్నారు.ఆయన అడుగజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.అనేక సేవ కార్యక్రమాలు చేపట్టిన ఆయన జీవితం అందరికీ ఆదర్శం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నీలం రెడ్డి సంఘం అధ్యక్షుడు కాసం రాజీ రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడీ నాయకులు ధర్మ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శైలిస్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆడపిల్లల చదువు దేశానికే వెలుగు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### అమ్మాయిల పెంపకంలో తల్లిదండ్రులు వివక్షత చూపకూడదు....సివిల్ జడ్జి బి.దీప్తి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 24:ఆడపిల్లలు చదువుకుంటే ఏదైనా సాధ్యమని జిల్లా కలెక్టరు ఇలా త్రిపాఠి అన్నారు.శుక్రవారం నాడు జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్యర్యంలో నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద నుండి విద్యార్థినుల, మహిళలు తో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో పై ఏర్పాటుచేసిన పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆడ పిల్లలను చదివించాలని, వారు చదువుకుంటే ఏదైనా సాధ్యమని అన్నారు. ప్రధానమంత్రి, ఉపాధ్యాయులు కావాలన్నా లక్ష్యాలను తేలికగా సాధించగలరని అన్నారు.ఆడపిల్లలు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు.చదువు వలన కలిగే లాభాలను, ఎందుకోసం చదువుకోవాలి అనే విషయాల పట్ల కలెక్టరు విద్యార్థులను అడిగి వారిలో ఆసక్తి కలిగించారు.2015 నుండి ప్రారంభమైన జాతీయ బాలికా దినోత్సవం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలలో మహిళలకు, విద్యార్థినులకు వచ్చే మార్చి 8 వ తేదీ వరకు భ్రూణ హత్యలను నివారించడం, బాలికా విద్యను పోత్సహించడం, మహిళా సాధికారత దిశగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారతను పోత్సహించడం దీని లక్ష్యాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిలలను చదివించడంలో అశ్రద్ధ వహించకుండా వారికి ఏ రంగంలో ఇష్టముంటే వాటిలో ప్రోత్సహించాలని సూచించారు.జిల్లా న్యాయ సేవా అధారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ... తల్లిదండ్రుల పెంపకంలో అమ్మాయిల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా అన్ని రంగాలలో సమానంగా పోత్సహించాలని అన్నారు. ఆడపిల్లలకు ఆస్తి హక్కు చట్టాలు పటిష్టంగా ఉన్నాయని,తల్లిదండులు తమ ఆస్తిలో పిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపవద్దని అన్నారు.ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, చదువు ద్వరానే సాదధికారత సాధ్యమని అన్నారు. ఆడపిల్లలు అని రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమం లో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి కృష్ణవేణి, జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ మోహన్ రావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వెంకన్న, గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి సరిత, సిడిపివోలు సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు

హుజురాబాద్ జనవరి 24 (తెలంగాణ పత్రిక)హుజూరాబాద్ పట్టణం పరిధిలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు లో భాగంగా మరియు డ్రైవర్స్ డే సందర్భంగా హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఆధ్వర్యం లో రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ డ్రైవింగ్ సమయం లో జాగ్రత్త అవసరం అని మద్యం తాగి వాహనాలు నడపవద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డ్రైవర్స్ మరియు ఆటో డ్రైవర్ల కు కూడా పూలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది ఎఎంఫ్ సమ్మయ్య,హెడ్ గార్డ్ రవీందర్, ఎస్డిఐ ఆర్ ఎస్ ఫణి, సాగర్,రమేష్, డిఎస్ రెడ్డి, ఎంవిరెడ్డి, సాయిచరణ్, ఐల్లయ్య,సుమంత్,విద్యార్థులు, ఉపాధ్యాయులు,మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# పెంబట్లలో ప్రజాపాలన గ్రామసభ

## భారీ సంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలు

సారంగపూర్ :– జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– జగిత్యాల జిల్లా, సారంగాపూర్ మండల కేంద్రం పరిధిలోని పెంబట్ల గ్రామపంచాయతీలో, గ్రామ ప్రత్యేక అధికారి గంగాధర్ ఎంపిడిఓ ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలలో, మూడు పథకాలకు సంబంధించిన, అర్హుల జాబితాల ఎంపిక చేసిన విధానం గురించి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తెలిపారు. తధానంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి మూడు పథకాలకు అర్హులైన వారి జాబితాను గ్రామ ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఈ పథకాల కొనసాగింపుకు ఈ జాబితా ఆరంభం మాత్రమేనని, ఈ జాబితాలో పేరు రానివారు ఆందోళన చెందనవసరంలేదని, వారు ఈ గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభలో వెలువరించిన జాబితాలో అనర్హులు ఎవరైనా ఎంపికైనట్లయితే వారి వివరాలను సూచించాలని, అర్హులైన రాని వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తధానంతరం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హుల జాబితాను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పెంబట్ల ఫీల్డ్ అసిస్టెంట్ కొలపాక రాజు గ్రామ ప్రజలకు వివరించారు. తధానంతరం ఈ మూడు పథకాలకు అర్హులుగా ప్రకటించిన జాబితాను తప్పుల తడకగా వర్ణించిన గ్రామ ప్రజలు కొంత సమయం మేరకు ఆందోళనలు చేపట్టారు. ప్రజా పాలన గ్రామ సభ లో రైతు భరోసాకు ఎన్నికైన లబ్ధిదారుల వివరాలను మచ్చుకైనా ప్రస్తావించకపోవడం కొసమెరుపు. ఈ సారంగాపూర్ మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న ప్రజా పాలన గ్రామసభలో మూడు పథకాల గురించి, వాటికి సంబంధించిన అర్హులైన జాబితాలను అధికారులు వివరిస్తున్నారు. కానీ రైతు భరోసా పథకం యొక్క లబ్ధిదారుల గురించి ప్రస్తావించకపోవడంపై, రైతులలో పలు అనుమానాలకు, ఆందోళనలను ఒకపక్క రేకెత్తిస్తున్నదన్నామాట వాస్తవం. ఈ ప్రజాపాలన గ్రామసభలు జరిగిన ఉదాంతాన్ని బట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి రైతు ఖాతాలలో ఒక్క ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున జమ చేస్తుందో ? లేదో ? అనే విషయంలో రైతులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తూ... వేచి చూడాల్సిందే అని అంటున్న రైతులు. ఈ నాలుగు పథకాల అర్హుల జాబితాలో చాలా డొల్లతనం ఉన్నది అంటున్న ప్రజలు. గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వంలో, అంతకంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి పొందిన , లబ్ధిదారులనే మళ్లీ మళ్లీ వారినే లబ్ధిదారుల జాబితాలో ఎంపిక చేయడం దురదృష్టకరం. గత ప్రభుత్వాలు లబ్ధి పొందిన వారి జాబితా ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం ఉన్నా? ప్రజలనే సూచించాలని అనడం, కలిసి ఉంటున్న వారి మధ్య గొడవలకు తెర తీయడమేనని ప్రజలు వాపోతున్నారు. ఈ అధికారులు ఎందుకు ఉన్నారని మరోపక్క ప్రశ్నిస్తున్నారు?. ఈ కారణాలన్నింటికీ ప్రభుత్వ ఉన్నతాధికారుల, అధికారుల విశ్వసనీయత లోపం వలననే జరుగుతుందని వాదిస్తున్న ప్రజలు. ఈ సారంగాపూర్ మండలంలో నివసిస్తున్న, బడా భూస్వాములకు, ప్రజలందరికీ ఎంతో కొంత భూములు ఉన్నప్పటికీ, వారికి సంబంధించిన భూములకు సైతం! రెవెన్యూ కార్యాలయం జాబితాలలో నమోదు కాకుండా ఉండటంతో, అర్హులై ఉండి సంక్షేమ ఫలాలు పొందవలసిన నిరుపేదలందరికీ, ఈ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందని ద్రాక్షలా మారిందనే విమర్శలు కూడా విస్తారముగా వినిపిస్తున్నాయి. అధికారుల అండదండతో అన్ని




రంగాలలో ఆర్థికంగా స్థిరపడ్డ వారికే ఈ పథకాలన్నీ అంటగడుతున్నారని, అర్హులైన వారందరినీ అనర్హులుగా చిత్రీకరిస్తున్నారని, నిరుపేదలకు చెందాల్సిన పథకాలను నీరుకారుస్తున్నారని మేధావులు, విద్యావేత్తలు, రాజకీయ విశ్లేషకులు, మరో ప్రక్క నిరుపేద ప్రజలు విమర్శిస్తున్నారు. ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాములో ప్రజలకు జరిగిన అన్యాయాలకు అడ్డుకట్ట వేస్తూ, నిజమైన లబ్ధిదారుల ఎంపికకు శ్రీకారం చుట్టాలని, అలా ఎంపిక చేయని అధికారులపై, చట్టపరమైన కఠినమైన చర్యలకు ఉపక్రమించాలని సారంగాపూర్ మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల గంగాధర్ ఎంపిడిఓ, స్పెషల్ ఆఫీసర్ చందన్ కృష్ణ ,ఎం.బీ ఏ.ఈ క్లస్టర్ స్పెషల్ ఆఫీసర్ ఏ.ఈ. ఓ ఆంజనేయులు రెవెన్యూ అధికారి ప్రసాద్, ఏ.పి.ఓ శ్రీలత,పంచాయతి సెక్రటరీ తిరుపతి కరొబర్ శ్రీకాంత్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోడిగుడ్డు టమాటలతో దాడి జరిగింది అబద్ధ ప్రచారం... పాడి కౌశిక్ రెడ్డి..



హుజురాబాద్ జనవరి 24 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు నివాసంలో జరిగిన ప్రెస్ మీట్ లో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో శుక్రవారం నాడు జరిగిన వార్డు సభలలో పాల్గొన్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, తనపై టమాటాలు కోడిగుడ్లతో దాడి జరిగింది. అనే అబద్ధపు ప్రచారాలు కొంతమంది మీడియా కావాలని తనపై నింద వేస్తున్నారని నాపై అలాంటి దాడులు జరగలేదని ఒకవేళ దాడులు జరిగి ఉంటే నేను వెళ్ళిన తర్వాత అధికారులపై ఏమైనా దాడి జరిగిందేమోనని కొంతమంది కావాలని తనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని. జమ్మికుంట లో జరిగిన ప్రెస్ మీట్ లో పాడి కౌశిక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు...

## ఎస్టియు క్యాలెండర్ పరిష్కరించిన మండల విద్యాధికారి.-



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం జనవరి24 తెలంగాణ పత్రిక: వెల్దుర్తిజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి యదగిరి చేతుల మీదుగా ఎస్టీయు కాలమాని ఆవిష్కరించడం జరిగింది. ఎస్టీయు సంఘం పాఠశాలల బలోపేతం కోసం, విద్యా పరిరక్షణకోసం, ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని మండల విద్యాధికారి యాదగిరి కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయుల సమక్షంలో కాలమని ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శి రాములు, జహీరుద్దీన్, జిల్లా బాధ్యులు రమేష్ గౌడ్, చంద్రం,వసంత్, మధుసుధన్, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర. రాజు తదితరులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధికి కృషి చేశాం: మేయర్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 24:నగరాన్ని సుదరంగా తీర్చిదిద్దేందుకు విశేష కృషి చేశామని మేయర్ నీతూ కిరణ్ పేర్కొన్నారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. తమ పాలనలో కూరగాయలు, మాంసం విక్రయాల కోసం సమీకృత మార్కెట్లను నిర్మించామని తెలిపారు. నగరవ్యాప్తంగా 330 మంది కార్మికులను, 60మంది డ్రైవర్లను నియమించి చెత్తసేకరణ నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు 90 శాతం పూర్తి చేశామని, అన్ని డివిజన్లలో మరుగుదొడ్లు నిర్మించామని పేర్కొన్నారు. 60 ట్రీపార్క్‌లను ఏర్పాటు చేశామని.. నగర సుందరీకరణలో భాగంగా 20కి.మీ మేర రోడ్ల మధ్యలో డివైడర్లలో మొక్కలు నాటించామని చెప్పారు. ప్రతి డివిజన్‌లో ఓపెన్ జిమ్‌లు నిర్మించామని.. భారీ పైప్‌లైన్లకు కొత్త వాల్వ్‌లను అమర్చి తాగునీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చేశామని వివరించారు. అన్ని డివిజన్లలో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి నిధులు కేటాయించామని ఆమె తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్టులు అందజేత



నంగునూరు, జనవరి 24 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేర్యాల లక్ష్మయ్య జ్ఞాపకార్థం ఆయనకుమారుడు చేర్యాల రాజు స్కూల్ పిల్లలకు టై, బెల్ట్ లు పంపిణీ చేశారు. ప్రధానోపా ధ్యాయులు సుశాంత్ మాట్లాడుతూ పిల్లలకు టైబెల్టు అందిచడం మంచి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏల లతకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుశాంత్, పాఠశాల సిబ్బంది, విద్యాకమిటీ మాజీ చేర్మెన్ పుట్ట వెంకట్, పుట్ట పర్శరాములు, రంగాధం భాను, చేర్యాల కిషోర్, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నంగునూరు, జనవరి 24 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన కలకుంట్ల చిన్న మల్లయ్య (70) అనారోగ్యానికి గురై శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ద్వార వెంటనే విషయాన్ని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావుకు సమాచారం ఇచ్చారు. స్పందించిన హరీష్ రావు నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలని సూచించడంతో చిన్న మల్లయ్య కుటుంబానికి బీ అర్ ఎస్ నేతలు అందజేశారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూసి రెడ్డి నరోత్తం రెడ్డి, మాజీ మండల రైతు సమన్వయ కమిటీ సభ్యుడు సత్యనారాయణ, నాయకులు చిన్న కిష్టయ్య, సతీష్ గౌడ్, శ్రీనివాస్, కొమరయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామసభను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 24):ఈ రోజు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీం పూర్ గ్రామం, మునిపల్లి మండలం లోని గ్రామ సభలో పాల్గొన్న మాజీ ఎంపీపీ రాంరెడ్డి చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి మండల అధ్యక్షులు పిల్లోడి సతీష్ మండల నాయకులు సంగన్న మైనారిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ పటేల్ ఎంపీడీఓ పంచాయత్ కార్యదర్శి ఇబ్రహీంపూర్ అధ్యక్షులు షేక్ ఆలీ సీనియర్ నాయకులు అశోక్ యూత్ అధ్యక్షులు ప్రేమ్ గ్రామ నాయకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన లో సంక్షేమ పథకాలు అందించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఎంపికైన లబ్ధి దారుల వివరాలు చదివి వినిపించారు. ఈ పథకాలు నిరంతరం కొనసాగుతాయి ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు, ఎంపిక కానీ వారు మళ్లి



దరఖాస్తు చేసుకోవాలని ప్రతి అర్హులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ పథకాలు చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వం లో ఏ ఒక్క పథకం కూడా అమలు కాలేదని అన్నారు.మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని పథకాలు అమలులోకి వచ్చిందని చెప్పారు

## మృతుడు కుటుంబానికి పరామర్శ ఆర్థిక సహాయం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ మండలంలోని కొల్గూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెప్యాల రామయ్య శుక్రవారం మరణించారు. ఈ విషయం తెలుసుకొని తాజామాజీ సర్పంచ్ మల్లం రాజు సతీమణి మల్లం సుమతి మృతుని కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి ఐదు వేయిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సుమతి మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, కుటుంబానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ధైర్యాన్ని కల్పించారు. మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మల్లం సుమతి వెంట మల్లేశంగౌడ్, సత్తాగౌడ్, నర్సింలు గౌడ్, పుల్లయ్య, బైరయ్య, భాగిరెడ్డి, జనార్ధన్, గొడుగు, మల్లయ్య, లచ్చపతి, యాదగిరి లక్ష్మీనారాయణ, మాజీ వార్డ్ సభ్యులు గొడుగు బాలకిషన్, నరేష్ గౌడ్, సాయికుమార్ గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జనవరి 26న రైతు భరోసా పథకం ప్రారంభం

### గూడూరు మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/గంగారం:– జనవరి 24. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని జనవరి 26 నుండి ప్రారంభించనుంది అని అన్నారు. ఈ పథకం కింద, ప్రతి అర్హుడైన రైతుకు సంవత్సరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించబడుతుందని తెలిపారు. ముఖ్యమైన అంశాలు: 1. రైతు భరోసా 2025 లబ్ధిదారులు, ఇప్పటికే రైతుబంధు పథకం లబ్ధిదారులుగా ఉన్న రైతులు, ఈ పథకానికి కొత్తగా దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదు. 2.బ్యాంకు వివరాల మార్పు: రైతు తన బ్యాంకు వివరాలను మార్చుకోవాలనుకుంటే, తమ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలి. 3.అర్హత: 2025 జనవరి 1వ తేదీ వరకు,కొత్త పట్టా పాస్ బుక్ ఉన్నవారు ఈ పథకానికి అర్హులు. 4.నూతన దరఖాస్తులు : అర్హులైన వారు, వారి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తులు ఇవ్వగలరు. దరఖాస్తులతో పాటు



పొందుపరచవలసిన పత్రాలు: పట్టా పాస్ బుక్ ప్రతులు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు. రైతు భరోసా పథకం పై మీకు సందేహాలు ఉంటే, సమీప వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయాన్ని సంప్రదించగల రని, గూడూరు మండల వ్యవసాయ అధికారి ఎండి అబ్దుల్ మాలిక్ తెలిపారు.

## ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై ప్రజలకు అవగాహన....



నంగునూరు, జనవరి 24 (తెలంగాణ పత్రిక):జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మైసంపల్లి గ్రామంలో ఆటో డ్రైవర్లు, యువకులు, వాహనదారులకు ట్రాఫిక్ , రోడ్డు నిబంధనల గురించి శుక్రవారం అవగాహన కల్పించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీటు బెల్టు పెట్టుకోకుండా, హెల్మెట్ లేకుండా, అతివేగంగా వాహనాలు నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని చెప్పారు. వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట పోలీసు స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలపై ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ర్యాలీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 24 ( తెలంగాణ పత్రిక) ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ట్రాఫిక్ నియమాలను నినదిస్తూ అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. విజయకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవికుమార్, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ ర్యాలీలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఉప్పల్ ట్రాఫిక్ సి.ఐ జి.లక్ష్మీమాధవి, ట్రాఫిక్ ఎస్.ఐ లు నరేష్, ఎస్ ఐ రమేష్ , ఎస్ ఐ నాగభూషణం, ఎ.ఎస్.ఐ భారతిలు వాలంటీర్లకు ముందుగా అవగాహన కల్పించి వారితో పాటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 30 మంది వాలంటీర్లకు మేడ్చల్ మాల్కాజిగిరి జిల్లా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ సౌజన్యంతో టీషర్ట్స్, క్యాప్స్, డైరీలు అందించారు. జిల్లా యువజన అధికారి ఐజయ్య వాలంటీర్లకు సర్టిఫికేట్లు అందించారు. కళాశాల ఎన్ ఎస్ కమిటీ డా.ఎన్ రాజశ్రీ, డా.సిహెచ్ సత్యనారాయణ, డా. జి.తిరుపతయ్య, డా.వి.శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## సిఐటియు జిల్లా నాయకులు మరాఠీ కృష్ణమూర్తికి మాతృవియోగం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక): సిఐటియు జగదేవపూర్ మండల నాయకులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు మరాఠీ కృష్ణమూర్తి తల్లి మరాఠీ కిష్టమ్మ (85) అనారోగ్యంతో స్వగ్రామం మునిగడపలో శుక్రవారం మృతి చెందారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, బండ్ల స్వామి, గజ్వేల్ మండల నాయకులు సందీటి రంగారెడ్డిలు కిష్టమ్మ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించి, ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.



## వ్యక్తిగత ప్రమాద భీమా పాలసీ చేసుకోవాలి.

### - ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ సందీప్ కుమార్.

దుబ్బాక ప్రతినిధి, జనవరి24(తెలంగాణ పత్రిక):స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన వ్యక్తిగత ప్రమాద భీమా పాలసీ చేసుకోవాలని శుక్రవారం దుబ్బాక ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ సందీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ 2000 రూపాయలతో ఎస్బిఐ బ్యాంకు ఖాతాదారులు ప్రమాద భీమా చేసుకోవాలని తెలిపారు. భీమా చేసుకున్న పాలసీదారులు ప్రమాదవ శాత్తు రోడ్డు ప్రమాదం, కరెంట్ షాక్, వరదలు, భూకంపము తేలుకాటు, పాముకాటు లతో పాలసీదారుడు మరణిస్తే నామినీగా ఉన్నవారికి 40 లక్షలు ప్రమాద భీమా వస్తదని తెలిపారు. ఎస్బిఐ బ్యాంకు ఖాతాదారులు ప్రమాద భీమా పాలసీ చేసుకోవాలని సూచించారు.

## గడ్డి కట్టర్ మెషిన్ లో తెగిన రైతు చేతివేళ్లు



నంగునూరు, జనవరి 24 (తెలంగాణ పత్రిక):గడ్డి కట్టర్ మిషన్ లో రైతు చేయి ఇరుక్కుని నాలుగు వేళ్ళు తెగిపోయిన సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది ఈఎంటి రమేష్, పైలట్ ప్రభాకర్ తెలిపిన కథనం మేరకు పాలమాకుల గ్రామానికి చెందిన దేగల నర్సింలు అనే రైతు తన వ్యవసాయ పొలం వద్ద ఆవులకు మేత కోసం గట్టి కట్టర్ మిషన్ లో గడ్డిని వేస్తున్న క్రమంలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అతని ఎడమ చేతి నాలుగు వేళ్ళు రెండు ఇంచుల వరకు తెగి పోయాయి. ప్రమాద విషయాన్ని కుటుంబ సభ్యులు 108 కు ఫోన్ చేయడంతో ఈఎంటి రమేష్, పైలట్ ప్రభాకర్ లు సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందించి, స్థానిక సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## గందరగోళంగా మారిన గ్రామసభ



తొగుట, జనవరి24(తెలంగాణ పత్రిక):తొగుట మండల గ్రామపంచాయతీలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో గందరగోళం నెలకొంది. గ్రామస్తులకు అధికారుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసుల చొరవతో సమస్య సద్దు మణిగింది.గ్రామసభలో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై గ్రామ సభలో లబ్ధిదారుల అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజమల్లు, ట్రైనీ ఎస్సై అరుణ్, పంచాయతీ కార్యదర్శి దుండ సతీష్, టెక్నికల్ అసిస్టెంట్ కొండల్ రెడ్డి, అగ్రికల్చర్ ఏఈఓ, తొగుట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 24 ( తెలంగాణ పత్రిక)ఉత్తరాఖండ్ పర్యటనలో అస్వస్థతకు గురై గుండెకు శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ చేరుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ ను ఆయన నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి పరమర్శించారు అక్కడ జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ బాలిక దినోత్సవం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 24 ( తెలంగాణ పత్రిక): ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో మహిళా సాధికారత విభాగం డబ్ల్యు ఈ సి సి ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం జరిగింది. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయకుమార్ మాట్లాడుతూ కేవలం విద్య, ఉద్యోగాల ద్వారా మాత్రమే బాలకా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎ.రవిప్రసాద్, డబ్ల్యూ ఈ సి సమన్వయ కర్త డా. ఎన్ రాజశ్రీ , అకడమిక్ కో ఆర్డినేటర్ కె గీత, ఎన్ఎస్ఎస్ పిఓ జె. విశ్వనాథ్ కుమార్, డా.ఎస్ యమున, జి.శ్రీదేవి, పి.ధనలక్ష్మి, డా.వి.చంద్రకళ, ఎస్ మమత, భాగ్యలత తదితరులు పాల్గొన్నారు



## ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తాం : మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి

నూతనకల్,జనవరి24 (తెలంగాణ పత్రిక) నూతనకల్ మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇల్లు పథకాల అమలు కొరకు జరిగే గ్రామ సభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న మార్కెట్ చైర్మన్ గిరిదర్ రెడ్డీ మాట్లాడుతూ ప్రజా పాలనలో నిజమైన పేద ప్రజలకు అన్ని పథకాలు అందుతాయని,ఎవరికైనా వచ్చిన లిస్టులో పేరు లేదని ఆందోళన చెంద కూడదని, రాని వాళ్ళు మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపిఓ శశికళ,వినోద, మౌనిక,మండల కాంగ్రెస్ నాయకులు అయోధ్య, పిల్లలమర్రి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు పాండవుల లింగయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, గంట నరేష్, భాస్కర్,మరికంటి అశోక్ తదితర ముఖ్య నాయకులు అంగన్వాడి, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఫీల్డ్అసిస్టెంట్లు తప్పితంతో 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' కు పేదలు దూరం



మునగాల - ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక)ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన జాబ్ కార్డు కలిగిన కూలీలకు జాబితాలో గుర్తించకపోవడం పట్ల శుక్రవారం మునగాల మండల కేంద్రంలో జరిగిన గ్రామసభలో గ్రామ పెద్దలు కూలీలు ఆఫీసర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు మాట్లాడుతూ మండల హెడ్ క్వార్టర్లు కేవలం 339 మందికి మాత్రమే ఈ పథకం వర్తింపజేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం అర్హులైన పేదవారిని ఆదుకోవాలని వారికి భరోసా కల్పించాలని ఉద్దేశంతో ఎంతో ఆశయంతో పథకాలు ప్రవేశపెడితే క్షేత్రస్థాయిలో ఆఫీసర్లు ఎటువంటి ఎంక్వయిరీ లేకుండా కూలీలకు పనులు కల్పించకుండా తన ఇష్టం వచ్చిన వారికి పనులు కల్పించి వారి పేర్లను జాబితాలో వచ్చే విధంగా చూపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో మొత్తం 559 మంది కూలీలు 2023- 24 సంవత్సరంలో 25 నుంచి 100 రోజుల వరకు ఉపాధి హామీపనులు చేసినట్లు రికార్డులో ఉన్నప్పటికీ క్షేత్ర సహాయకురాలు కావాలనే తన అనుచరులైన 330 మందికి మాత్రమే జాబితాలో చోటు కలిగించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో కూలీలు పెద్ద ఎత్తున ఆఫీసర్లపై మండిపడ్డారు అర్హులైన 559 మందికి తో పాటు జాబితా 20 రోజుల కంటే తక్కువగా పనిచేసిన వారికి కూడా ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జాబితాలో పొరపాట్లు ఉంటే సవరణ చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం మొత్తం పని చేస్తామని జాబితాలో లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఆఫీసర్లు కోరారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీని దయాల్ ఏవో బుంగరాజు ఏపీవో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఆర్ ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శాగాపూర్: క్షయ వ్యాధిపై అవగాహన కల్పించిన కమ్యూనిటీ ఆఫీసర్ రామయ్య

తెలంగాణ పత్రిక: పాన్గల్ మండలం ప్రతినిధి : పాన్ గల్ మండలం శాగాపూర్ గ్రామంలోని మండల వైద్యాదికారి చంద్రశేఖర్ ఆదేశానుసారం వైద్య సిబ్బంది టీబీ వ్యాధి నిర్ధారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి అనుమానితుల నుండి తెమడ(కళ్లే)ను సేకరించారు. వ్యాది నిర్ధారణ కొరకు 16 మంది నుండి తెమడను సేకరించినట్లు తెలిపారు. ఈ వ్యాది ఎక్కువగ పొగ త్రాగడం వలన క్యాన్సర్,ఊపిరి తిత్తుల వ్యాధులు రావచ్చును అన్నారు. క్షయ వ్యాధికి ఇంట్లోనే వైద్యం తీసుకోవచ్చు, ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి దగ్గినప్పుడు నోటికి గుడ్డ అడ్డం పెట్టుకోవలెను, డాక్టర్ సలహా పాటించండి క్రమం తప్పకుండ మందులువాడవలెను, వ్యాధిసోకిన వారు బయట తిరగరాదు, ఉమ్మరాదు వైద్యులు సూచించిన విదంగ 6నెలలు క్రమం తప్పకుండ మందులు వాడితే వ్యాది కచ్చితంగ నయం అవుతుంది,టీబీ వ్యాది చాప కింద నీరుల సాగుతోంది వ్యాధి సోకేదాక తెలియదు. వ్యాదిపై ప్రతి ఒకరికి అవగాహన ఉండాలి క్షయ వ్యాది జుట్టు, గోళ్లు మినహా శరీరం లోని అన్ని అవయవాలకు వ్యాపించే అవకాశాలు వున్నాయని ఎక్కువగ ఊపిరి తిత్తులు,పేగులు, ఎముకలు మూత్రపిండాలు మెదడు వెన్నెముక శోషర సగ్రంతులకు సోకుతుంది వ్యాదిసోకిన వారికి నిక్షయ్ పోషణ్ యోజన పథకం ద్వార బలవర్ధక పోషకాహారాన్ని తినేందుకు వ్యాధి పూర్తిగ నయం అయ్యే వరకు ప్రతినెల 1000 రూపాయలు ఇస్తారు.



## విద్యార్థులకి ఖచ్చితంగా ప్రభుత్వాలు రాజ్యాంగా పుస్తకాన్ని ఉచితంగా అంషించాలి-శ్రీనివాస్ నూనెల

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 24:- మామడ మండలంలోని కొరిటికల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగ పీఠిక రాజ్యాంగం పై అవగాహన.. కరపత్రలు ఆవిష్కరణ మరియు పంపిణీ కార్యక్రమం చేశారు. నిర్వహించారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ నూనెల ఆచార్య ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా మామడ మండల్ కొరటికల్ జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శ్రీనివాస్ ఆచార్య మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగంపై కనీస అవగాహన రాజ్యాంగ పీఠిక ఆదేశిక సూత్రాలు గణతంత్ర దినోత్సవం అంటే ఏంటో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు వారికి విద్యార్థి దశ నుండే రాజ్యాంగంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై పక్కాగా ఉంది. కాబట్టి ప్రార్థన సమయంలో రోజు రాజ్యాంగ పీఠికను చదివించాలి. మరియు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగ పుస్తకం ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. అలా రాజ్యాంగ పరిరక్షణ వేదిక ప్రభుత్వాలని డిమాండ్ చేస్తుంది. మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశిక సూత్రాలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక డిమాండ్ చేస్తుందన్నారు. ఈ





కార్యక్రమంలో ఉపాధ్యాయుల కృష్ణ కిషోర్ తార్చేందు. మాధవి గిరిధర్ దినేష్, ఉన్నత పాఠశాల కొరిటికల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ స్వచ్ఛంద సంస్థ 2025 సంవత్సరపు క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 23. కామారెడ్డి జిల్లా కేంద్రంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జాతీయ ఎన్జీవో (పౌర మానవ హక్కుల స్వచ్ఛంద సంస్థ) యొక్క నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు షబ్బీర్ అలీ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ చేస్తున్న స్వచ్ఛంద సేవలు ఆదర్శ దాయకమని ఎంతో స్ఫూర్తిదాయకమని అలాగే ప్రజలకు చట్టాలపై అవగాహన కలిగిస్తూ, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరునికి కలిగి ఉన్నటువంటి వారి వారి హక్కులను తెలియజేస్తూ, వారిని చైతన్య పరుస్తూ, విద్య సామాజిక సేవలు అందిస్తున్న విధానాన్ని వారు అభినందించారు. ప్రభుత్వం తరపునుంచి ఏదైనా సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించవలసినదిగా పేర్కొన్నారు. సిసీఆర్ సంస్థ వ్యవస్థాపకులు మంచికట్ల అనిల్ కుమార్ ను సమాచార కమిషనర్ గా నియమించుటకై సంస్థ తరపునుంచి వినతి పత్రాన్ని షబ్బీర్ అలీకి అందించడము జరిగింది. ఇట్టి విషయంపై వారు స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి తమ విన్నపాన్ని తీసుకువెళ్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సభ్యులు ఎం డీ. యూసోఫుద్దీన్





బి. సాయిలు, కె. మల్లికార్జున్, మీర్జాపురం రామ కృష్ణ, సయ్యద్ మెహ్రాజుద్దీన్ , డి. భాస్కర్ నయీమ్ ఖాన్, జె. వసంత్ పాటిల్, అబ్దుల్ జలీల్ , మొహమ్మద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి నార్త్ జోన్ ఇంచార్జ్-1 కరీముద్దీన్ కార్యదర్శులు కాకర్ల అశోక్ , శివ చంద్రం జిల్లా కోఆర్డినేటర్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కేకే





తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 24 :తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన జక్కని మహేష్ నిన్నటి రోజు ప్రజా పాలన గ్రామసభలో పాల్గొని ఇంటికి వెళ్లే దారిలో గుండెపోటుతో మరణించగా అతని కుటుంబాన్ని ఈరోజు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మరియు ఎమ్మార్వో జయంత్ కుమార్ పరామర్శించి ప్రభుత్వ పరంగా మంజూరైన రూ.50,000. రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్(టోనీ), ఏఎంసీ డైరెక్టర్ ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్, మాజీ ఎంపీటీసీ బైరినేని రాము, జిల్లా కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు మునిగెల రాజు, గుగ్గిళ్ళ భరత్ గౌడ్, గడ్డం మధుకర్ (చోటు), భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 24( తెలంగాణ పత్రిక ):గౌడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ డివిజన్ లో కౌడన్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణ మరియు గౌడ సంఘం భవనం ప్రారంభం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా..ఎంపి"రవిచంద్ర" జన్మదిన వేడుకలు -దుప్పట్లు పంపిణీ,అలరించిన మురళి పాటలు..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 24:మండల కేంద్రం ఇనుగుర్తి ముద్దుబిడ్డ, గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత ఎంపీ వద్దిరాజు రవి చంద్ర జన్మదిన వేడుకలు శుక్రవారం బి ఆర్ ఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేరువేరుగా పండుగలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సాంస్కృతిక కళాకారుడు నాగెల్లి మురళి ఆలపించిన గీతాలు పాటలు అలరించాయి. ఆయా కార్యక్రమాలలో పిఎసిఎస్ చైర్మన్ డికొండ వెంకన్న గౌడ్,బిఆర్ఎస్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బేతమల్ల చంద్రయ్య,గండు నాగయ్య గౌడ్,పింగిలి శ్రీనివాస్, పప్పుల వెంకన్న(108)హరిచంద్,పప్పుల టీచర్,వెం కటయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమావేశాన్ని విజవంతం చేయాలి : తొగరు రమేష్

మునగాల - ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):మునగాల మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో మెద్దుల చెరువు స్టేజి సమీపంలో గల రేణుక సహస్ర గార్డెన్స్ వెంచర్ ఎస్ఎం పేట నందు బిఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోదాడ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరవుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు సింగిల్ విండో డైరెక్టర్లు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు,మండల యూత్ నాయకులు గ్రామ యూత్ నాయకులు వివిధ హోదాలో ఉండే ప్రతి ఒక్కరు ఇదే ఆహ్వానంగా భావించి ఈ సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.



## తర్మాకోల్ తో అయోధ్య రామాలయం



తెలంగాణా పత్రిక జుక్కల్ ప్రతినిధి:కామారెడ్డి జిల్లా కృష్ణాజివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కుమ్మరి అక్షర తర్మకోల్ తో కట్టిన అయోధ్య రామాలయం అందర్నీ ఆకట్టుకుంటుంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల నిర్మించిన అయోధ్య రామాలయం లానే తర్మకోల్ తో నమూనా అయోధ్య రామాలయాన్ని నిర్మించి అందరి చూపులను ఆకర్షించింది. ఆమె చేసిన నమూనా అయోధ్య రామాలయాన్ని చూసిన వారందరూ కుమ్మరి అక్షరను అభినందించారు.

## ఆరూరు గ్రామంలో గ్రామసభలో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తుల వివరాలు చదవడం తప్ప మరి ఏమి చేయలేదు

### బిజెపి పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కౌన్సిల్ నెంబర్ వెలిమినేటి వెంకటేష్




తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 24. యాదాద్రి భువనగిరి మండలం అరూరు గ్రామంలో గ్రామ సభలలో కనీస సమా చారం లేకుండా లబ్ధిదారుల వివరాలను ఎవరిని అడిగి ఎంపిక చేయలేదని.రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెబుతుంటే గ్రామ సభలలో అధికారులు లబ్ధిదారులను గుర్తించకపోవడం వెనక మతలభూ ఏమిటని అది ప్రజలకు వివరించాలని. ప్రజా ప్రతినిధుల కను సన్నుల్లో సంక్షేమ పథకాల జాబితా తయారవుతుందని విమర్శ వస్తుందని, ఇప్పటికైనా అసలైన నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చర్య తీసుకోవాలని మీడియా ద్వారా కోరినారు.

## . వేములకొండ గ్రామంలో గ్రామ సభ రసాభాసగా ముగిసింది

### మాజీ సర్పంచ్ ఆకుల వెంకటేశం.



తెలంగాణ పత్రిక జనవరి 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో. ప్రజా పాలన గ్రామసభ రస బసగా ముగిసిందని,మాజీ సర్పంచి ఆకుల వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ.అధికారులు నాయకులు అసలైన నిరుపేద లకు సంక్షేమ పథకాలు అందే విధంగా వారికి న్యాయం చేయాలని మాట్లాడినారు.

## వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం



తెలంగాణ పత్రిక వలిగొండ జనవరి 24. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు గుండు దానయ్య వలిగొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసినారు . వారిని వారి బంధువులు చెరుకు మహేష్ గౌడ్ మరియు రాగీరు మల్లేష్ గౌడ్ కలసి గుండు దానయ్యను శాలువాతో సన్మానం చేసినారు.

## తుంగతుర్తిలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్మారక అమర జ్యోతిని ప్రారంభించి మాట్లాడిన సిపిఎం నాయకులు

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి: షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 24. తుంగతుర్తి మండల కేంద్రంలోని సెంటర్లో శుక్రవారం రోజున కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్మారక అమర జ్యోతిని ప్రారంభించి మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రంగన్న, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాటి విజయమ్మ, కోటగోపి, చెరుకు యాకలక్ష్మి, మట్టపల్లి సైదులు, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

## శాసనసభ్యులు బాలు నాయక్-పథకాలు మీ ఇంటి వద్దకే రావాలనే ఉద్దేశంతో గ్రామ సభలు :జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 24:ప్రజలు అందించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ తెలిపారు.శుక్రవారం నాడు కొండమల్లేపల్లి, పి.ఏ. పల్లి మండల కేంద్రాలలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. దరఖాస్తులు ఇవ్వని వారు ఎవరైనా ఉంటే వారి వద్ద నుండి కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,నిజమైన అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.రాష్ట్రంలో ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక సంవత్సరానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని,ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, మీకోసమే ఈ ప్రభుత్వం ఉందని, దేశంలోనే ఒక సంవత్సర కాలంలో ఏ ప్రభుత్వం చేయని పనిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందని తెలిపారు.గత ప్రభుత్వం రైతుబంధు క్రింద రోడ్లు, వెంచర్లు, గుట్టలు, కొండలు వంటి వ్యవసాయ యోగ్యం కాని భూములకు 25 వేల కోట్లు వ్యర్థం చేసిందని అన్నారు. సాగుభూమి అయిన ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు చొప్పున జనవరి 26 నుండి అమలు చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. భూమి లేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద అందించి నిరుపేద రైతు కూలీలకు అండగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. పేదవారికి సరైన వైద్య సౌకర్యాలు అందించాలనేదే మా ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల నుండి 200 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు, అలాగే కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. సాగునీటి రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని, ఏదుల నుండి డిండికి ఎత్తిపోతల పథకానికి గాను 1860 కోట్ల నిధుల మంజూరి ఉత్తర్వులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ పథకం ద్వారా దేవరకొండ, మునుగోడు నియోజక వర్గాలకు సంబంధించి 3 లక్షల 50 వేల ఎకరాలు సాగులోకి రావడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం అని, ఈ ప్రక్రియ ఏ ఒక్క రోజుతో కూడా ఆగిపోదని, ఆఖరి పేదవారి వరకు కూడా ఈ పథకాలను అందించడం ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ...ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించడం నిరంతర ప్రక్రియ అని, గ్రామ సభలలో దరఖాస్తులు అందించలేకపోయిన వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు అందించవచ్చని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం మీ ఇంటి వద్దకే రావాలనే ఉద్దేశంతో ఈ గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రేషన్ కార్డుల దరఖాస్తులపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి, పేదవారికి సంక్షేమ పథకాలు అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, తదితర పథకాల కింద గ్రామ



సభలలో చదువుతున్న జాబితా ఖరారు అయినది కాదని, ప్రజా పాలన, కులగణన, గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే చదవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్కరికి రేషన్ కార్డు కానీ, ఇందిరమ్మ ఇండ్లు గాని మంజూరు చేయలేదని, ప్రజలు ఎవరు అపోహలకు గురికా వద్దన్నారు.అనంతరం పి.ఏ. పల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూలులో వాటర్ ప్లాంట్ ను శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.కార్యక్రమాలలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, అసిస్టెంట్ పోలీస్ సూపరింటెండెంట్ మౌనిక, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవోలు, తహసిల్దారులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయాలు,, కాకర్ల అమూల్య సేవలు

### జనవరి 25 కాకర్ల సుబ్బారావు జయంతి



కాకర సుబ్బారావు ఈరుద్దిన రేడియో లాజిస్ట్ నిమ్స్ ఆస్పత్రికి అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది, వైద్యశాస్త్రంలో ఆయన చేసిన సేవలకు గాను 2000 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని ఇచ్చింది, కాకర సుబ్బారావు 1925 జనవరి 25న కృష్ణాజిల్లా పెడబుచ్చేది గ్రామంలో ఒక మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు తమ గ్రామంలో పాఠశాల లేని కారణాల సుబ్బారావు ఏడవ తరగతి వరకు ఇంటి వద్ద చదువుకున్నారు, అనంతరము గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న చల్లపల్లి పాఠశాలలో చదువు పూర్తి చేశారు, 1937 1944 మధ్యలో బందరులోని హిందూ కళాశాలలో పట్టభద్రుడు అయ్యాడు ఆయన మొదట ఇంజనీర్ కావాలనుకున్న విశాఖపట్నంలో ఎంబిబిఎస్ కి సీట్ రాగా తమ వారికి ఎవరికీ తెలియకుండా విశాఖపట్నం వెళ్లి ఆంధ్ర వైద్య కళాశాలలో వైద్య విద్యలు చేరారు 1950లో ఉత్తీర్ణుడయ్యారు తర్వాత భారత సైన్యంలో పనిచేయాలనుకున్న కొన్ని అనారోగ్య సమస్యల వలన అధికారులు అంగీకరించలేదు 1951 వ సంవత్సరంలో హౌస్ సర్జన్ చేసిన తర్వాత వైద్యంలో ఉన్నత విద్య కోసం ప్రత్యేక పారితో అమెరికా వెళ్లి న్యూయార్క్ విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్ పూర్తి చేశారు అమెరికన్ కాలేజ్ ఆఫ్ రేడియాలజీలో ఫెలోషిప్ కూడా పూర్తి చేసి స్వదేశానికి తిరిగి వచ్చారు అమెరికాలో వైద్య పరీక్షలైన అనంతరము అమెరికా రేడియాలజీ బోర్డు పరీక్షలలో 1955వ సంవత్సరంలో ఉత్తీర్ న్యూ ఇయర్ నగరంలోని ఆసుపత్రులలో పద్ధతి 504 నుండి 56 వరకు సంవత్సర కాలం పని చేశారు సుబ్బారావు 1956వ సంవత్సరంలో ఇండియా తిరిగి వచ్చే హైదరాబాద్ నగరంలో ఉన్న ఉస్మానియా వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా చేరి అక్కడే ప్రధాన రేడియోలజిస్ట్ గా పదో తరగతి పొందారు 1970లో సుబ్బారావు బల్లి అమెరికా వెళ్లి యునైటెడ్ కింగ్డమ్ వారి ఫెలో ఆఫ్ రాయల్ కాలేజ్ ఆఫ్ రెడ్యాలజిస్ట్ అనే పట్ల సంపాదించుకున్నారు అమెరికాలోని అనేక ఆసుపత్రులలో పనిచేశారు 1886 సంవత్సరంలో నందమూరి తారక రామారావు వాస ఆంధ్రులకు చేసిన విజ్ఞప్తి మేరకు సుబ్బారావు స్వదేశానికి తిరిగి వచ్చి హైదరాబాదులోని ఎగ్జామ్స్ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్( నిమ్స్) లో చేరారు, విమ్స్ ఆసుపత్రి సుబ్బారావు చేరిక మునుపు వరకు ఎముకల ఆసుపత్రిగా ప్రసిద్ధి చెందింది, సుబ్బారావు అక్కడ చేరాక అన్ని విభాగాలను అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు కార్పోరేటు ఆసుపత్రులకు దిలీప్ అయినా స్థాయిని తీసుకొని వచ్చారు డిమ్స్ సంస్థ రాష్ట్ర దేశ వ్యాప్తంగా రోగుల చికిత్సపరంగా వైద్య వృత్తి శిక్షణ పరంగా పరిశోధన పరంగా పేర ఎన్నిక కలిగిన వైద్య సంస్థగా కృషి చేశారు సుబ్బారావు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా మొట్టమొదటి అధ్యక్షులు వ్యవస్థాపకులు సుబ్బారావు రేడియాలజీలో అనేక పుస్తకాలు జర్నల్స్ లో పరిశోధన వ్యాసాలు రాశారు దేశ విదేశాలలో వైద్య ఉపన్యాసాలు ఇచ్చారు 50 ఏళ్ల అనుభవంలో అనేక బహుమతులు సన్మానాలు పొందారు సుబ్బారావు వైద్య శాఖకు మానవాళికి చేసిన సేవకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2000 సంవత్సరంలో పద్మశ్రీ అవార్డు ప్రధానం చేసి సత్కరించింది ఇండియా రేడియోలోజికల్ అండ్ ఇమేజింగ్ అసోసియేషన్ అనుబంధ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డాక్టర్ సుబ్బారావుకు 2001 మార్చి 17న జీవితకాలపు కృషి అవార్డు ప్రధానం చేశారు, కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 1921 ఏప్రిల్ 16న మరణించారు



సేకరణ : ఆనంద అనుదీప జర్నలిస్ట్

## మడమ తిప్పని మహా నాయకుడు భారతరత్న కర్పూరి ఠాగూర్

### -ఘనంగా కర్పూరి ఠాగూర్ 101వ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 24:మడమ తిప్పని మహా నాయకుడు భారతరత్న జన నాయకుడు కర్పూరి ఠాగూర్ 101 వ జయంతి నీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ నాయి, గౌరవ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎలుగ పల్లి కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షులు రాయించి నరసింహ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని సమిష్టిపూర్ జిల్లా పితాంజయ గ్రామంలో ఒక నిరుపేద నాయి బ్రాహ్మణ (మంగలి) కుటుంబంలో 1924లో జనవరి 24న గోకుల్ ఠాగూర్ రామ్ దులారీ దేవి దంపతులకు ఆయన జన్మనిచ్చారు.సమాజం లోని అణగారిన వర్గాల కోసం కర్పూరి ఠాగూర్ ఎప్పుడు శ్రమించే వారిని సామాజిక న్యాయం అనేది ఆయన జీవితాన్ని కాదు రాజకీయ వ్యవహారాలను కూడా నడిపించిన ప్రధాన శక్తి అనే ఆయన ప్రవేశపెట్టిన కర్పూరి ఫార్ములా సామాజిక సమానత్వానికి గట్టి పునాది వేసిందన్నారు.రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటూనే సామాజిక న్యాయాన్ని స్థాపించడంలో ఆయన చూపించిన ధైర్యం అద్భుతం అని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ఆయన జీవితంలో ప్రధాన లక్ష్యంగా నిలిచిందన్నారు.దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసి చురుకైన పాత్ర పోషించి మరణాంతరం 36 సంవత్సరాల తర్వాత దేశంలో అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అందుకోవటం అనేది అత్యంత అరుదైన ఘనత అని అలాంటి గొప్ప వ్యక్తుల్లో ఒకరైన భారతరత్న కర్పూరి ఠాగూర్ అని,కర్పూరి ఠాగూర్ 19



70-71 మరియు 1977-79 మధ్య రెండు పర్యాయాలు బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేశారని, ఆయన వెనకబడిన కులాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ రాజకీయ ఒత్తిళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్న మహోన్నతమైన వ్యక్తి అని,సామాజిక న్యాయానికి అంకితమైన ఆయన వెనుకబడిన వర్గాలలో విద్యా,ఉద్యోగ రంగాలలో వెలుగులు నింపారన్నారు.కర్పూరి ఠాగూర్ నాయకత్వం, సమానత్వానికి ప్రతికగా నిలిచి భారత రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎలగపల్లి కృష్ణమూర్తి,జంపాల పాండు,మేడిపల్లి సైదులు,మానియాస్ యాదగిరి, ఎలగపెల్లి రమేష్, నాగబెల్లియాదగిరి, ఆర్గనైజర్ శ్రీకాంత్,రాము, యువ రాజు,నాయి బ్రాహ్మణ పట్టణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారత మాత చిత్ర పటానికి పూజా కార్యక్రమం

కొడిమ్యాల జనవరి 24().కొడిమ్యాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ధర్మ జాగరణ, ఆరెస్సెస్, విశ్వహిందూ పరిషత్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో భరతమాత పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ప్రతి సంవత్సరం ఈ పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలుపుతూ మన భారత దేశాన్ని, మన భూమిని భారతమాతగా భావించి పూజ చేయడం సనాతన ధర్మంలో భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ ప్రముఖ బండారి సత్తయ్య, మండల ఉప ప్రముఖ్ మంచాల. శ్రీనివాస్, విహెచ్పి మండల అధ్యక్షులు మాణిక్యం శ్రీనివాస్, వి హెచ్ పి గ్రామ అధ్యక్షులు ఎర్రోజు శ్రీధర్, సింగిరెడ్డి తిఈరోజు కొడిమ్యాల మండల కేంద్రంలో ధర్మ జాగరణ, ఆరెస్సెస్, విశ్వహిందూ పరిషత్ మరియు హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారతమాత పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలుపుతూ మన భారత దేశాన్ని, మన భూమిని భారతమాతగా భావించి పూజ చేయడం సనాతన ధర్మంలో భాగమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ జాగరణ ప్రముఖ సత్తయ్య, మండల ఉప ప్రముఖ్ మంచాల. శ్రీనివాస్ , విహెచ్పి మండల అధ్యక్షులు మాణిక్యం శ్రీనివాస్,సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,చెన్న దేవేందర్ , కంచర్ల గంగాచారి, రామచంద్రం, శ్రీనివాస్, ,ఎర్రోజు శ్రీధర్, ముమ్మడి విజయ్,చెన్న దేవయ్య , రామస్వామి, అడ్లగట్ట రమేష్,బోగ రాకేష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.రుపతి రెడ్డి, కంచర్ల గంగాచారి,రామచంద్రం, శ్రీనివాస్, ముమ్మడి విజయ్,చెన్న దేవయ్య, రామస్వామి, అడ్లగట్ట రమేష్, బోగ రాకేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవం



ధర్మసాగర్ జనవరి 24 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ శివారులో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో కేజీబీవీ ప్రిన్సిపల్ మాధవి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జి సి డి ఓ ( జిల్లా బాలికా అభివృద్ధి అధికారి) ఎస్ సునీత విచ్చేసి బాలికల విద్య ప్రాముఖ్యతను గూర్చి విద్యార్థినిలకు వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థినిల నాటక నృత్య (సాంస్కృతిక) సెల్ఫ్ డిఫెన్స్ (ఆత్మరక్షణ విద్య) ప్రదర్శనలను తిలకించి బాలికలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు రాధిక పుణ్యవతి రజిత స్వాతి సువర్ణ పద్మ సరిత ప్రసన్న విద్యాలయ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గురుకుల 5వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

రాయికోడ్ తెలంగాణ పత్రిక జనవరి 24:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రాయికోడ్ మండల పరిధిలోని అల్లపూర్ గ్రామ శివారులో బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశాలకు ఆహ్వానం ఆహ్వానం సేకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దత్తరాణి ఓ ప్రకటనలో తెలిపారు అర్హులైన అభ్యర్థులు ఫిబ్రవరి 1 లోపు ఆన్లైన్లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని చేసుకోవాలన్నారు ఐదవ తరగతిలో తరగతితో పాటు ఆరు ,ఏడు ,ఎనిమిది ,తొమ్మిదో తరగతిలో మిగిలి ఉన్న సీట్లను కూడా దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి కులము ఆదాయము ఆధార్ కార్డు నెంబర్ ఫోటో బర్త్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్షలు ఫిబ్రవరి 23న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు ఉంటుందని తెలిపారు

## మోడల్ స్కూల్ ను సందర్శించిన ప్యానల్ టీం



కొడిమ్యాల జనవరి 24.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశా లలో శుక్రవారం పానల్ టీం సందర్శించింది . మోడల్ స్కూల్లో ఉపాధ్యాయుల బోధన తీరు, పాఠశాల నిర్వ హణ, పాఠశాలల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ వంటి పలు అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు . పాఠశాలలో క్రీడా పోటీల నిర్వహణను, బ్యాటేసియన్ , అగ్రికల్చర్ ఒకేషనల్ విద్యా విధానంలోని ప్రాజెక్టులను భోధన పని తీరును పరిశీలించారు. ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యార్థుల సంఖ్యను పెంచవలసిన అవసరం బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు బి లావణ్య, నాగ సుధారాణి, ఆదిత్య, సంతోష్, కృష్ణ ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా ఎండి ఫక్రుద్దీన్.



కొత్తగూడెం ఆర్ సి జనవరి 24 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన ఎండి ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో పనిచేసిన వ్యక్తిగా గుర్తించి నాకు ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు కి రుణపడి ఉంటానని అన్నారు. మైనార్టీ ఆఫీస్ ఓపెనింగ్ సందర్భంగా నియామకం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మైముద్ ఖాన్. అసెంబ్లీ ప్రెసిడెంట్ గౌస్మొయినుద్దీన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కరీం పాషా, జిల్లా సెక్రెటరీ గౌస్ పాష, టౌన్ ప్రెసిడెంట్ జానీ పాష,,టౌన్ వైస్ ప్రెసిడెంట్ అక్బర్,టౌన్ సెక్రటరీ కమ్మర్, వీరందరికీ కృతజ్ఞతలు తెలిపినారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ కార్యాలయం ప్రారంభోత్సవం



కొత్తగూడెం ఆర్ సి జనవరి 24 (తెలంగాణ పత్రిక)ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ కార్యలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదేం వీరయ్య.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. తదితరులు పాల్గొన్నారు.

## బర్త్డే వేడుకలకు హాజరై అబ్బాయిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి శుక్రవారం గజ్వేల్ లో జరిగిన బర్త్డే వేడుకలకు హాజరై అబ్బాయికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లేశం తమ్ముడు కొడుకు జన్మదిన వేడుకల్లో నర్సారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ తదితరులతో కలిసి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు ఎస్సై రవికాంతరావు

తొగుట, జనవరి24(తెలంగాణ పత్రిక):జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం తొగుట మండల కేంద్రంలో ఎస్సై రవి కాంతారావు సిబ్బందితో కలిసి వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆటో డ్రైవర్లకు, వాహనాదారు లకు ట్రాఫిక్ రోడ్డు నిబంధనల పై గురించి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు.మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్ల వద్దన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకే వార్డు సభలు

## 45వ వార్డు సభలో మున్సిపల్ ఈఈ కిరణ్



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 24 :సూర్యాపేట పట్టణంలో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకే ప్రభుత్వం వార్డు సభలను ఏర్పాటు చేసిందని మున్సిపల్ ఈ ఈ కిరణ్ అన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసే క్రమంలో 45వ వార్డులో ఏర్పాటుచేసిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మ భరోసా, ఇందిరమ్మ భరోసా పథకాలను అమలు చేసేందుకే ఈ వార్డు సభలను నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం అధికారులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను చదివి వినిపిస్తున్నారని అందులో పేర్లు రానివారు మరల పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకుంటే అధికారులు సర్వే నిర్వహించి నిష్పక్షపాతంగా అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించేందుకు కృషి చేస్తారని తెలిపారు. అనరులకు పథకాలు అందిస్తే తాను ఊరుకోనని ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఉపేంద్ర చారి, వార్డు నాయకులు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి



కొడిమ్యాల. జనవరి 24. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల అధ్యక్షులు శుక్రవారం భారతీయా జనతా పార్టీ శ్రీ బండ నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల పార్టీ కార్యాలయం లో పత్రిక ముఖంగా మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో లో ఆరు గ్యారంటీ లు ప్రభుత్వం ప్రతిష్టత్మకం గా అమలు చేస్తున్నం అని గ్రామ సభల పేరున ప్రజా ధనం వృధా ప్రజల సమయం వృధా చేయడమే కాకుండా ప్రజా పాలనా పేరున కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం నిమిత్తం తప్ప ప్రజలకి మేలు చేసే విధంగా లెదు . ఆరు గ్యారంటీ లు అమలు సాధ్యం కాదని తెలిసి .. ప్రజల దృష్టి మరల్చేందుకు. గ్రామ సభ పేరున స్థానిక సంస్థ లో లబ్ది పొదలని కాంగ్రెస్ యోచిస్తుందని..అస్సలు ఆత్మీయ భరోసా అని పేద భూమిలేని అర్హులని ఏ విధంగా గుర్తిస్తా రో తెలియ చేయకుండా . వారికి న్యాయం చేసే ఆలోచన ప్రజలకి వివరించ కుండా పేర్లు చదివి గ్రామ సభ అయిపోయిందని అధికారులు వెళ్లి పోవడం శోచనీయం.పత్రిక ప్రకటన లే తప్ప మహా లక్ష్మి పథకం లో ఇచ్చిన హామీల ఊసు లేదు.అర్హులైన భూమి లేని పేద లకి నెలకి 12000 రూపాయిలు ఎలాంటి షరతులు లేకుండా ఇస్తామని వాగ్దానాలు ఎన్నికలో ఇచ్చి. 2023-2024 సంవత్సరాలనుండి బేషరత్ గా ఉపాధి భూమి లేని కూలీలకు వర్తింప చేయాలనీ భారతీయా జనతా పార్టీ మండల శాఖ ధ్వారా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ని డిమాండ్ చేస్తున్నాము.

## ఘనంగా పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు అభినందన సభ...





హుజురాబాద్ జనవరి 24 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్నందున వారికి మున్సిపల్ చైర్మెన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, కమిషనర్ మొహమ్మద్ అయాజ్ ల అధ్యక్షతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రవేశపెట్టిన డంపింగ్ యార్డ్ ప్రహరీ గోడ నిర్మాణానికి 5లక్షలు, పోస్ట్ ఆఫీస్ పక్కనగల వాటర్ ట్యాంక్ ప్రహరీ గోడ, గేట్ కు 2లక్షలు, 2025-26 వార్షిక సంవత్సర ఉద్యోగుల జీతభత్యాలను రెన్వియల్ వంటి 12 అంశాలను పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంతగానో పాలకవర్గ సభ్యులు కృషి చేశారని, పది సంవత్సరాల్లో అభివృద్ధి కానీ మున్సిపాలిటైని ఈ పాలకవర్గ హయంలో అభివృద్ధి జరిగిందని వారు తెలిపారు. ఈ పాలకవర్గ అభివృద్ధిలో ఇప్పటికీ ఎప్పటికీ తోడు ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్. రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న, పాలకవర్గ సభ్యులను శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## డప్పుతో దరువేస్తూ... కదం తొక్కుదాం -మన హక్కుల సాధనకై గొంతు ఎత్తుదాం

### - లక్ష డప్పుల సౌండ్ పాలకుల గుండెల్లో రీసౌండ్ మోగాలి- మాదిగ జర్నలిస్ట్ లారా వేలాదిగా తరలి రాండి- జాతీయ అధ్యక్షులు దాస్ మాతంగి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 24:లక్ష డప్పులు చేసే సౌండ్ రిజర్వేషన్ కై మాట ఇచ్చి తప్పుతున్న పాలకుల గుండెల్లో రిసౌండ్ లు మోగాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ అధ్యక్షులు దాస్ మాతంగి పేర్కొన్నారు.లక్ష డప్పులు వేల గొంతులువర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7 న లక్ష డప్పులు వేల గొంతులు విజయవంతానికి ప్రతి మాదిగ జర్నలిస్టు హైదరాబాద్ కు తరలిరావాలని కోరుతూ శుక్రవారం కోదాడ లో ఎమ్మెస్ కళాశాల ఆడిటోరియంలో రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అధ్యక్షతన జరిగిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం సమావేశానికి ముఖ్యఅతిథిగాహాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లక్షల డప్పులతో చాటింపు లక్ష డప్పులు - వెయ్యి గొంతుల సభను విజయవంతం చేద్దాంలక్ష డప్పులు - వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయాలని వర్గీకరణ అమలు కొరకు జరుగుతున్న ఈ సమరంలో లక్షల డప్పులతో అక్షర దండు కదలి వచ్చి ఫిబ్రవరి 7 వ తేదీన హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై జరుగు సభను విజయవంతం చేయడానికై తరలి రావాలని పిలుపు నిచ్చారు.మాదిగలతో కలిసి డప్పు కొట్టి మరీ చెప్తున్నా వర్గీకరణ అమలుకై జరిగే ప్రజాపోరుకు మా సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ ఇంచార్జ్ లక్ష్మణ్, రాష్ట్ర కన్వీనర్ అశోక్, ఎం జె ఎఫ్, రాష్ట్ర అధ్యక్షులు రమేష్, జాతీయ నాయకులు అశోక్, నల్గొండ అధ్యక్షులు రవీందర్, బంక వెంకటరత్నం, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, రవీందర్, బాబు, మహేష్, సునీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన : వనమా రాఘవ



కొత్తగూడెం ఆర్ సి జనవరి 24 (తెలంగాణ పత్రిక) జన్మదినం జరుపు కుంటున్న బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు శ్రీ వద్దిరాజు రవిచంద్ర గారి ఖమ్మంలోని స్వగృహానికి వెళ్లి గజమాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవేందర్ గారు.వనమా రాఘవ వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు గారు, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, మాజీ ఎంపీపీలు బాదావత్ శాంతి, బుక్య సోనా, కౌన్సిలర్ రుక్మిందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కనగాల బాలకృష్ణ, చందు నాయక్, రవిచంద్ర, ఆర్కె శ్రీరాములు, పూసల విశ్వనాథం, ఆరిఫ్ ఖాన్, నవతన, బొమ్మిడి రమాకాంత్, హైమత్, బంధుగుల శ్రీధర్, మంజుల, వినోద్, మజీద్, గౌస్, కొయ్యాడ శీను, సురేందర్, రామారావు, బాచి, పూల రవీందర్ మరియు బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించే వాహనాలను నడపాలి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలను నడపాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని ములుగు ఎస్సై విజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎస్సై సిబ్బందితో కలిసి అచ్చాయపల్లి గ్రామంలో గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. సీట్ బెల్ట్ వాడకం, హెల్మెట్ వాడకం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

### గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 24, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి వర్గల్ గ్రామపంచాయతీ వద్ద గ్రామ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సీట్ బెల్ట్ వాడకం, హెల్మెట్ వాడకం, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే మురళీ నాయక్

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 24: వాటర్ ప్లాంట్ ద్వారా శుద్ధమైన త్రాగు జలాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ గ్రామస్తులకు సూచించారు. మండలంలోని అయ్యగారి పల్లి లో దాతలు వద్దిరాజు నారాయణ వెంకట నరసమ్మల స్మారకార్థం కుమారులు కిషన్ బ్రదర్స్, కటికనేని నేహాల్ బాబు,ఎస్ ఎం హుస్సేన్,గుజ్జుల రామారావు ల సహకారంతో నిర్మించిన నీటి శుద్ధీకరణ యంత్రాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోరిక మేరకు గ్రామస్తుల ఆరోగ్యాన్ని ఆకాంక్షిస్తూ దాతలు వాటర్ ప్లాంట్ను ఏర్పాటుచేయడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో కేసముద్రం ఏఎంసీ చైర్మన్ గంటా సంజీవరెడ్డి,వైస్ చైర్మన్ అంబటి మహేందర్, పిఎసిఎస్ ఏఎంసి డైరెక్టర్లు కొట్టం మహేందర్,కొట్టం రాము, కాంగ్రెస్ జిల్లా మండల గ్రామ నాయకులు చిన్నాల కట్టయ్య యాదవ్,బాబురావు,సతీష్,రాజేందర్ రెడ్డి,శోభన్, మురళి,కొయ్యడి యాకాంతం గౌడ్ చీకటి స్టాలిన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలి





కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 24.కోటగిరి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మిర్జాపూర్ చిన్న సాయన్న ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల్లో డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని తహసిల్దార్ గంగాధర్ కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో కళాశాలలో గురుకుల పాఠశాలలో కళాశాలలో ప్రవేట్ పాఠశాలలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి గణతంత్ర వేడుకలు ఘనంగా జరపాలని ఆయన కోరారు. నేటికీ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆయన చిత్రపటానికి ఏర్పాటు చేయాలని అన్నారు.

## జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్

# చీకటి కార్తిక్ పై ఆరోపణలు అర్ధరహితం

**- చీకటి కార్తిక్ మాదిగ సామాజిక వర్గం అని,జీర్ణించు కోలేని కొందరు వెనుక నుంచి చేస్తున్న కుట్ర.- 16 వేల మెజార్టీతో గెలిచిన చీకటి కార్తిక్ ఎదుగుదలను, ఓర్వలేని, పక్కనే ఉన్న ఓ దళిత సామాజిక వర్గం చేస్తున్న నీచ రాజకీయం.- చీకటి కార్తిక్ కు మాదిగ జే.ఏ.సి.అండగా ఉంటదని తెలియజేస్తున్నాము.- మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ:- మోదుగు జోగారావు.**

కొత్తగూడెం ఆర్ సి జనవరి 24 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కూలి లైన్ లో మాదిగ జే.ఏ.సి.ముఖ్యనాయకుల అత్యవసర సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు శ్రీ గౌ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి ప్రధాన అనుచరుడు చీకటి కార్తిక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి,16 వేల మెజార్టీతో గెలిచిన విషయం తెలిసిందే.బి.ఆర్.యస్. పార్టీ నుంచి వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని ఒక్క చీకటి కార్తిక్ ను అనటం అర్ధరహితం అని అన్నారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో ఉన్న మంత్రులు శ్రీ గౌ తుమ్మల నాగేశ్వరావు.,శ్రీ గౌ సీతక్క ,మన డైనమిక్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ గౌ రేవంత్ రెడ్డి. వీరందరిని కూడా మీరు ఈ విధంగా విమర్శిస్తున్నారా,ఇది అంతా చూస్తుంటే మీతో ఎవ్వరో చేపిస్తున్నారని మాకు అనుమానం వస్తుంది.ఎంతో కష్ట పడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వస్తే,మీ పిల్ల చేష్టలు వలన కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగే ప్రమాదం ఉన్నది.గాంధీభవన్ లో చీకటి కార్తిక్ విషయంలో గొడవ చేసిన వారి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీని కొరతవున్నాము.చీకటి కార్తిక్ ఒక మాదిగ సామాజిక



వర్గం అనే,అతని ఎదుగుదలను ఓర్వ లేని,నిత్యం పక్కనే ఉండే దళిత సామాజిక వర్గంలోని కొందరు ఈ విధమైన చిల్లర రాజకీయాలు చేసి,కాంగ్రెస్ పార్టీకి నష్టం చేయవద్దు అని,వారు కూడా సమాజంలో అబాసూ పాలు కావద్దు అని తెలియజేస్తున్నాం.చీకటి కార్తిక్ కు మాదిగ జే.ఏ.సి.నిత్యం అండగా ఉంటదిని తెలియజేసినారు.ఈ సమావేశంలో మాదిగ జే.ఏ.సి.నాయకులు జే.రాజేష్,పి.కుమార్,యన్.సత్యనా రాయణ తదితరులు పాలుగోన్నారు.

# గణతంత్రమే నిజమైన స్వాతంత్రం

**- సామ్రాజ్య వాద పాలన నుంచి ప్రజాతంత్ర (గణ - రిపబ్లిక్) పాలన అమలు విజయోత్సవ- బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక, ప్రజా సంఘాలు, అంబేద్కరిస్టులు, బహుజన ప్రజాస్వానిక వాదులు అందరికీ గౌరవ ఆహ్వానం-ధర్మ సమాజ్ జిల్లా నాయకులు, కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి సామ్రాట్ సంజీవన్ మహారాజ్**

కొత్తగూడెం ఆర్ సి జనవరి 24 (తెలంగాణ పత్రిక) :ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలు రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని అత్యంత ప్రతిష్టాత్మక దినోత్సవం గా నిర్వహించుకుంటాయి. కానీ భారతదేశం అందుకు భిన్నం..!? స్వాతంత్ర గణతంత్ర ఫలాలు ప్రభుత్వాల ద్వారా అందాల్సిన విద్య వైద్యం ఉపాధి వంటి కనీస మౌలిక సదుపాయాలు 90% బీసీ ఎస్సీ ఎస్టీ సమాజానికి అందని ద్రాక్షగా మారాయి. అందుకోసమే బాధిత వర్గాలను పాలకులు చేసే భారత రాజ్యాంగ లక్ష్యాలను అర్థం చేసుకుంటూ, అమలు చేసుకునే దిశగా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని బాధిత వర్గాలు సంఘటితం కావాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా మండల కేంద్రాలలో ప్రభుత్వం వేడుకలు నిర్వహించడానికి, రాజ్యాంగంపై అవగాహన కల్పించడానికి మక్కువ చూపకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నిజమైన భాగస్వామ్యం, గుర్తింపు, నేటి విద్య ఉపాధి ఫలాలు హక్కులు ప్రత్యేక విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు అందుతున్నాయంటే భారత రాజ్యాంగం ద్వారా జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాట కృషి ఫలితమే. అందుకుగాను ధర్మ సమాజ్ పార్టీ అధినాయకులు డాక్టర్ విశారదన్ మహారాజ్ అధ్యక్షతన రాష్ట్ర వ్యాప్తంగా ఆ మహాశయుని చిత్రపటాన్ని, రాజ్యాంగాన్ని జెండా వందన వేడుకలో ఉ



ంచి సము చిత స్థానం ఇవ్వాలని ప్రభుత్వానికి బిసి ఎస్సి ఎస్టి రాజ్యాధికార జేఏసీ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా ఉత్తరాలు రాస్తూ డిమాం డ్ తెలియజేయడం జరిగింది. ప్రజాస్వా మిక న్యాయపరమైన పౌర డిమాండ్లను గౌరవిస్తూ తెలంగాణ ముఖ్య మంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి అమలు పరుస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రేపు కొత్తగూడెం కేంద్రం గా పోస్ట్ ఆఫీస్ (అంబేద్కర్ సెంటర్ లో) జనవరి 26 అనగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు రాజ్యాంగ అమలుతో ప్రాణం పోసుకున్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీకులసంఘాలు, ప్రజా సంఘాలు, మహిళ సం ఘాలు, విద్యావంతులు, ఉద్యోగ సమాజం, యువతి యువకులు, ప్రజాస్వామ్యవాదులు, అంబేద్కరిస్టులను పేరుపేరునా ఆహ్వానిస్తూ కుల మత పార్టీ వర్గ రహితంగా అందరు పాల్గొనీ గలరని ఆహ్వానిస్తున్నామని జిల్లా నాయకులు సామ్రాట్ సంజీవన మహారాజ్, ఎట్టి ప్రశాంత్ దొర తెలియజేశారు.

## జనవరి 26న జరుగునున్న గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి



వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) జనవరి 24: ములుగు జిల్లా నూగురు వెంకటాపురం ప్రభుత్వ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలి మండల తాసిల్దార్ లక్ష్మీ రాజయ్య కి వినతిపత్రం అందజేశారు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 76 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ నెల 26వ తేదీని నిర్వహించనున్న గణతంత్ర వేడుకల్లో రాష్ట్రవ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ ప్రవేట్ కార్యాలయాల్లో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుచున్నాము రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహెూ రాత్రులు కష్టపడి తన ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా భారత దేశ అభ్యున్నతిని ఆనాడి కాంతించి అంబేద్కర్ మన భారత రాజ్యాంగాన్ని రచించారు తద్వారా మనం ప్రతి సంవత్సరం జనవరి 26 వ తారీకున గణతంత్ర వేడుకలు నిర్వహించుకుంటున్న విషయం విధితమే కానీ కొన్ని కార్యాలయాలలో నేటికీ అంబేద్కర్ గారి చిత్రపటం లేకపోవటం శోచనీయం. కావున ఏలిన వారైనా తమరి ద్వారా ప్రతి ప్రభుత్వం ప్రైవేట్ కార్యాలయాలలో అంబేద్కర్ గారి చిత్రపటాన్ని గణతంత్ర వేడుకల్లో విధిగా ఉంచేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని తమరి ద్వారా తిప్పనపల్లి రాంబాబు విజ్ఞప్తి చేశారు.

# ఇటుక బట్టీలకు అనుమతులు లేకుంటే కఠిన చర్యలు

## సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలేంపాటి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 24: రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇటుక బట్టీల నిర్వాహకులు అన్ని రకాల అనుమతులు తీసుకోకుంటే కఠిన చర్యలు చేపడతామని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాలేం పాటి హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నేటి ఉదయం తనకు ఫోన్ ద్వారా ఇటుక బటీలు పనిచేసే కార్మికులు పంపిన సందేశంలో ఒరిస్సా రాష్ట్రం చెందిన తాము గూడూరు గ్రామ సమీపంలో ఉన్న ఇటుక బట్టీలో తమ పని చేస్తున్నామని, తమకు ఎలాంటి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయకుండా వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని చేసిన ఫిర్యాదు మీదట డి.ఎస్.పి, రెవెన్యూ అధికారులు, రూరల్ పోలీసులు కార్మిక శాఖ అధికారులతో కలిసి గూడూరు లో ఉన్న తిరుమల బ్రిక్స్ ఇండస్ట్రీస్ ను తనిఖీ చేయగా వారు ముందు జాగ్రత్తగా అక్కడ పనిచేసే కార్మికులను దాచిపెట్టారని, ఆ విషయాన్ని పోలీసులు శోధించి ఒక గదిలో బంధించబడి ఉన్న 12 మంది కార్మికులు నలుగురు బాల కార్మికులు మొత్తం 16 మంది కార్మికులను గుర్తించి వారి ఫిర్యాదు ప్రకారం వారి సమస్యలను అడిగి తెలుసుకునగా ఎలాంటి సదుపాయాలు లేకుండా తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారని, ఈ విషయమై



ఇటుక బట్టిలో పరిశీలించగా ఎలాంటి అనుమతులు లేవని, కార్మికులకు కల్పించాల్సిన మాలిక సదుపాయాలు కూడా లేవని, కార్మికశాఖ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీల ప్రాంతంలో ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలని కానీ ఎలాంటి సదుపాయాలు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి యజమానులపై చట్టపరమైన చర్యలు చేపడతామని వివరిస్తూ ఇక మీదట ఈ ప్రాంతంలో ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విషయమై సోమవారం 27వ తేదీ డివిజన్ పరిధిలోని ఇటుక బట్టీల యాజమాన్యాలతో సమావేశం ఏర్పాటు చేసి అన్ని నిబంధనలు కచ్చితంగా అమలు చేసేలా వివరిస్తామన్నారు. ఆయన వెంట తాసిల్దార్ హరిబాబు ఉన్నారు.

## తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలో ప్రవేశాలు దరఖాస్తు చేసుకోవాలి

నర్సాపూర్ప్రతినిధిజనవరి24.(తెలంగాణదినపత్రిక) .తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ స్కూల్ అండ్ కాలేజ్ బాయ్స్1 నర్సాపూర్ 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుంచి 8వ తరగతి మరియు ఇంటర్మీడియట్ 1వ, 2వ సంవత్సరం ప్రవేశాలు ప్రారంభం కావటంతో, విద్యార్థులకు ఉత్తమమైన విద్యాబోధనతో ఒక గొప్ప అవకాశాన్ని అందిస్తోంది. గత సంవత్సరం ఈ సంస్థ 10వ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించింది, ఈ సంస్థ అద్భుతమైన విద్యా ప్రమాణాలను సూచిస్తుంది. ఈ సంస్థ నుండి వచ్చిన ఒక ప్రత్యేక విజయం, అమీర్ఉద్దీన్ అనే బై.పి.సి. విద్యార్థి 3385 రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించి వికారాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు పొందాడు. ఈ విజయంతో పాటు, గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాలు కూడా ఆశాజనకంగా నిలిచాయి. బాలకృష్ణ 465/470, అక్బర్ అలీ 409/440, ఎం.రమేశ్ 893/1000 మరియు మహేందర్ రెడ్డి 914/1000 స్కోర్లు సాధించి మరింత అద్భుతమైన ఫలితాలను అందించారు. ప్రిన్సిపల్ నసీమా షైక్ గారు, తెలంగాణ ప్రభుత్వం



అందిస్తున్న అత్యుత్తమ వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఈ వసతులు విద్యార్థుల ఆత్మవిశ్వాసం, విద్య, మరియు సమగ్ర అభివృద్ధికి సహాయపడతాయని సూచించారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, మెరుగైన భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని ఆమె అభిప్రాయపడినారు.

# అంబేద్కర్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



పినపాక ఆర్ సి జనవరి 24( తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో గుట్ట మల్లారం ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కులాలన్నీ ఐక్యంగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి పాటు రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు అభివృద్ధి చెందాలని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్ఫూర్తితో వారు కల్పించిన రిజర్వేషన్లు హక్కులు శుక్రవారం మీ ముందు నేను శాసనసభ్యుడిగా మాట్లాడటం జరుగుతుందని ఆయన అన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా రాజ్యాంగ రూపొందించడం జరిగిందని అన్నారు.

అంబేద్కర్ భవనానికి నిర్మాణం పూర్తి వరకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న సింగరేణి కాలరీ సంస్థ ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు సహకారం అందించడం ఇది ప్రజలకు శ్రేయస్కారంగా ఉండటం చాలా హర్షించదగ్గ విషయమని అని అన్నారు. అలాగే సింగరేణి విస్తరణ కూడా స్థానిక ప్రజలు సహకరించాలని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఎస్సీ వర్గానికి చెందిన ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజ్యాంగ విధుల్లో ప్రజల సమస్యల్లో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నాయకులను ఎమ్మెల్యే సాలువ పూలదండలతో సత్కరించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దీనిని అందరు గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి మానవుడు వినియోగించుకోవాలని అప్పుడే సమసమాజ స్థాపనకు వీలు కుదురుతుందని ఆయన అన్నారు. రాజ్యాంగ విధులకు ఆటంకం కల్పించే విధంగా ఏ పౌరుడు ప్రవర్తించకూడదని చట్టానికి లోబడి పని చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల స్మారక స్థూపం నిర్మాణ భూమి పూజ

**- యావత్ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి స్మారక స్థూపం- రాష్ట్రంలో మొట్టమొదటి స్థూపం నిర్మాణంలో కోరుట్ల ప్రెస్ క్లబ్- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వడి నర్సింగ్ రావు**





కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 24. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల స్మారక స్థూపం నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల స్మారక స్తూపం ఎక్కడ లేదని ఇలాంటి మంచి ఆలోచన ఇప్పటివరకు ఎవరికి రాలేదని తన వంతు కృషిగా ఆర్థిక సాయం అందజేస్తానని తెలియజేశారు. ఇలాంటి స్తూపం మొట్టమొదటిసారి కోరుట్ల పట్టణంలో కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అతి త్వరలో నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని స్మారక స్తూపం ప్రారంభోత్సవం కార్యక్రమం పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించాలని వారు అన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా కృషి చేస్తామని తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, ఉపాధ్యక్షులు సలీం ఫారుఖి ప్రెస్ క్లబ్ కార్యవర్గం, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు మాట్లాడుతూ మా తోటి జర్నలిస్టు సోదరులు మరణించిన సందర్భంగా వారు ఏళ్ల తరబడి నిద్రలేకుండా ప్రజల సమస్యని ప్రభుత్వానికి తెలియజేస్తూ తమ ప్రాణాలని లెక్కచేయకుండా నిరంతరం ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజాసేవకు, సమాజానికి చేసిన సేవలను గుర్తించే విధంగా ఈ జర్నలిస్టుల స్మారక స్థూపం నిర్మించడం జరుగుతుందని అన్నారు. నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానన్న జువ్వాడి నర్సింగరావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అర్హులైన జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందేలా కృషి చేస్తానన్న వార్త చాలా ఆనందదాయకమని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జువ్వాడి నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లిఖార్జున్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ అధ్యక్షులు షికారి రామకృష్ణ , అంజు గౌడ్, ఉపాధ్యక్షులు సలీం ఫారుఖి, ఇలియాస్ ఖాన్, సీనియర్ పాత్రికేయులు బలిజ రాజిరెడ్డి, ఎండి ముబీన్, సాజిత్ అలీ, నవీన్, గోరుమంతుల నారాయణ, గజం శంకర్,లక్ష్మణ్, రాజేందర్, చిరంజీవి, సాయికృష్ణ , ముసవీర్, మిట్టపల్లి రమణ, గుండేటి లక్ష్మిరాజం, సంతోష్ ,వంగా ప్రభాకర్, మహమ్మద్ అలీ, హైమద్, నజ్జు, నవాబ్, నరేష్, సంతోష్, షికారి గోపి, నర్సింహా మూర్తి,శంకరాచారి, వెంకన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, నాయకులు అన్నం అనిల్, మచ్చ కవిత, సోగ్రాభి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం క్లబ్ సెక్రటరీగా కోనేరు పూర్ణచంద్రరావు ఎన్నిక

## తండ్రికి తగ్గ తనయుడి గా పేరుగాంచిన పూర్ణ

## స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు నిర్మింప చేసిన కొత్తగూడెం క్లబ్

కొత్తగూడెం ఆర్ సి జనవరి 24 (తెలంగాణ పత్రిక) అత్యంత పేరుగాంచిన కొత్తగూడెం క్లబ్ సెక్రెటరీగా కోనేరు పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శుక్రవారం కొత్తగూడెం క్లబ్ పాలకమండలి నిర్వహించిన సమావేశంలో కోనేరును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాజీ మంత్రి,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు ఆప్తుడుగా ఉన్న స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు ప్రముఖ పారిశ్రామికవేత్త నవభారత్ యజమాని సహకారంతో కొత్తగూడెం క్లబ్బును నిర్మింపజేయడం జరిగింది.కొత్తగూడెం ప్రాంతంలో రాజకీయ పార్టీల సమావేశాలతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు వివాహ వేడుకలకు అందుబాటులో ఉండేది. కొత్తగూడెం క్లబ్ కు తొలుత నాగేశ్వరావు అన్ని తానై నిర్వహించడం జరిగింది. కాలక్రమీణ ఈ కొత్తగూడెం క్లబ్ కు అధ్యక్షులుగా కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎవరు ఉన్నప్పటికీ సదరు అధికారి అధ్యక్షులుగా కొనసాగుతూ వచ్చారు. చాలాకాలం ఈ క్లబ్బుకు డాక్టర్ రమేష్ బాబు



సెక్రెటరీగా కొనసాగారు. అనివార్య కారణాల కారణంగా డాక్టర్ రమేష్ బాబు క్లబ్ సెక్రటరీ పదవికి రాజీనామా చేయడంతో నూతన సెక్రటరీగా కోనేరు పూర్ణచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కోనేరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల రాజకీయ వ్యాపార వర్గాలతోపాటు రాజకీయాలకు అతీతంగా ఉన్న ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## వ్యాస రచన పోటీలో సిద్దార్థ విద్యార్థికి జిల్లా ప్రథమ బహుమతి

పాలకుర్తి,జనవరి 24(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయానికి చెందిన పదో తరగతి విద్యార్థి ఆర్.సంజయ్ ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా ప్రశంసించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాస రచనా పోటీలో సంజయ్ ప్రథమ బహుమతి సాధించగా శుక్రవారం జనగామలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ పాషా చేతుల మీదుగా సంజయ్ ప్రథమ బహుమతి అందుకున్నాడు. ఈ సందర్భంగా సదరు విద్యార్థిని, పాఠశాల యాజమాన్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్, కరస్పాండెంట్ జక్కుల ఊర్మిళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యార్థులారా !

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరండి

### ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య విజ్ఞప్తి



మల్లాపూర్ జనవరి 24 2025 (తెలంగాణ పత్రిక) మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే పేద, మధ్య తరగతి విద్యార్థులు చేరాలని, అప్పుడే వారికి న్యాయం జరుగుతుందని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే . వేంకయ్య విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. మల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున అడ్మిషన్ల కోసం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,కళాశాలలో గ్రంథాలయం,జాతీయ సేవా పథకం, అన్ని సబ్జెక్టులను బోధించే ఉపన్యాసకులు వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిజ్ఞాస, వ్యాస రచన, క్రీడలు, ఉన్నత విద్య తదితర రంగాల్లో విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి కళాశాల సిబ్బంది శాయ శక్తులా కృషి చేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య స్పష్టంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, ఉపన్యాసకులు బిల్ల రాజేందర్, మనోజ్ కుమార్, గట్టయ్య, అంజయ్య, శ్రీకాంత్, సత్తయ్య తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, సంతోష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల విజయవంతంలో సాంస్కృతిక ప్రదర్శనలు ముఖ్యపాత్ర పోషించాయి-కలెక్టర్ అభిలాష అభినవ్

### పాల్గొన్న కవులు కళాకారులకి పురస్కారాల అందజేత







నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 24:– శుక్రవారం సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో సంస్కృతిక ప్రదర్శనల్లో భాగస్వామ్యమైన కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ ఉత్సవాలు వివిధ సంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న అందరిని కలెక్టర్ అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఈవో రామారావు లతో కలిసి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో కవులు, కళాకారులు, విద్యార్థులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ నిర్మల్ ఉత్సవాలను కేంద్రంగా చేసుకొని జిల్లా పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. నిర్మల్ జిల్లా చరిత్రను, సాంస్కృతిక వారసత్వాన్ని తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమంలో భాగస్వామ్యమైనందుకు వీరందరిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో రెట్టింపైన ఉత్సాహంతో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. పలువురు కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వినూత్నంగా నిర్మల్ ఉత్సవాలను నిర్వహించిందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో చేపట్టబోవు కార్యక్రమాలలో తాము మరియు మరింత మంది కళాకారులతో ఉత్సావాలలో పాలుపంచుకుంటామని తెలిపారు. నిర్మల్ ఉత్సవాల అనుభవాలను అధికారులతో పంచుకున్నారు. డిఆర్డివో విజయలక్ష్మి, కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్యాన్స్ మాస్టర్ లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో అధికారులు ప్రకటిస్తున్న జాబితా ఫైనల్ లిస్ట్ కాదని తేల్చిచెప్పిన బట్టి విక్రమార్క




తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 24.ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ సభలు రసాభాసగా మారాయి. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన జబితాలో తమ పేర్లు లేవని పలువురు నేరుగా అధికారులతో వాగ్వాదానికి దిగుతున్నారు.ఆర్థికంగా బలంగా ఉన్న వారికి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సంబంధించిన వారి పేర్లు మాత్రమే తుది జాబితాలో వస్తున్నాయంటూ జనం ఆందోళనకు దిగుతున్నారు. ఈ క్రమంలోనే భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు చేశారు.గ్రామ సభల్లో అధికారులు ప్రకటిస్తున్న జాబితా ఫైనల్ లిస్ట్ కాదని కామెంట్ చేశారు. ఆ జాబితాలు కేవలం ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్ల జాబితా అని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎవరికీ ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని క్లారిటీ ఇచ్చారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

# ఘనంగా ప్రారంభమైన దుద్దెడ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



కొండపాక, జనవరి 24, (తెలంగాణ పత్రిక):కాకతీయుల కాలం నాటి పురాతన ప్రాశస్త్యం కలిగిన మహిమాన్విత క్షేత్రం దుద్దెడ శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా వేదమంత్రాలతో ప్రారంభం అయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో మొదటి రోజు గణపతి పూజతో ప్రారంభమైన కార్యక్రమాలు, సాయంత్రం బ్రహ్మోత్సవాలలో అపూర్వఘట్టం శకటోత్సవం(బండ్ల పండుగ) ఆలయం చుట్టూ ఎడ్లబండ్లు,వాహనాలు తిరగడం కన్నుల పండవగా ఘనంగా సాగింది. ఉత్సవాలలో శాంతిభద్రతల రక్షణకు సిద్దిపేట త్రీటౌన్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజీవ్ రహదారిపై వాహనాలకు ఆటంకం కలగకుండా టోల్ ప్లాజా సిబ్బంది ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్, సభ్యులు పెద్దంకుల శ్రీనివాస్, పెద్ది కుమార్, గోనె శ్రీనివాస్, నూనె కుమార్ యాదవ్, అమిరిశెట్టి వెంకటేశం, వడ్లకొండ శ్రీనివాస్, నర్ర దేశాయి రెడ్డి, రాఘవ రెడ్డి, మంచాల చిన్న శ్రీనివాస్, పెద్ది నర్సయ్య, పబ్బోజు రాజయ్య, పబ్బోజు శ్రీనివాస్, వెంకటరమణ, తాజా మాజీ గ్రామ సర్పంచ్ ఆరెపల్లి మహదేవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా వైదిక నిర్వహణ గ్రామ పారంపర్య పురోహితులు, వేద బ్రాహ్మణులు గొల్లపల్లి రఘురామ శర్మ, కోట శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో పూజ కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహించే బండ్ల ఊరేగింపు కనుల పండుగగా సాగింది.



# మహిళలు అని రంగాల్లో ముందుండాలి- యువ ప్రభాత్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

### కుట్టు మిషన్ ట్రైనింగ్ తీసుకున్న మహిళలకి సర్టిఫికెట్ల అందజేత





నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 24:– గ్రామీణ మరియు పట్టణాల్లో ఉండే మహిళలు తమ సొంత కాలపై నిలబడి ఎంతో కొంత సంపాదించుకునే విధంగా ఉండేందుకు గాను 15 రకాల శిక్షణలు అందిస్తున్నట్లు యువ ప్రభాత్ స్కిల్ డెవలప్మెంట్ స్పెషల్ ఆఫీసర్ ఆర్తి చౌహాన్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ తీసుకున్న మహిళా మణులకు సర్టిఫికెట్ ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని ఇలాంటి శిక్షణ తీసుకునేందుకు ఉత్సాహవంతులైన మహిళలు యువతులు మరింత ముందుకు వచ్చి కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన ఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉన్నటువంటి యువ ప్రభాత్ స్కిల్ డెవలప్మెంట్ లో అనేక రకాలైన శిక్షణ తరగతులు ఉన్నాయని వాటికి ఉత్సాహవంతులు ఎవరైనా ఉంటే తప్పకుండా తమ తరపునుండి ఉచితంగా నేర్పించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పుకొచ్చారు. అందులో ముఖ్యంగా టైలరింగ్ మాత్రమే కాకుండా బ్యూటీషియన్, మగ్గం వర్క్ మరియు చాలా రకాలైన ఉపాధి కల్పన కలిగించే అవకాశాలు ఉన్నాయని అందుకు శిక్షణ తీసుకునే విధంగా నిర్మల్ పట్టణంలో నెలలవారీగా ప్రాంతాలవారీగా శిక్షణ తరగతులను ప్రారంభించామని రెండు నెలల పాటు ఉచితంగా కుట్టుమి షన్ల శిక్షణ పూర్తి చేసుకున్నందుకు మహిళలు యువతులను ఉద్దేశించి మాట్లాడుతూ సంతోషం వ్యక్తం చేశారు. శిక్షణ ఇచ్చినటువంటి శిక్షకురాలు దివ్య చాలా చక్కగా అర్థమయ్యే రీతిలో ప్రతి ఒక్కరికి నేర్పించిన తీరు చాలా బాగుందని కొనియాడారు. అనంతరం పుష్పగుచ్చాలతోపాటు శిక్షకురా లు దివ్యకి శాలువాతో సన్మానం చేసిన అనంతరం యువ ప్రభాత్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆర్తి చౌహాన్ మొదటి బహుమతి రెండవ బహుమతి మూడవ బహుమతి లను మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాజు, దశరథ్, మహిళలు యువతులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్లకు ఏమాత్రం తీసిపోని ఫీచర్ ఫోన్లు ఇవి.. కేవలం రూ. 1,099కే కొనేయొచ్చు..




దేశంలో దిగ్గజ టెలికాం ఆపరేటర్లలో ఒకటైన రిలయన్స్ జియో మరో రెండు కొత్త 4జీ ఫోన్లను లాంచ్ చేసింది. మొబైల్ కాంగ్రెస్ 2024లో జియో భారత్ వీ3, వీ4 పేరిట వీటిని భారతీయ మార్కెట్లోకి విడుదల చేసింది. కేవలం రూ. 1,099ప్రారంభ ధరతోనే ఈ ఫోన్లను తీసుకొచ్చింది. ఇప్పటికీ 2జీ బేసిక్ ఫోన్లు వాడుతున్న వారికి సులభంగా 4జీ వైపు మళ్లించేందుకు ఈ ఫోన్లు తీసుకొచ్చినట్లు జియో ప్రకటించింది. ఇప్పటికే మార్కెట్లో అందుబాటులో ఉన్న జియో భారత్ వీ2 ఫోన్లు విజయవంతం కావడంతో ఇప్పుడు మరో రెండు ఫోన్లను మార్కెట్లో ఆవిష్కరించింది. ఈ కొత్త రెండు ఫోన్లకు సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడు చూద్దాం.. జియో కొత్తగా లాంచ్ చేసిన జియో భారత్ వీ3, వీ4 ఫీచర్ ఫోన్లు 1000ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తాయి. ఎక్స్ టర్నల్ స్టోరేజ్ ను 128జీబీ వరకూ విస్తరించుకోవచ్చు. ఈ ఫోన్లు మొత్తం 23 భారతీయ భాషలకు సపోర్టు చేస్తుంది. ఈ ఫోన్లలో మీరు జియో సిమ్ కార్డు మాత్రమే వినియోగించాలి. మీ సిమ్ ను మీరు రూ. 123తో రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్లాన్లో మీకు అన్ లిమిటెడ్ వాయిస్ కాల్స్, 14జీబీ డేటా లభిస్తుంది. అంటే మిగతా టెలికం కంపెనీలతో పోల్చితే 40శాతం ఆదా చేసుకునే అవకాశం ఉంటుంది. త్వరలోనే ఈఫోన్లు దేశ వ్యాప్తంగా అన్ని స్టోర్లలోనూ అందుబాటులోకి వస్తాయి. ఆన్ లైన్ లో అయితే జియో మార్ట్, అమెజాన్లో కొనుగోలు చేయొచ్చు. వీటి ధరలు రూ. 1,099 నుంచి ప్రారంభమవుతాయి. జియో తీసుకొచ్చిన రెండు కొత్త ఫోన్లు డిజైన్ పాత ఫోన్ మాదిరిగానే ఉన్నా.. కొన్న కీలక మార్పులతో యువతరాన్ని ఆకర్షించేలా ఉన్నాయి. అతి తక్కువ ధరలోనే ప్రీమియం అనుభవాన్ని అందించేలా స్టైల్ సెంట్రిక్ గా వీటిని రిలయన్స్ తీర్చిదిద్దింది. పనితీరు విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, స్టైల్ విషయంలో కూడా ఏ మాత్రం తగ్గకుండా దీనిని రూపొందించారు. నాణ్యతలోనూ ఎక్కడా వెనక్కి తగ్గకుండా వీటిని తీర్చిదిద్దారు. ఈ ఫోన్లోని జియో టీవీ ద్వారా 455 లైవ్ టీవీ చానళ్లను వీక్షించొచ్చు. మీకిష్టమైన కార్యక్రమాలు, వార్తా చానళ్లు, క్రీడలు, లు వీటిలో అందుబాటులో ఉంటాయి. అలాగే పేమెంట్స్ కోసం జియో పే అందుబాటులో ఉంటుంది. దీనిలో ప్రత్యేకంగా జియో చాట్ అనే ప్రత్యేక యాప్ పరిచయం చేశారు. దీని ద్వారా వాట్సాప్ లాగే ఫొటో షేరింగ్, గ్రూప్ చాట్ వంటి ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి.నేడు స్మార్ట్‌ఫోన్ మన జీవితానికి ప్రధాన సాధనం. ఈ ప్రపంచంలో ఫోన్ ఉపయోగించనివారంటూ ఉండరేమో. ఫోన్ సహాయంతో చాలా పనులు సులభం చేసుకోవచ్చు. ఫోన్‌లకు ముఖ్యమైనది బ్యాటరీ. దీని పని తీరు తగ్గినట్లయితే కొత్త ఫోన్ కొనాల్సిందే. ఎందుకంటే మొబైల్‌లకు బ్యాటరీ చెడిపోతే పెద్ద సమస్యే. చాలా మంది తమ మొబైల్ ఫోన్‌లలో తక్కువ ఛార్జింగ్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బ్యాటరీ పూర్తిగా ఛార్జ్ అయిన తర్వాత అది క్షణాల్లో 30–40 శాతానికి పడిపోతుంది. ఈరోజుల్లో ఇలాంటి సమస్య ఎక్కువైపోతోంది. మీ ఫోన్‌లో కూడా ఈ సమస్య ఉందా? ఈ సమస్యను నివారించడానికి మీరు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నింటిలో మొదటిది ఫోన్‌ను ఎప్పుడూ 100 శాతం ఛార్జ్ చేయకూడదని తెలుసుకోవడం ముఖ్యం. అలాగే ఛార్జ్ 20 శాతం కంటే తక్కువగా ఉంటే, వెంటనే ఫోన్‌ను ఛార్జ్ చేయాలి. ఫోన్ నెమ్మదిగా ఛార్జ్ కావడానికి ఒక కారణం ఛార్జర్ లేదా సాకెట్ చెడిపోవడం. ఛార్జింగ్ పోర్ట్ లేదా అడాప్టర్ చెడిపోయినట్లయితే, మొబైల్ ఛార్జ్ కావడానికి చాలా సమయం పడుతుంది. ఇది క్రమంగా బ్యాటరీ జీవితాన్ని క్షీణింపజేస్తుంది. పూర్తి ఛార్జ్ తర్వాత కూడా అది కొన్ని నిమిషాల్లో తక్కువగా ఉంటుంది. విపరీతమైన వేడి లేదా చల్లని వాతావరణంలో మొబైల్ ఛార్జింగ్ సమస్యలను కలిగిస్తుంది. విపరీతమైన ఉష్ణోగ్రతలు మొబైల్ ఛార్జింగ్‌ను ఆలస్యం చేస్తాయి. అలాగే ఛార్జింగ్ పెట్టే సమయంలో ఫోన్ వాడకూడదు. దీంతో ఫోన్ బ్యాటరీపై భారం పడుతుంది. ఇది ఛార్జింగ్ సమస్యలకు దారితీస్తుంది. ఛార్జింగ్ సమయంలో ఫోన్ వాడినట్లయితే బ్యాటరీ, సాఫ్ట్‌వేర్‌పై ఒత్తిడి ఏర్పడుతుంది. వేరొకరి ఛార్జర్‌ని ఉపయోగించి ఫోన్‌ను ఛార్జ్ చేయడం ఫోన్ బ్యాటరీ దెబ్బతినడానికి ప్రధాన కారణం. ఉదాహరణకు మీ ఫోన్ బ్యాటరీ కేవలం 10 వాట్ల ఛార్జర్‌కు మాత్రమే మద్దతునిస్తుందనుకుందాం. కానీ, మీ ఫ్రెండ్‌షిప్ ఛార్జర్ 50 వాట్ ఛార్జర్‌కు మద్దతు ఇస్తే, మీరు ఎక్కువ వాట్ ఛార్జర్‌తో ఛార్జ్ చేస్తున్నారని అర్థం. అప్పుడు బ్యాటరీ ఒత్తిడికి గురవుతుంది.




# ప్రపంచవ్యాప్తంగా వ్యాక్సిన్ డోస్‌ల తయారీ 50% భారత్‌లోనే: కేంద్ర ఆరోగ్య కార్యదర్శి




భారతదేశంలో వ్యాక్సిన్ తయారీ రంగంలో అగ్రగామిగా నిలిచింది. అనేక రకాల సాంప్రదాయిక వ్యాక్సిన్‌ల ఉత్పత్తికి కేంద్రీకృతమై ఉంది. స్వయం సమృద్ధితో పాటు నికర ఎగుమతిదారుగా, వివిధ దేశాలకు వ్యాక్సిన్‌లను సరఫరా చేయడంలో ప్రపంచ అగ్రగామిగా మారింది. సాంకేతికంగా మరింత అధునాతన తయారీ ప్రక్రియలను అనుసరించే ఇతర సురక్షితమైన, సమర్థవంతమైన వ్యాక్సిన్‌లు మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి. వాటి పెరుగుదల భారత దేశాన్ని ఎగుమతిపై ఆధారపడేలా చేసింది. 2000వ దశకం ద్వితీయార్థంలో ప్రభుత్వ రంగ తయారీ సామర్థ్యం తక్కువగా ఉన్నప్పుడు, దిగుమతి చేసుకున్న వ్యాక్సిన్‌లకు భారతదేశం పెద్ద మార్కెట్‌గా మారింది. ఇటీవలి వరకు ఎగుమతి ప్రతికూలంగా ప్రభావితమైంది. అంటు వ్యాధుల వల్ల సంభవించే మరణాలు, అనారోగ్యాలను తగ్గించడంలో టీకాలు క్రియాశీలకంగా మారాయి. ఇందు కోసం వినియోగించే వ్యాక్సిన్స్ అత్యంత ఖర్చుతో కూడుకున్నవి. ప్రపంచవ్యాప్తంగా వ్యాధుల నుండి ఏటా దాదాపు 6 మిలియన్ల మరణాలను టీకాలు నిరోధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా టీకాలకు బాగా డిమాండ్ పెరిగింది. మరీ ముఖ్యంగా కరోనా తర్వాత వ్యాక్సిన్ల ప్రాముఖ్యత మరింత పెరిగింది. కంటికి కనిపించని కరోనా భూతం సృష్టిస్తున్న సమస్యలు అన్ని ఇన్నీ కావు. పిట్టల్లా ప్రాణాలు కబళించిన ఆ మహమ్మారికి విరుగుడుగా టీకాలు అందుబాటులోకి వచ్చాయి. కరోనా కలిగించిన సమస్య నుంచి రక్షించడంలో ప్రపంచానికి అత్యధిక టీకాలు అందిచిన ఘనత భారత దేశానిదే. వ్యాక్సినేషన్‌లో భారత్ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. గ్లోబల్ హెల్త్‌కేర్ ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశం చాలా కాలంగా కీలక పాత్రను పోషిస్తోంది. ఇటీవలి పరిణామాలు “ప్రపంచ ఫార్మసీ”గా దేశ ఖ్యాతిని విజయవంతంగా నిలుపుకున్నాయి. ఫార్మాస్యూటికల్స్, హెల్త్‌కేర్ రంగాలలో దేశం ముఖ్య పాత్రను పోషిస్తోంది. గత ఏడాది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేసింది భారత్. వాటిలో సగం భారత్‌లోనే తయారయ్యాయని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ తెలిపారు. తాజాగా యుఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఫోరమ్ నిర్వహించిన వార్షిక ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ 2024 లో ఆమె ప్రసంగించారు. భారతదేశం ఫార్మాస్యూటికల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని, మూడవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా, జనరిక్ ఔషధాల కీలక సరఫరాదారుగా ఉందని పుణ్య స్పష్టం చేశారు. భారతదేశం ఫార్మాస్యూటికల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని, మూడవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా, జనరిక్ ఔషధాల యొక్క కీలక సరఫరాదారుగా ఉందని పుణ్య చెప్పారు. ఫార్మా రంగం విజయం ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు గణనీయమైన పొదుపును పెంచింది. ఇందులో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు చెప్పుకోదగ్గ సహకారం కూడా ఉందన్నారు. టీకా ఉత్పత్తిలో భారతదేశ వాటాను మాత్రమే కాకుండా, సరసమైన మందుల కీలక సందర్భంలో, ప్రపంచ ఆరోగ్య సంరక్షణను అభివృద్ధి చేయడంలో భారతదేశం పాత్రను కీలకమైందని పుణ్య పేర్కొన్నారు. కేవలం ఒక్క సంవత్సరంలోనే నాలుగు బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేయగల భారతదేశ సామర్థ్యం చిన్నదేమీ కాదు. ఈ సాఫల్యం భారతదేశ పారిశ్రామిక సామర్థ్యాన్ని, రవాణా సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా మహమ్మారి, ఇతర ప్రజారోగ్య సవాళ్ల నేపథ్యంలో. వ్యాక్సిన్‌ల వేగవంతమైన ఉత్పత్తి చేసి ప్రపంచానికి అందించిన ఘటన భారత్‌ది. చారిత్రాత్మకంగా, భారతదేశ ఔషధ పరిశ్రమ జనరిక్ ఔషధాలను ఉత్పత్తి చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. యునైటెడ్ స్టేట్స్ వెలుపల అత్యధిక సంఖ్యలో ఆమోదించిన ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లతో, భారతదేశం ప్రపంచ సరఫరాలో విశ్వసనీయ భాగస్వామి. ప్రపంచ ఆరోగ్య సంరక్షణ ప్రదాతగా దాని పాత్రను మరింత ధృవీకరిస్తూ ప్రపంచానికి వ్యాక్సిన్‌లు అవ సరమైనప్పుడు సమర్థవంతంగా స్పందించడానికి ఈ బలమైన పునాది భారతదేశం. ఇక పరిమిత ఆరోగ్య సంరక్షణ బడ్జెట్‌లతో అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం, భారతదేశం జెనరిక్ మందులు ఖరీదైన బ్రాండెడ్ ఔషధాలకు ప్రాణాలను రక్షించే ప్రత్యామ్నాయాలను అందిస్తాయి. తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారాలను ఉత్పత్తి చేయడం ద్వారా, అవసరమైన ఔషధాలను కొనుగోలు చేయలేని మిలియన్ల మంది ప్రజలకు అందుబాటులో ఉండేలా భారతదేశం మెడిసిన్ ప్రాణదాతగా నిలుస్తున్నాయి.